# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*


MERRY CHRISTMAS TO OUR READERS




పాఠకులకు క్రిస్ట్మస్ శుభాకాంక్షలు

Bulk Rate
US Postage

Address Correction Requested

December 1997

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)

**Tel: (908) 205-1515; Fax: (908) 205-1516**

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

**We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and**

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

***On Other Days By Appointment Only***




1096/997

# FORM TO NOMINATE A CANDIDATE
# FOR 1998-1999 BOARD OF TRUSTEES
# THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A tax exempt and not for profit corporation)

**Please type or print the information:**

| |
|---|
| Name of the Nominee: * (last name first) |
| Address: |
| |
| |
| |
| Telephone: |
| |
| Name of the Proposer: * (last name first) |
| Address: |
| |
| |
| |
| Telephone: |
| Signature & Date: |
| |
| Name of the Seconder: * (last name first) |
| Address: |
| |
| |
| |
| Telephone: |
| Signature & Date: |
| |
| I accept the nomination to the TFAS Trustee position. I have been a member in good standing for at least one year by October 22, 1997. |
| Signature & Date: |

Please send the nomination duly completed by DECEMBER 31, 1997 to:

**Mr. Satyam Srikonda**
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
Phone: 201/423-4444; FAX 201/423-4459

*All Nominees, Proposers & Seconders should be members of good standing for at least one year by October 22, 1997.

**NOMINATING COMMITTEE:**

**SATYAM SRIKONDA, K. V. RAO, DAMA VENKAIAH**

# తెలుగు జ్యోతి


**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
**450 Westend Ave. #48, No. Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి

************************************

సంపుటి:14 డిసెంబరు 1997 సంచిక:12

************************************



**Board of Trustees**
**1996 & 1997**

President
Dr. Rama K. Jonnada
77 Hillcrest Ave.
Morristown, NJ 07960
Ph. (201) 267-1764
FAX (201) 455-0874

Secretary
Mr. Raghav Ponnaluri
450 West End Ave. #48
No. Plainfield, NJ 07060
Ph. (908) 668-1362

Treasurer
Mr. Seshu Tatikola
Ph. (908) 238-1681
FAX (908) 613-8842

**Committees**

Social Programs
Dr. D. Srinivasa Rao
Ph. (914) 838-0840
E-mail: dsr@vnet.ibm.com

Telugu Jyothi Publishing
Mr. Diwakar Peri
Ph. (908) 346-1794

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Dr.
Piscataway, NJ 08854
Ph. (908) 463-0876
FAX (908) 463-1221
E-mail: Kidambi1
@aol.com

**Associate Editor**
Dr. Murty P. Bhavaraju
1061 Vail Rd.
Parsippany, NJ 07054
Ph. (201) 334-4586
FAX (201) 334-9086
E-mail: murtypbhavaraju
@worldnet.att.net


అట్టమీది బొమ్మ:

క్రిస్టమస్ సంబరాలు

## మామాట

ఈ సంచిక మూడవ పేజీలో మన సమితి ఎన్నికల నామినేషన్ ఫారమ్ ఉంది. ముఖ్యంగా 9 మంది ట్రస్టీలను మనం ఎన్నుకోవాలి. ఆ ట్రస్టీలనుండి వివిధ కార్యకర్తలను ట్రస్టీలు ఎన్నుకుంటారు. ట్రస్టీ పదవి రెండు సంవత్సరాలు ఉంటుంది. అంటే 1998 మరియు 1999 సంవత్సరములకన్నవట. అక్టోబరు 22నాటికి కనీసం ఒక యేడాదిపాటు సభ్యత్వరుసుము చెల్లించిన సభ్యులకు మాత్రమే ఎన్నికలలో పాల్గొంటారు. అక్టోబరు సంచికలో మన సమతి కాన్షిట్యూషను, బైలాస్ ప్రచురించడమైనది.

గతనెలలో 10 రోజులపాటు చెన్నై, హైదరాబాదు వెళ్ళడమైనది. చెన్నైలో శ్రీ రాజాలక్ష్మి ఫౌండేషన్ బహుమతి ప్రదానోత్సవంలోనూ, హైదరాబాదులో వేగేష్ణ పద్మావతి స్కూలు క్రొత్త భవనం మొదటి అంతస్తు ప్రారంభోత్సవం, లక్ష్మీనరసింహ ప్రార్థనామందిర శంకుస్థాపనకు హాజరయ్యాను. పూర్తి వివరాలను జనవరి సంచికలో ప్రచురించగలము.

17 వ పేజీలో మే 23, 24తేదీలలో అట్లాంటా , జార్జియాలో నిర్వహించనున్న ప్రథమ అమెరికా తెలుగు సాహితీ సదస్సు వివరాలు ఉన్నాయి. అందులో పాల్గొనగలరని ఆశిస్తున్నాను.

ఈ సంచికలో 1997 లో తెలుగు కళాసమితి, రాజాలక్ష్మి ఫౌండేషన్, ఆంధ్రజ్యోతి సంయుక్తంగా నిర్వహించన కథానికల వ్యాసరచనల పోటీలలో గెలుపొందినవారి వివరాలు, విజేతల కథలు, వ్యాసాలు ప్రచురించడమైనది. ఇంతకుముందు చెప్పినట్లు ఈ పోటీల బహుమతుల మొత్తం డా. కే.వి.రావు – డా. జ్యోతి రావు గార్లు, శ్రీ రమణయ్యరాజాగారు విరాళాలుగా యిచ్చారు. మన సభ్యులందరు తమకు తోచినంత చందాలను వచ్చేసంవత్సరంలో నిర్వహించే పోటీలకని యివ్వగలరని ఆశిస్తున్నాను. తద్వారా తెలుగు కథారచయితలను ప్రోత్సహించగలరనికూడా ఆశిస్తున్నాను. అందరూ తలా ఒ చేయివేస్తే యిటువంటి కార్యక్రమాలను ఎన్నో నిర్వహించగలము.

వచ్చేనెలలో ఆంధ్రదేశంలో నా అనుభవాలు కొన్ని.

ఇప్పటికింతే మరి.
మీ నేస్తం........ కి.ర.

## విషయసూచిక


Nomination Form........................ 3
మామాట.......... 4
కథలపోటీవివరాలు ......................... 5–7
హోమం..బహుమతి కథ...యస్వీ చారి......... 9–13
కర్మఫలం...గేయం.. సునీత.......... 13
తెలుగు వనిత... .గేయం..సుప్రభ.......... 13
ప్రస్తుతం వస్తున్న సినిమాలలో స్త్రీ పాత్రలు..కే.వి.రాజారావు... 15
ప్రస్తుతం వస్తున్న సినిమాలలో స్త్రీ పాత్రలు..సి. హెచ్. పుష్పలత... 15
Telugu Literary Symposium News.... 17
మెఱపులు ...... వేమూరి వేంకటరామనాధం....................... 18–19
విష్ణుమూర్తి స్వగతం..గేయం.. పెమ్మరాజు వేణుగోపాలరావు... 19
Geminates ........Vemuri........... 20-21
అవర్ణనీయ....గేయం... ముదిగొండ శివప్రసాద్..... 21
ఆంధ్రా– అమెరికా.... అనంత సుధాకర్..... 22
I am an American.... Gopal Rao.. PS Rao... 22
హైదరాబాదు లేఖ...ముదిగండ శివప్రసాద్..... 23
Yaksha .... Quiz.... Sai Tunuguntla...... 24
A tribute to Dr. Bulusu .. Murty Bhavaraju 24
నరుడి బ్రతుకు... బహుమతి కథ... సింహప్రసాద్.... 25–27
దేశివైతాళికుడు పాల్కురికి..శంకరమంచి శ్యాంప్రసాద్..... 29–31
Application Form....... 32
సాహితీభారతి ..గేయం... రమ్య ..................... 33
తూరుపు దివ్వె ..గేయం... ఏ. శైలజ ..................... 33
శ్రమజీవి ..పద్యరచన....శేషం సుప్రసన్నాచార్యులు........ 33
Mind....Poem...... Konakanchi Markandeswara Rao..... 33
చల్లని నీడ....కథ....కె. సర్వమంగళాదేవి........... 34–35
ఇవేమి కూతలు....వ్యాసం....వేమూరి వేంకటేశ్వరరావు...... 36
Matrimonials ............................................... 37
Poetry...Poem... Bulusu Lakshman.................. 37


**********************************************

**Editorial Committee**

We are in the process of reorganizing this committee.

**********************************************


**Advertisement Donations**

Inside full page: $300; Half Page: $175; Quarter Page: $100; Business Card: $50 per year. Please call the editor for cover page ads. Our year is usually from January to December, but we can prorate the rates for part year.


**********************************************


The views expressed in the articles published in this magazine are those of the authors and not necessarily of the editors or the Telugu Fine Arts Society.


**********************************************


We acknowledge with thanks Mr. Datla Narayanamurthy Raju, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.

# ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక
# తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)
# రాజాలక్ష్మీ ఫౌండేషన్ (మద్రాసు)
# సంయుక్తంగా నిర్వహించిన 1997 కథలు - వ్యాసాలు పోటీ విజేతల బహుమతి ప్రదానోత్సవం

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, తెలుగు కళాసమితి (న్యూజెర్సీ), రాజాలక్ష్మి ఫౌండేషన్ (మద్రాస్) సంయుక్తంగా నిర్వహించిన 1997 కథానిక-వ్యాసాల పోటీకి సంబంధించి విజేతల అవార్డు ప్రదానోత్సవం ఆగస్టు 16 వ తేదీ సాయంత్రం హైదరబాద్ లోని రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ ప్రత్యేక సభకు జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక మండలి ఛైర్మన్ డా.సి.నారాయణరెడ్డి ముఖ్య అతిథి గా విచ్చేసారు. సభకు ఆంధ్రజ్యోతి సీనియర్ యాడ్ మేనేజర్ ఎ.నరసింహన్ స్వాగతం పలికారు. తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య నాయని కృష్ణకుమారి సభకు అధ్యక్షత వహించారు. నివేదికను ఆంధ్రజ్యోతి దినపత్రిక ఎడిటర్ ఐ. వెంకట్రావు సమర్పించారు. గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా న్యూజెర్సీ తెలుగు కళాసమితికి చెందిన శ్రీ కిడాంబి రఘునాథ్ విచ్చేసారు. ఆంధ్రజ్యోతి చీఫ్ ఎడిటర్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె.జగదీష్ ప్రసాద్ సభలో పాల్గొన్నారు.

ముందుగా ముఖ్యఅతిథి డా.సి.నారాయణరెడ్డి 'జ్యోతి'ని వెలిగించి సభను ప్రారంభించారు. అనంతరం ప్రసంగిస్తూ పత్రికల ప్రభావం, ప్రాబల్యం జనసామాన్యంపై ఉంటుంది కాబట్టి పత్రికలు సృజనాత్మక రచనలకు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం కథానిక పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను విజేతలకు అందజేసారు. అనంతరం ఆచార్య నాయని కృష్ణకుమారి ప్రసంగిస్తూ తెలుగు విశ్వవిద్యాలయం 1995-96 సంవత్సరంలో వచ్చిన ఉత్తమ కథానికల సంపుటిని ప్రచురించదానికి పూనుకుందని తెలిపారు.

ఆంధ్రజ్యోతి దినపత్రిక ఎడిటర్ శ్రీ ఐ.వెంకట్రావు నివేదిక సమర్పిస్తూ మానవతా విలువలకు పట్టంగడుతూ, మన సంస్కృతిని కాపాడుతూ, ఉత్తమోత్తమ రచనలను ఆంధ్రజ్యోతి అందించిందని తెలుగు సాహిత్య చరిత్రలో ఒకానొక సమయంలో ఆంధ్రజ్యోతి నిర్వహించిన పాత్ర మరువరానిదని తెలుగు సాహితీ పథాన్ని 1970 లో ఒక మలుపు తిప్పిన ఘనత ఆంధ్రజ్యోతిదేనని పేర్కొన్నారు.

న్యూజెర్సీ, రాజాలక్ష్మి ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కథానిక పోటీలకు సూత్రధారి అప్పటి వారపత్రిక సంపాదకుడు పురాణం సుబ్రహ్మణ్య శర్మ స్మృతికి సభ రెండు నిమిషాల పాటు నివాళు లర్పించింది.

అనంతరం న్యూజెర్సీ తెలుగుకళాసమితికి చెందిన కిడాంబి రఘునాథ్ అమెరికాలో తాము ప్రచురిస్తున్న 'తెలుగు జ్యోతి' పత్రిక విశేషాలను వివరించారు. ప్రసిద్ధ రచయిత ఆదివిష్ణు పోటీల కథా విజేత రచయిత గా తమ అనుభవాలను సభా రంజకంగా చెప్పారు. ఇండియన్ టొబాకో లిమిటెడ్‌కు చెందిన చిత్తరంజన్ కూడా ప్రసంగించారు. అతిథులకు ఆంధ్రజ్యోతి చీఫ్ ఎడిటర్, మేనేజింగ్ డైరెక్టర్ కె.జగదీష్ ప్రసాద్ జ్ఞాపికలు బహుకరించారు. ఆంధ్రజ్యోతి వారపత్రిక అసిస్టెంట్ ఎడిటర్ దాట్ల నారాయణమూర్తి రాజు కథానిక వ్యాసాల పోటీల్లో విజేతలను పరిచయం చేసారు.



ఇందులో వున్నవారు: శ్రీ ఐ.వెంకట్రావు .. ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకులు, డా. కిడాంబి రఘునాథ్, డా. నాయని కృష్ణకుమారి, డా. సి. నారాయణరెడ్డి, శ్రీ కే. జగదీశ్‌ప్రసాద్.. ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టరు, శ్రీ ఆదివిష్ణు, శ్రీ ఎమ్. చిత్తరంజన్...ఐ.టి.సి.



ముందువరుసలో కూర్చున్నవారు: శ్రీమతి ప్రభరఘునాథ్, డా. చెరుకుపల్లి నెహ్రూ, శ్రీ వంశీ రామరాజు, డా. పి.ఎస్.ఎన్. మూర్తి, శ్రీ ఇచ్ఛాపురపు జగన్నాథరావు, శ్రీ పి.వి.రమణయ్య రాజా, శ్రీ పి.ఎస్. రాజగోపాలరాజు.

---

ఈ పోటీల నిర్వహణకు 25,000 రూపాయలు ఖర్చవుతున్నది. గత నాలుగు సంవత్సరాలుగా రాజాలక్ష్మి ఫౌండేషన్ తరఫున శ్రీ పి.వి. రమణయ్యరాజా, తెలుగు కళాసమితి తరఫున డా. కే.వి. రావుగారు ఈ బాధ్యత స్వీకరిస్తున్నారు. సహృదయులైన పాఠకులు సహాయం చేయగలరని ఆశిస్తున్నాము. ఒక శాశ్వతనిధినేర్పాటుచేయ సంకల్పించాము.

---

ఆంధ్రజ్యోతి

సచిత్ర వారపత్రిక

## న్యూజెర్సీ(తెలుగుకళాసమితి), రాజాలక్ష్మీ ఫౌండేషన్(మద్రాస్) సంయుక్తంగానిర్వహించిన

# 1997 కథానిక వ్యాసాలపోటీల్లో

సాధారణ ప్రచురణకు ఎంపిక చేసిన కథల జాబితా.

1. మహర్షి మనిషి - తులసి. బాలకృష్ణ, న్యూఢిల్లీ
2. రుగ్మత - రాంభాషా, ఆదోని.
3. యువతుల యుద్ధం. - జయంపు కృష్ణ, నెల్లూరు-1
4. జయ ఎంతో అందంగా ఉంది - శ్రీచంద్ర, తిరుపతి
5. అద్దె ఇళ్ళ భాగోతం - వి.వి. సీతారామ దాసు, గుంటూరు
6. ఆదర్శం - సడ్లపల్లె చిదంబరరెడ్డి, కిరికెర
7. నేనూ నాన్ననవుతాను - ఎం.ఆర్.అరుణా సహదేవ్, చిత్తూరు
8. మంచికిపోతే... - శ్రీ గిరిరాజు విజయలక్ష్మి, హైదరాబాధ్
9. మృతుల భాష - డా.వి.చంద్రశేఖరరావు, గుంటూరు
10. భావి ప్రపంచం - గోపరాజు ఉమా సరసింహారావు, హైదరాబాద్
11. బుస - వై.రాంబాబు & శాయి, మామిడికుదురు
12. నాకీ జీవితం చాలు - సి.హెచ్.సుబ్బరత్నమ్మ, ఒంగోలు
13. చేజిక్కిన వెన్నెల - కలపర్తి సత్యం, ఏలూరు
14. పితృ ప్రేమ - ఎమ్ ఆదిశేషామణి, కొత్తగూడెం కాలరీస్
15. చీకటి మూసిన ఏకాంతంలో - వాలి హిరణ్మయిదేవి, హైదరాబాద్
16. 'లా' ఒక్కింతయు లేదు
-పెనుమాక నాగేశ్వరరావు, గుంటూరు
17. ఒక నోరు - రెండు చేతులు
-వి.కవిత, అనకాపల్లి
18. సమాజంలో చీడ పురుగు
అడబాల రాజ్యలక్ష్మి, హైదరాబాద్
19. డొక్కు సైకిలు - ఉపద్రష్ట కృష్ణప్రియ, విజయనగరం
21. కాలువ మథనం - శింగిసెట్టి సంజీవరావు, జైపూర్
22. ఆశయాల కోవెలలో
-అచ్యుతన్న సువర్చల పోతలపాడు
23. ఛలో హైదరాబాద్- గురజాడ శోభా పేరిందేవి హైదరాబాద్.
24. తపస్వి - పి.వి.బి.శ్రీరామమూర్తి పార్వతీపురం
25. మేక ఉరి - యక్కటి సుధాకర్‌బాబు, కాకినాడ
26. స్వర్ణోత్సవం - ఆకెళ్ళ శివప్రసాద్, హైదరాబాద్
27. శంకరంపెళ్ళి - జీడిగుంట నరసంహ మూర్తి, హైదరాబాద్
28. ప్రేమ భేరి - నిశాపతి, మెదక్
20. రక్ష కవచం - చలపాక రమేష్ విజయవాడ
30. శయనేషు రంభా - కాలువ మల్లయ్య, కరీంనగర్
31. పాఠం - శ్రీ. సుభా, హైదరాబాద్
32. జాతీయ జీవన స్రవంతి - శ్రీకారం రామ్మోహన్, హైదరాబాద్
33. స్మృతి - మంత్రవాది మహేశ్వర్, అనంతపురం
34. ఓన్యాయ సూత్రం - జొన్నలగడ్డ లలితాదేవి, విజయవాడ
35. నిర్ణయం - పులిగడ్డ శ్రీరామచంద్రమూర్తి, తెనాలి
36. పరిష్కారం - నాదెళ్ళ అనూరాధ, పాలకొల్లు
37. అమ్మ ఆశ - ఇ.టి.రామారావు, శ్రీహరి కోట
38. గడప - లంక నాగరాజు, హైదరాబాద్
39. కూన - డి.సుజాతదేవి, రాజమండ్రి
40. ప్రశ్నలు - కె.వరలక్ష్మి, జగ్గంపేట
41. ప్రమాణం - పొత్తూరి విజయలక్ష్మి
42. తీర్మానం - టి.శ్రీవల్లీ రాధిక, హైదరాబాద్
43. తృప్తి - సి.హెచ్.వి.ఎస్ బ్రహ్మానందరావు, విజయవాడ
44. ఆటాడుకుందాం రా
-శ్రీకంఠ స్ఫూర్తి, కాకినాడ
45. పంజరంలో వేట
-కె.బి.కృష్ణ, కాకినాడ
46. అవసరం - అవకాశం
-యస్వీ కృష్ణ, హైదరాబాద్
47. నాకూ మనసుంది - పచ్చిగోళ్ళ సుధ, అమలాపురం
48. ఉత్తరం వచ్చింది - రంకిరెడ్డి చంద్రశేఖర్, హైదరాబాద్

49. అనుభూతి – ముడార్ వేణు, అనంతపురం

50. అరేబియా – ఓ అరేబియా – ఆర్.ఎస్.కె. మూర్తి, మచిలీపట్నం

51. టేస్ట్ – ముద్రగడ సూర్యప్రకాశరావు, హైదరాబాద్

52. చిన్న గుండెల చప్పట్లు – సి.ఉమాదేవి, హైదరాబాద్

53. పరిహారం – దాసరి శిరీష, విజయవాడ

54. గారడివాళ్లు – భమిడిపాటి గౌరీ శంకర్, శిలగాం

55. ఇది ఉచితమా – డి.ఆర్.ఇంద్ర, రాజమండ్రి

56. అనుభూతి – ఎస్.డి.వి. అజీజ్, కర్నూలు

57. అత్తగారి కథ – ఎమ్.నిరుపమ, కర్నూలు

58. ఇరుకు – కె.సీత, విజయనగరం

59. మనుషుల తీరు – డా.షేక్ మౌలాలి, గుంటూరు

60. ఒక మౌనం వెనకాల – చెమన్ సింగ్, ఆదిలాబాద్

61. ఈ తప్పెవరిది? వి.జయలక్ష్మి, మద్రాసు

62. వాడు ఏడుస్తున్నాడు – ఎస్.నూర్ అహ్మద్, తిరుపతి

63. చప్పట్లు – సి.ఎమ్.సుందరరావు, విజయవాడ

64. బందీ – శాంతి జయప్రకాష్, అనంతపురం

65. సిగ్గు – సుంకర శ్రీలత, హైదరాబాద్

66. మనిషికి ప్రాణం – పెనుమాక నాగేశ్వరరావు, గుంటూరు

67. భాగ్యరేఖ – గోగలపాటి శ్రీధర్‌రావు, బొంబాయి

68. ప్లీజ్... వద్దు – రహమతుల్లా, హనుమకొండ

69. ముద్దు – ఆకునూరి మురళీకృష్ణ, ముస్తాబాద్.

70. ఏ తీరుగ నను దయ చూసెదవో – డి.ఉమాదేవి, బెంగుళూరు

71. నవ్వవే నవ మల్లిక – హెచ్.విజయలక్ష్మి, గుంతకల్

72. బుడిగి గాడి డిస్కవరీ – రాంరవి, అరుకు వ్యాలీ

73. ఏ తీగపూవు – కె.విశాల, కర్నూలు

74. ముత్తైదువ – పిప్పగుంట జ్ఞాన ప్రసూనాంబ, నెల్లూరు

75. మస్కా – తంగెళ్ళ శ్రీదేవిరెడ్డి, ఆత్మకూర్.

76. ఈ కథకు ముగింపు ఉంది – కేతవరపు వెంకట రమణారావు

77. మంద – సలీం, హైదరాబాద్

78. చెంగటనే దేవుడు – పులికంటి కృష్ణారెడ్డి, తిరుపతి

79. ఎటో వెళ్ళిపోయింది మనసు – ఇ.టి. రామారావు, శ్రీహరికోట.

80. కొండ చిలువ – చిల్లర భవానీదేవి, హైదరాబాద్.

81. వల్లకాట్లో సినిమా – మాచిరాజు కామేశ్వరరావు, హైదరాబాద్

82. ఓం... హ్రీమ్... క్రీమ్ – గోపాలుని జయరాజుచంద్ర, విజయవాడ.

83. దిద్దుబాటు – సి.జయాబాలకృష్ణ, హైదరాబాద్

84. నేనూ అమ్మనవుతాను – కంచుమర్తి, వెంకటేశ్వరరావు, జేగురుపాడు

85. సర్వరజ్జు భ్రాంతి – పాలంకి సత్య, హైదరాబాద్

86. ఈ కథను సమర్పిస్తున్న వారు – పెప్సి – దురికి మోహనరావు, హైదరాబాద్

87. శశికళ – రాంపా, హైదరాబాద్

88. అవసరమా – అపస్వరమా – జంధ్యాల సుబ్బలక్ష్మి, హైదరాబాద్

89. చరితార్థులు – పొన్నాడ కుమార్, బరంపురం





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# VENKAIAH DAMA MS. CLU. ChFC

## INSURANCE, PENSION & ESTATE PLANNING

143-02 45TH AVENUE (**HINDU TEMPLE BLOCK**) FLUSHING, NY 11355
Phone: (718) 762 7173 & 886 4077 Fax: (718) 359 7384

LOW COST LEVEL PREMIUM TERM
NO COST PERMANENT INSURANCE
SHORT PAY LIFE
SECOND TO DIE INSURANCES
DISABILITY INCOME
EDUCATIONAL PLANS

OVERHEAD EXP. PLANS
FIXED ANNUITIES
VARIABLE ANNUITIES
PENSION PLANS
IRA & KEOGH PLANS
PROFIT SHARING & 401 K PLANS



**500,000 Level Premium Term Insurance**

| | 10 yr. Level | | 20 yr. Level | |
|---|---|---|---|---|
| | Male | Female | Male | Female |
| 20 | 339 | 264 | 374 | 299 |
| 30 | 349 | 269 | 399 | 319 |
| 40 | 574 | 499 | 744 | 649 |
| 50 | 1064 | 839 | 1429 | 1164 |

**Low Premium Permanent Insurance**

**200,000 Insurance**

| | Yrly. Prem. | | Yrs. Payable | | 20 yrs. | | Cash Value Age 65 | |
|---|---|---|---|---|---|---|---|---|
| | Male-Female | | Male-Female | | Male-Female | | Male-Female | |
| 20 | 1656 | 1410 | 13 | 12 | 40880 | 34460 | 277000 | 245700 |
| 30 | 2218 | 1870 | 12 | 12 | 58550 | 49290 | 180600 | 150690 |
| 40 | 3282 | 2684 | 10 | 11 | 71370 | 62800 | 101900 | 89750 |
| 50 | 4848 | 3798 | 10 | 11 | 96340 | 85270 | *96340 | *85270 |

*@ 70

Premiums and results are for those in good health & Non-smokers.

**Northwestern Mutual Life®**

The Quiet Company®



స్నేహం

ఎంతో మధురం!.....

వ్యక్తుల మధ్య పరిచయం అంటూ ఏర్పడ్డాక అది క్రమేణా 'స్నేహం'గా రూపుదిద్దుకుంటుంది.

స్నేహితుల వ్యక్తిత్వాల్లో భిన్నత్వం లేనప్పుడే ఆ స్నేహం కొనసాగుతుంది. చుట్టరికపు అనుబంధాలున్న చోట స్నేహానికి తావులేదు.

బాంధవ్యం అన్న పదంలో 'బాధ్యత' అన్న భావం దాక్కుని ఉంది. ఆ కారణంగానే బంధువులు ఒకరిపై ఒకరు ఆధారపడే విధంగా సామాజిక వ్యవస్థ రూపుదిద్దుకుంది.

ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక, తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) రాజాలక్ష్మీ ఫౌండేషన్ (మద్రాసు) సంయుక్తంగా నిర్వహించిన 1997 కథానిక వ్యాసాల పోటీలో ప్రథమ బహుమతి పొందిన కథ

స్నేహం అలాంటిది కాదు. అది వ్యక్తుల మానసిక స్థితిగతుల ఆధారంగా ఏర్పడుతుంది.

'స్నేహం' అన్న పదంలో 'సహకారం' అన్న అర్థం ఇమిడివుంది.

స్వలాభాపేక్ష అనే దుర్గుణం లేని సద్గుణ సంఘీభావ రూపం స్నేహం!

స్వార్థత్యాగం అనే అంశం స్నేహంలోని ఓ ముఖ్యాంశంగా గుర్తించబడింది.

వయోభేధం, వర్గభేధం, అంతస్థులూ, స్థానబలం వగైరాలు స్నేహానికి అడ్డురావు.

స్నేహం ఓ అతి పవిత్రమైన మానసిక పరిణామం!

అది ఆత్మీయతని పెంపొందింపజేస్తుంది.

మైత్రీతత్వాన్ని ఇనుమడింపజేస్తుంది.

ఒకరినొకరు బాగా అర్థం చేసుకునేందుకు సహకరిస్తుంది.

అరమరికలూ, అపోహలూ, అనుమానాలూ లనే వికటిత సంఘటిత సంఘర్షణల కలితంగా ఏర్పడే ఓ విశిష్ట మానసికోన్నత వ్యవస్థ స్నేహం..."

స్నేహాని కంతటి ఉత్తమ వ్యాఖ్యానాన్ని చేసిన శంకరం వ్యక్తిత్వానికి ఒక్కసారిగా దాసోహం అన్నాడు మధు. ఆ క్షణం నుంచే శంకరం అతనికి ఓ శ్రేయోభిలాషిగా మారిపోయాడు. వారిరువురి మధ్యా ఒకరిపై ఒకరికి ఎనలేని విశ్వాసం, అపారమైన అభిమానం ఏర్పడ్డాయి.

.... రాత్రి పన్నెండు కావస్తోంది.

అంత రాత్రివేళ కూడా పందిట్లో ఎంతో సందడిగా వుంది.

వేకువఝామున మూడున్నరకి ముహూర్తం!

వేసవికాలం!

వేడిగాలి విసురు విసురుగా తెరలు తెరలుగా వీస్తోంది.

నీలి ఆకాశం తారు రంగుని పులుముకుంది.

చీకట్లో దారి తెలీక గుడ్డి నక్షత్రాలు వొణికి వొణికిపోతున్నాయి.

ఆరుబయట కుక్కిమంచాల్లో, తుంగచాపల్లో వొళ్ళె రక్కుండా ఆడా మగా తేడా లేకుండా మాంచి నిద్రలో వున్నారు.

ఆ తొలిఝాము వేళలో కల్యాణవేదిక ప్రాంతంలో కళ్ళాపి చల్లే కార్యక్రమాన్ని ముగించారు అమ్మలక్కలు.

పురోహితుడపుడే రంగప్రవేశం చేశాడు.

ఎవరో అందించిన సెగలు, పొగలు కక్కుతున్న కంచుగ్లాసులోని కాఫీని సేవించడం ప్రారంభించాడు.

అలా కాఫీని సేవిస్తూనే కల్యాణ మంటపంలో నిర్మించబడిన హోమగుండం వంక నడిచాడు.

ఆ వెంటనే గొంతు చించుకున్నాడాయన.

"అమ్మాయ్ శాంతమ్మా! ఈ యజ్ఞగుండం చుట్టూ పసుపూ కుంకాలతో ముగ్గులు వేయించు తల్లీ!"

పురోహితుడి అనుజ్ఞ మేరకు అపుడే వాకిట్లోని సన్నాయి మేళగాళ్ళు కూడా పరికరాలకు పని కల్పిం



రూ. 5000 బహుమతి పొందిన కథ

చేశారు. డోలు వాద్య 'ఢమఢమ'లు ఒక్కసారిగా పందిట్లోని వ్యక్తుల నిద్రల్ని కాస్తా పటాపంచలు చేసేశాయి.

ఆ గందరగోళ వాతావరణంలో, నిమ్మకు నీరె త్తినట్టుగా.. నోట పల్లెత్తుమాట లేకుండా వీధి మూలలో మంచుని తన కొడుకు శీమకోసం వెర్రివాడిలా ఎదురుతెన్నులు కాస్తున్నాడు శంకరం.

కళ్ళు చించుకుని చిమ్మచీకట్లోకి తొంగిచూస్తున్న అతని చూపులు క్షణం క్షణం నిరాశని పెంచుకో సాగాయి.

మస్తిష్కం దాదాపుగా మొద్దుబారిపోయివున్నా అతని శరీరం అంతటి చల్లని వాతావరణంలో కూడా ఎడతెరిపి లేకుండా చెమటల్ని ఏకధారగా చిమ్మే స్తోంది.

అలా పెళ్ళిపందిరికి దూరంగా ఏమీ పట్టనట్టుగా మంచుని 'బక' జపం చేస్తున్న భర్తపై విసుక్కుంది శంకరం భార్య శాంత.

"ఎంత స్నేహితుడయినా మధు మీకు బంధువేం కాదు! పెళ్ళి పనులన్నింటినీ అతని నెత్తిన వేసేసి మీరు మంచుని వుంటం ఏమీ బాగోలేదు. నాలుగు రోజుల్నించీ ఆయనకి క్షణం తీరికుంటం లేదు. మీరేమో ఇక్కడ నిక్షేపంగా మంచుని వున్నారు. పెళ్ళి ఆయన కూతుర్ది కాదు. మీ కూతురిదన్న విషయం మీకు గుర్తుందా అసలు?" భార్య ధోరణి వెంటనే శంకరానికి చిరాకును తెప్పించింది.

"ఏంటే నీ వెధవగోల? ఆపేయ్! సాయంకాలం ఏడింటికి గోపాల్రావ్ ఇంటికెళ్ళిన మన సీను ఇంకా తిరిగి రాలేదని నేను కంగారుతో చచ్చిపోతున్నాను. వాడొస్తేనే గాని నేను కంసాలి దగ్గరకు వెళ్ళేది లేదు! లేకపోతే సుమ మెళ్ళో గొలుసు లేదని పెళ్ళివారేం గోలపెడతారో ఏమో?" సాలోచనగా భార్యతో అన్నాడతను.

అది వింటూనే శాంతకి కూడా కంగారు ముంచు కొచ్చింది.

"అయ్యయ్యో! ఏంటండీ! ఈ విషయం ఇంత వరకు నాకెందుకు చెప్పలేదు? ముహూర్తపు వేళ ముంచుకొస్తోంది. పెళ్ళి పిల్ల మెళ్ళో ఇవ్వాల్సిన గొలుసు లేకపోతే ఎలా?" ఆందోళనతో అరుస్తున్న భార్య కంఠాన్ని అతికష్టంగా అదుపులోకి తెచ్చాడు శంకరం.

"ఉండవే! వెధవ నోరూ నువ్వూను... నీవా విషయాన్ని వొదిలేయ్! పిల్ల మెళ్లో గొలుసు విషయం నేను చూసుకుంటాను కాని నీవు లోనికెళ్ళి మిగతా పనుల్ని చూడు!" అంటూ కసురుకున్నాడతను.

దాంతో శాంతకేం చేయాలో తోచక మౌనంగా వెళ్ళి కూతురు గదివంక నడిచింది.

అక్కడ సుజాత కనిపించలేదామెకు.

"సుజాత పిన్నేది సుమా?" అడిగిందామె.

"ఇపుడే వాళ్ళింట్లోకి వెళ్ళిందమ్మా!" అంది సుమ. కూతురు చెప్పింది వింటూనే ప్రక్క వాటా దొడ్డి గుమ్మాన్ని తట్టింది శాంత.

మధు వచ్చి తలుపుల్ని తెరిచాడు.

లోపల సుజాత చంటాణ్ణి వొళ్ళో వేసుకుని కూచుని వుంది.

"సుమకి పెళ్ళి చీరని కట్టించేస్తే నీ పని పూర్తయి పోతుంది సుజాతా! ఓ క్షణం రాకూడదూ" అంది సుజాత.

"వెళ్ళి ఆ పనేదో చూడు సుజాతా! చంటాడి విషయం నాకు వదిలెయ్!" అన్నాడు మధు.

ఆడవాళ్ళ విషయాల్లో జోక్యం చేసుకుంటున్న భర్త వంక మొదటిసారిగా ఓ క్షణం కోపంగా చూసింది సుజాత. కాని వెంటనే శాంత వంక తిరిగింది.

"చంటాడికి పాలిస్తున్నానక్కా. కాగానే వస్తాను. నీవెళ్ళి అన్నీ సిద్ధంచెయ్" అంటున్న ఆమె వంక మళ్ళీ చూడకుండానే అక్కడినుంచి వెళ్ళిపోయింది శాంత.

ఆమె అలా వెళ్ళిందో లేదో భర్త వంక గిర్రున తిరిగింది సుజాత.

"ఓపక్క చంటాడి వొళ్ళు పెనంలా కాలిపోతుంటే వాణ్ణొదిలేసి వెళ్ళమంటారేంటండీ? సాయంకాలంనుంచి చెబుతున్నాను... హాస్పటల్ కెళదాం అని.. కాని మీరా విషయాన్నే పట్టించుకోకుండా ఎందుకు ఊరుకుంటున్నారో నాకర్థమై చావడంలేదు."

సుజాత అలా అనేసరికి ఆమె మొహాన్ని చూడకుండా పక్కకి తిప్పేసుకున్నాడు మధు. వారం రోజుల క్రితం డాక్టరుగారు చెప్పిన విషయాన్ని ఆమె చెవిన వేసే ధైర్యం అతనికి లేకుండా పోయింది.

"నన్ను క్షమించండి మధుగారూ! నిజాన్ని మీ చెవిన వేయక తప్పదు. మీ చంటాడి పరిస్థితి అంత ఆశాజనకంగా లేదు. వాడు మాతృగర్భంలో వుండగానే శ్వాసకోశం దెబ్బతింది. ఇపుడే మందులూ వాణ్ణి బాగుచేయలేవు. ఏ క్షణంలోనైనా వాడి పరిస్థితి విషమించవచ్చు!" అంటున్న డాక్టర్‌గారి వంక అయోమయంగా చూస్తూ వుండిపోయాడతను.

"సార్! మీరే సూపర్ స్పెషాలిటీస్ వున్న హాస్పటల్ అన్నా లేదా ఏ స్పెషలిస్ట్ దగ్గరికి తీసుకువెళ్ళమన్నా తీసుకెడతాము. డబ్బుకోసం వెనక్కి తిరిగిచూడను!" అంటున్న మధువంక విచారంగా చూశారా డాక్టరుగారు.

"లాభం లేదు మధూ! ఓ ఆరునెలల శిశువు జీవితంతో అంత నిర్లక్ష్యంగా ప్రవర్తించేంతటి దుర్మార్గుణ్ణి కాను. నాకు ఈ వైద్యరంగంలో వున్న అనుభవం, అవగాహనలని కలబోసి ఓ నిర్ణయానికి వచ్చింతర్వాతే ఈ విషయాన్ని మీకు చెబుతున్నాను. మీ చంటాడి జబ్బుని నేనే కాదు ఏ వైద్యుడూ, ఏ హాస్పటలూ కూడా నయం చేయలేదు. అనవసర ఖర్చూ, శ్రమలకు గురిచేయడం నా అభిమతం కాదు. వాడికి ఆయుష్షున్నంత కాలం బ్రతుకుతాడు. అంతవరకే మీరు సంతోషించండి. అంతకన్నా మించి మీకు ఇతర ఆశల్ని కలిగించలేను"

డాక్టరుగారంత ఖచ్చితంగా, నిర్మొహమాటంగా తన కొడుకు ఆరోగ్య పరిస్థితిని తేల్చేసరికి నోట మాట రాకుండా అచేతనుడై నుంచుని పోయాడు మధు. కాని ఈ విషయాన్ని సుజాత కెలా తెలియజేయాలో తెలీక మనసులోనే మథనపడిపోసాగాడు.

అతని అంతర్మథనాన్ని చదివేశారు డాక్టర్‌గారు.

"ఈ విషయాన్నపుడే మీ ఆవిడకు తెలియనీకండి. జరిగేది ఎలాగూ జరక్క మానదు. ఆ క్షణంలో ఆమె అంతట ఆమే నిజాన్ని తెలుసుకుంటుంది!" డాక్టరుగారి ఆ సలహాని ఇన్నాళ్ళు పాటిస్తూ వచ్చాడు మధు.

చంటాణ్ణి హాస్పటల్‌కు ఎందుకు తీసుకెళ్ళడం లేదు? అంటూ ఈ రోజు కాకుండా మరో రోజెపుడైనా అయివుంటే భార్య ప్రశ్న అతన్నింత ఇరకాటంలో పడవేయకుండా వుండేది.

అతనలాంటి ఇబ్బందికి లోనవడానికి కారణం వేరే వుంది.

గత రాత్రి ఏదో మాటల సందర్భంలో అతని ముందుకాళ్ళకి బంధాన్ని వేసేశాడు శంకరం.

"మధూ! పెళ్ళికొడుకు తల్లిదండ్రుల్ని కట్నం లేకుండా పెళ్ళి క[illegible] నీకు జన్మజన్మలకు ఋణపడి వుంటాను. వాళ్ళు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుండా నీ భార్య మెళ్లోని గొలుసుని తీసి దాన్ని సుమ కోసమే చేయించాం! అంటూ నీవు చూపిన ఔదార్యాన్ని నేను జన్మజన్మలకూ మరచిపోలేను. ఈ పెళ్ళికి ముందే నీ భార్య గొలుసులాంటి దాన్నే తయారుచేయడానికి కంసాలికి ఆర్డరిచ్చిన వైనం నీకు తెలుసు. ఆ గొలుసు కోసమే గోపాలరావు డబ్బు సహాయం చేస్తానన్న విషయాన్ని కూడా నీ చెవిన వేశాను. అయితే ఇవన్నీ సక్రమంగా జరిగిపోవాలని భగవంతుణ్ణి అనుక్షణమూ వేడుకుంటున్నాను.. ఈ ముహూర్తానికే సుమ పెళ్ళి ఖచ్చితంగా జరిగిపోయేలా చూడాల్సిందిగా నిన్ను ప్రార్థిస్తున్నాను. పెళ్ళికోసం ఖర్చు ప్రారంభించాక ఏ కారణం చేతనైనా ఈ పెళ్ళి ఆగిపోవడం అంటూ జరిగితే నాకు మరోసారి కాణీ కూడా అప్పిచ్చే నాథుడు లేడు. ఆ పరిస్థితుల్లో నేనే అఘాయిత్యం చేస్తానో నాకే తెలీదు!" మూర్తీభవించిన మధ్యతరగతి జీవితానికి ప్రతీకగా నిలిచివున్న శంకరం తన పరిస్థితినలా తేటతెల్లం చేయడంతో మధుకంతా అగమ్యగోచరంలా తోచింది.

తన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఏదో ఆలోచనలోకి జారిపోయిన భర్తను చూస్తున్న సుజాతకి ఏమీ పాలుపోలేదు.

ఈలోగా చంటాడు నిద్ర వస్తున్నట్టుగా పాలు త్రాగడం మానేశాడు.

వాణ్ణి మెల్లిగా పడుకోబెడుతున్న భార్యని చూసిన మధుకి తటాలున ఓ ఆలోచన వచ్చింది.

చంటాడి దుస్థితిని వెల్లడిచేసేందుకు బదులుగా ప్రస్తుతం శంకరం పరిస్థితిని ఆమె దృష్టికి తీసుకుని వచ్చి కొంత సమయాన్ని ఆదా చేయాలనుకున్నాడతను.

"సుజాతా!... శంకరం గారు ఎలాంటి పరిస్థితుల్లో సుమ పెళ్ళిని జరిపిస్తున్నారో నీకు వేరే చెప్పక్కర్లేదు. ఈ సమయంలో మన చంటాడికి సుస్తీగా వుందని తెలిస్తే వాళ్ళింట్లో అంతా కంగారుపడిపోతారు. పైగా పెళ్ళి పందిట్లో కూడా అనవసర కలవరం బయలుదేరుతుంది. మనకోసం సుమ పెళ్ళిని ఆపుచేయడానిక్కూడా వెనుకాడరు శంకరంగారు. ఈ పరిస్థితుల్లో మనం కేవలం ఓ గంట ఓపిక పడితే చాలు! అపుడు మనం వాణ్ణి వెంటనే హాస్పిటల్‌కి తీసుకెళదాం!" అంటున్న భర్తవంక ఆదోలా చూసింది సుజాత.

తననుంచి భర్త ఏదో దాస్తున్నాడన్న అనుమానం మొదటిసారిగా పొడసూపిందామెకి.

కాని అదేమిటో తెలియకుండా అనవసర వాదనకు నడుం కట్టదల్చుకోలేదామె.

దాంతో వెంటనే లేచి నుంచుంది.

"మీరు చంటాణ్ణి నిద్రబుచ్చండి! నేను వెళ్ళి ఆ పెళ్ళి పిల్ల సింగారాన్ని పూర్తి చేసి వస్తాను!" అంటూ చరాచరా వెళ్ళిపోతున్న భార్యవంక దెబ్బతిన్న వ్యక్తిలా చూశాడు మధు.

పెళ్ళికూతుర్ని అన్యమనస్కంగానే సిద్ధం చేస్తూన్న సుజాత వంక చూస్తూ శాంత కొంచెం కంగారుపడిన మాట వాస్తవం. పైగా ఆ గదిలోవున్న శంకరం బంధువులు కూడా ఆ విషయాన్ని గమనించినట్లుగా కొంచెం ఆదుర్దాని వ్యక్తం చేయసాగారు.

సుమని ముస్తాబు చేస్తూన్న ఆ అరగంటలో ఏదోవంకతో కనీసం నాలుగు సార్లయినా వచ్చి చంటాణ్ణి చూసి వెళ్ళుంటుంది సుజాత.

కాని ఆమె తన పనిని ముగించుకుని వచ్చేసరికల్లా చంటాడి పరిస్థితి కాస్తా దిగజారిపోవటం ప్రారంభించింది.

అది చూసి మధుక్కూడా వొణుకు పుట్టుకొచ్చింది.

"సుజాతా! నేనిప్పుడే వెళ్లి డాక్టర్ గారినోసారి కలసివస్తాను! కాని ఈలోగా నేను చెప్పిన విషయాన్ని మాత్రం మరిచిపోవద్దు" అంటూ గబగబా వీధిలోకి నడిచ్చాడతడను.

ఆ అపరాత్రివేళ తన మోపెడ్‌ని స్టార్ట్ చేస్తూన్న మధువంక వెళ్ళాలనుకున్న శంకరం కాస్తా ఆ వీధి మూలనుంచి కదలలేకపోయాడు.

మధు మోపెడ్ స్టార్ట్ చేయగానే ఆ బండి హెడ్ లైట్ కాంతిలో దూరంగా శ్రీను కనిపించాడతనికి.

గోపాలరావు ఇంటినుంచి తిరిగి వస్తోన్న కొడుకుని చూడగానే అతనికి ప్రాణాలు లేచివచ్చాయి.

పెళ్ళిపందిట్లోకి ఏదో వస్తువు అర్జంటుగా కావాల్సి వచ్చి వుంటుంది. మధు అందుకే వెళుతుండవచ్చు ననుకుంటూ ఆ క్షణంలో సరిపుచ్చుకున్నాడతను.

కాని ముందుకెడుతోన్న మోపెడ్ వెలుగులో తనకి దగ్గరగా వస్తోన్న శీను మొహంలో వెలుగు కనిపించకపోవటం చూసి అప్పటికే చీకట్లో వున్న అతని వదనంపై మరింత చీకటి కమ్ముకుంది.

"గోపాలరావుగారిపుడే వచ్చారు. వారికి రావాల్సిన డబ్బు యింకా చేతికందలేదట. మిమ్మల్ని క్షమించమన్నారు నాన్నా!" అంటూన్న శ్రీను గొంతుని వింటూనే శంకరం గొంతులోని తడికాస్తా ఆరిపోయింది.

గుండెపోటు వచ్చిన వాడిలా వెనక్కి విరుచుకుపడబోయిన తండ్రిని అతి కష్టంగా పట్టుకుని పెళ్ళిపందిరి దాకా తీసుకుని వచ్చి పార్క్‌చేసి వున్న ఓ స్కూటర్‌పై కూచోబెట్టాడు శీను.

"మంచినీళ్ళు!.... అంటూ నీరసంగా పలికాడు శంకర్ధం.

శీను యింట్లోకి పరుగుదీశాడు.

చల్లటి నీళ్ళు గొంతులో పడ్డాక కోలుకున్నాడతను. ఆ వెంటనే అతని బుర్ర వేగంగా పనిచేసింది.

"ఈ క్షణంలో తనిని ఆదుకునే శక్తి భగవంతుడొక్కడికే వుంది. ఆ భగవంతుడిపుడు తనకు 'మధు' రూపంలో అందుబాటులో వున్నాడు!"

మధు తిరిగి రాగానే 'సుజాత' గొలుసుని అడిగి తీసుకుని ఈ గండం నుంచి గట్టెక్కేయాలనే నిర్ణయానికొచ్చాక అతని మనసు కుదుటపడింది.

"తనిప్పటికే మధు కెంతో రుణపడి వున్నాడు! అతని మూలంగానే ఈనాడు తనకు ఓ, స్వంత ఇల్లంటూ ఏర్పడింది. అతని ప్రయత్నం వల్లనే తన కూతురికీరోజు పెళ్ళి జరుగబోతోంది. ఇంతెందుకు? తనీరోజు నిశ్చింతగా వుండగలుగుతున్నాడంటే అందుకు కారకుడు మధు!"

"స్వంత ఇల్లు !..." ఆ విషయం జ్ఞాపకం రాగానే తను ఒకప్పుడు ఓ మారుమూల వీధిలో ఓ ఇరుకు ఇంట్లో అద్దెకి వుంటం గుర్తుకొచ్చింది. ఆ అద్దింట్లో వున్నంత కాలం 'సుమ'కి సంబంధం అంటూ ఎవరూ రాలేదు.

"ఈ ఇంట్లో వున్నంతకాలం మీ అమ్మాయికి పెళ్ళి జరుగదు సార్!" ఓరోజు అప్రయత్నంగా అనేసిన 'మధు' వంక ఆరోజు దెబ్బతిన్న వాడిలా చూశాడు శంకరం.

కాని ఆ సాయంకల్లా ఆ కోపం చల్లారిపోయింది. పైగా మధు తీసుకువచ్చిన చల్లనివార్త అతన్ని ఆనందంలో ముంచేసింది.

"శ్రీనగర్ కాలనీలో చిన్న ప్లాటొకటి బేరానికొచ్చింది సార్! మూడొందల గజాలు... కొంచెం చవగ్గా వస్తోంది.. ధైర్యంచేసి మీరు సగం డబ్బుని ప్రావిడెంట్ ఫండ్ నుంచి తీసియిస్తే మీరూ నేనూ కలిసి దాన్ని స్వంతం చేసుకోవచ్చు. మనయిద్దిరి పేరిటా రిజిస్టర్ చేయిస్తాను. ఆ తర్వాత నా పేరిట అప్లైచేసి ఇంటికోసం లోను తీసుకుంటాను. రెండు వాటాలుగా కట్టించి చెరోవాటాలో వుండిపోదాం! మీ అమ్మాయిల పెళ్ళిళ్ళు అయిపోయేవరకూ నెలనెలా 'లోను' ఇన్‌స్టాల్‌మెంట్‌ని

ఆధునిక వ్యవస్థలో
మనం కోల్పోతున్న
ఆత్మీయత,
త్యాగాల వెనుక
స్వార్థరాహిత్యమైన
స్నేహాన్ని ఆవిష్కరించిన
ఉదాత్తత, ఈ ఉత్తమ
కథ ప్రత్యేకత.

నేనే కడుతుంటాను. మీకు వీలు కలిగినప్పుడల్లా మి శక్త్యానుసారం మీ వంతు డబ్బుని చెల్లిస్తే చాలు!"

మధు చెప్పింది వింటూనే ఆనందంతోబాటుగా ఎంతో ఆశ్చర్యం కూడా కలిగింది శంకరానికి.

ఈ రోజుల్లో కూడా మధులాంటి మంచి వాళ్ళు వుంటారని అతనికిప్పుడే తెలిసి వచ్చింది. స్నేహాన్ని అంత అర్థవంతంగా పాటిస్తూన్న మధుపై కొండంత వాత్సల్యం ముంచుకొచ్చిందతనికి.

... ఆ తర్వాత ఆరునెలలు తిరిగేసరికి తమ స్వంత వాటాల్లోకి మారిపోయారా యిద్దరూ....

"నాన్నా పెళ్ళికొడుకు బాబాయట! మిమ్మల్ని రమ్మంటున్నారు!" శ్రీను గొంతు వినిపించడంతో ఆలోచనల్లోంచి జారిపడ్డాడు శంకరం.

మధు రాకకోసం ఎదురుచూస్తున్న అతనికక్కణ్ణుంచి కదలటం యిష్టం లేకున్నా తప్పలేదు.

శంకరం లోని కొచ్చేసరికి అప్పటికే ఆ పెద్దాయనతో మాట్లాడుతోంది శాంత.

"పెళ్ళి కొడుక్కి వేణ్ణీళ్ళు సిద్ధంగా లేవండీ! చిడిదింట్లో పుల్లలు మండటం లేదు. మీ ఇంట్లోని 'గీజరు'లో నుంచి ఓ బాల్చీడు నీళ్ళ నక్కడికి పంపే ఏర్పాటు చేయండి!" అంటూ వెనక్కి వెళ్ళిపోయాడాయన.

"గీజరు!" అనే సరికి గతుక్కుమంది శాంత. తమ యింట్లో గీజరెక్కడుంది? వెంటనే మధు యింట్లోని 'ఇమ్మెర్షన్ రాడ్' విషయం జ్ఞాపకం వచ్చిందామెకి.

"క్షణం ఆగండి అన్నయ్యగారూ!" అంటూ లోనికెళ్ళి 'రమ'ని మధు వాటాకి పరుగుదీయించింది.

'సుమ' చెల్లెలు 'రమ' లోనికి అడుగు వేయగానే ఉలికిపడింది సుజాత. విషయం తెలుసుకుని ఆ వస్తువునిచ్చేసి ఆ పిల్లని వెంటనే పంపించి వేసింది.

చంటాడికి అప్పటికే వొళ్ళు చల్లబోడుతోందన్న విషయం ఆమె దృష్టికింకా రాలేదు. వాడు పాలు తాగకుండా రొమ్మునొదిలేస్తూ వుండటం చూసి ఏంచేయాలో తోచలేదామెకి.

ఆ క్షణంలోనే తిరిగివచ్చాడు మధు.

కంగారుగా అతనివంక చూసింది సుజాత.

"డాక్టర్ గారాన్ని కలిశాను సుజాతా! ఈ మందుని వాడికి పట్టించమన్నారు అంటూ భార్య ప్రక్కనే చతికిలబడ్డాడతను. అలా కూచుండగా అతని కళ్ళు అచ్ఛాదన తొలిగివున్న భార్య వక్షస్థలాన్ని గమనించాయి.

చేపులొచ్చిన సుజాత రొమ్ములోంచి పాలు ధారగా కారిపోతున్నాయి. ఆ విషయాన్నామె గమనించే స్థితిలో లేదు.

"చంటాడు పాలు త్రాగటం లేదండీ!" అంటూ గొల్లు మందామె.

కొడుకువంక అయోమయంగా చూశాడు మధు.

"మళ్ళీ ఓసారి ప్రయత్నించు సుజాతా!" అంటూ చంటాణ్ణి ఆమె రొమ్ముల మధ్యకి మొహం చేరేలా సర్దాడతను.

కాని తన రొమ్ముల్లోంచి పాలు వాడి మొహంపై చిమ్ముతుండగా నోరు విప్పని కొడుకుని చూస్తూ భర్తవంక నిస్సహాయంగా చూసిందామె.

"ఏవండీ! హాస్పటలుకు వెడదామండీ!" దీనంగా పలికిందామె గొంతు.

ఆమె వంక చురుగ్గా చూశాడు మధు.

"సుజాతా! యింకా కొద్దిసేపు ఓపికపడితే సుమ మెళ్ళో తాళిపడిపోతుంది. ఆ మరుక్షణంలో మనం హాస్పటల్లో వుంటాం. కొద్దిగా ధైర్యాన్ని కొనితెచ్చుకో!" అంటూన్న భర్త వంకా... చంటాడివంకా మార్చి మార్చి చూస్తూ వెర్రిదానిలా కుమిలిపోసాగింది సుజాత.

యింతలో ప్రక్కింట్లోనుంచి ఓ పెద్ద ముత్తయిదువ గొంతు పెద్దగా వినిపించింది.

"పెళ్ళి పిల్ల చేతులకి రెండురోజుల క్రితమే గోరింటాకు పెట్టాల్సింది. యిపుడాపిల్ల చేతులలా బోసిగా వుంటే ఏం బావుంది?"

అది వింటూనే 'ఉమా!' అంటూ మూడోకూతుర్ని పిలిచింది శాంత.

ఆ పిల్ల పరిగెత్తుకు వచ్చింది.

"సుజాత పిన్నింట్లో గోరింటాకు రెడీమేడ్ పేస్ట్ ట్యూబ్ వుంది. వెళ్ళి అడిగిపట్రా!"

ఉమలోనికి రాకముందే సుజాత లేచి నుంచుంది. చంటాణ్ణి మధుకందిస్తూ "నేను వస్తాను పద ఉమా! సుమ చేతులకి నేనే డిజైన్ వేస్తాను. నిమిషాల్లో బొమ్మ పండుతుంది!" అంటూ డ్రెస్సింగ్ టేబుల్ వంక నడిచిందామె.

...యింతలో కళ్యాణ మంటపంలోనుంచి పురో

హితుడు గొంతువించుకున్నాడు.

చప్పట్లు.

ఆయన అరవుని వింటూనే సన్నాయి మేళం వాళ్ళు తమ గళాల్ని సవరించుకున్నారు.

పెళ్ళికొడుకు వచ్చేసి పీటలపైన కూచోవటంతో కార్యక్రమం ప్రారంభమయింది.

తీరా కన్యాదానం... కాళ్ళు కడుగటం... అంటూ పురోహితుడు పురమాయిస్తున్నపుడు మగ పెళ్ళి వాళ్ల వైపు ఆడవాళ్లు కొందరు సుమ గదిలోకి వెళ్ళటం జరిగింది. సుమ మెళ్ళో గొలుసు లేకపోవడం చూసి తిరిగొస్తూన్నపుడు వాళ్ల చెవులు కొరుక్కోవటాన్ని ప్రక్కనే వున్న శంకరం గమనించాడు.

వెళ్లి మధుని స్వయంగా గొలుసుకోసం అడగాలంటే మళ్ళీ మొహమాటం అడ్డొచ్చింది. దాంతో భార్యవంక చూశాడతను.

పెళ్ళికూతురు చేతులకు గోరింటాకుమా, కాళ్ళకు పారాణిని తీర్చిదిద్దాక చేతులు కడుక్కుని తమ యిరిట్లోకి వచ్చేసిన సుజాత కాస్తా చంటాణ్ణి చూస్తూనే 'కెవ్వు' మంటూ అరవబోయింది.

దిగ్గున లేచి తన చేతితో ఆమె నోటిని మూసి వేశాడు మధు.

పడుకునివున్న చంటాడి గొంతు నీలంరంగుని సంతరించుకుంటోంది! వాడికి శ్వాస బాగా అందడం లేదన్న విషయం బాగా తెలిసిపోతుంది!

అదే క్షణంలో పెళ్ళి పందిట్లో పురోహితుడు గొంతు మళ్ళీ విచుకుంది.

"పెళ్ళి పిల్లని తీసుకురండి!"

చంటాణ్ణి వొళ్లో వేసుకుని కూర్చునివున్న మధు వంక మొదటిసారిగా తీక్షణంగా చూసింది సుజాత.

తమ తలుపుదగ్గర అలికిడి విని వెనక్కిచూశాడు మధు.

శంకరం, శాంతలు చేతులు మలువుకుంటూ గడపలో నుంచుని వుండటంచూసి కొయ్యబారిపోయారు మధు దంపతులు.

"లోనికి రావటానికి మాకు మొహం చెల్లటం లేదు సుజాతా! కాని తప్పనిసరి అయిన పరిస్థితుల్లో నీ గొలుసు కోసం రావటం నాకు సిగ్గుగా వుంది" అంది శాంత. "తలతాకట్టు పెట్టయినా సరే రెండు రోజుల్లో నీ గొలుసును నీకు తిరిగి యిస్తానమ్మా!... మధూ! నన్ను క్షమించు!" అంటూ కళ్ళు తుడుచుకున్నాడు శంకరం.

"గొలుసు నిచ్చేసెయ్ సుజాతా! ఆలస్యం చేయకు!" అన్నాడు మధు.

గభాలున మెళ్ళోంచి తన గొలుసుని తీసి వెళ్ళి శాంత చేతిలో పెట్టేసింది సుజాత.

గొలుసు చేతిలో పడగానే పెళ్ళి పిల్లగది వంక పరుగుదీశారు శంకరం దంపతులు. వారి ఆదుర్దా వారిది! మధు యింట్లో ఏం జరుగుతుందో తెలుసుకోవాల్సిన ఆలోచన వారికి కలుగలేదు.

వెనక్కి తిరిగిన సుజాత చంటాడివంక చూస్తూనే భయంతో కళ్ళు తేలవేసింది.

చంటాడు నోరుతెరిచి శ్వాసకోసం ఆరాటపడుతున్నాడు.

"ఏవండీ! పదండి! హాస్పటల్‌కెడతాదం!" ఈ సారి సుజాత గొంతులో కొద్దిగా బలమైన నిర్ణయ ప్రభావం ధ్వనించింది.

"సుజాతా! నీ ఆవేదనని అరికట్టే శక్తి నాకు లేదు. కాని కేవలం మరో అయిదు నిమిషాలు ఓపిక పడితే చాలు!..." ఓ ఇంట్లో శుభకార్యం జరుగుతుండగా అదే ఇంట్లోని మరో వాటాలో ఓ ప్రాణి చావు బతుకుల్లో మునిగి తేలుతోందని తెలిస్తే ఆ శుభకార్యం కాస్తా ఆగిపోతుంది. సుమ పెళ్ళికి మనం అలాంటి ఆటంకాన్ని కలిగించకూడదు!" అంటూ యింకా ఏదో చెప్పబోతూ అర్థాంతరంగా ఆగిపోయాడు మధు.

అతనడి దృష్టి చంటాడిపై పడింది.

వాడి నోట్లోంచి చొంగ కారుతోంది!

అది చూస్తూనే సహనాన్ని కోల్పోయింది సుజాత! యిహ భర్త మాటల్ని వినిపించుకోలదల్చుకోలేదామె! దాంతో గభాలున చంటోణ్ణి అందుకుని లేచి నుంచుంది.

అదే సమయంలో పెళ్లి పందిట్లో సన్నాయి వాద్యాలు తారాస్థాయి నందుకున్నాయి.

సరిగ్గా మూడుముళ్ళు పడే వేళలో పందిట్లోని పెళ్ళివాళ్ళంతా తమవంక కళ్ళప్పగించి చూస్తుండగా వీధిలోకి పరుగుదీస్తూన్న భార్యని వెర్రిగా అనుసరించాడు మధు.

కళ్యాణ మంటపంలో సుమ దంపతులపై అక్షింతలు చల్లుతూనే పందిట్లోనుంచి నిష్క్రమిస్తోన్న మధు దంపతుల్ని చూసిన శంకరం కళ్ళునీళ్ళని నింపుకున్నాయి.

వారలా అర్థాంతరంగా ఎందుకు వెళ్ళిపోతున్నారో అనే విషయం అతనికి అంతుపట్టలేదు.

"అమ్మా శాంతమ్మా! తదుపరి కార్యక్రమం హోమం! అందుక్కావలసింవ ఏర్పాట్లని చూడు తల్లీ!" పురోహితుడి కంఠస్వరం గంభీరంగా వినిపించింది.

"మనసు" అనే యజ్ఞగుండంలో "స్నేహం" అనే హోమాన్ని ధారవోసిన మధుకు మనసులోనే చేతులెత్తి నమస్కరించాడు శంకరం.

"సంతోష సమయంలో స్నేహానికి విశ్రాంతి!...

అపుడు బంధువులు దగ్గరవుతారు!

ఆపదకాలంలో బంధువులకు విశ్రాంతి!....

అపుడు స్నేహితులే దగ్గరి వారవుతారు!

తానొకసారి 'స్నేహం' విషయంలో పలికిన ఆ నాలుగు వాక్యాల్నీ మననం చేసుకున్నాడు శంకరం.

ఆ తర్వాత, ఆ రాత్రంతా, ఆ వాక్యాలే అతని మనసులో ప్రతిధ్వనించాయి.

◆

# కర్మఫలం

అనుభవించేది
అనుభూతి పంచేది
ఇచ్చేది, పుచ్చుకునేది
పొందేది, పోగొట్టుకునేది
పూర్వజన్మ కర్మఫలం
అయినప్పుడు–
పశ్చాత్తాపాలు, పొగడ్తలు
పొరపాట్లు, నిందలు
అన్యాయానికి ఆక్రోశమూ
అభ్యుదయానికి ఆనందమూ
ప్రదర్శించటం దేనికి?
వ్యర్థ ప్రయత్నాలు
వృధా ప్రయాసలు ఎందుకు?
బుద్ధి కుశలత, శక్తియుక్తులు,
ఆశయాలు, వాటి సాధనలు,
అభివృద్ధి పథకాలు,
ప్రగతి ప్రణాళికలు,
సంస్కరణ వ్యక్తిత్వాలు,
కళాత్మక నైపుణ్యాలు,
సంక్షేమ వికాసాలు
విశాల హృదయాలు
స్వయంకృతాలని
భావిచటం ఎందుకు?

–సునీత

**Hyderabad, AP**

# తెలుగు వనిత

వెంకన్న పాదముల వినతులను జేసి
కోటప్ప కొండపై కానుకలనిచ్చి
దుర్గమ్మ గళములో దండలను వేసి
ఆదికవి నన్నయ్య ఆశీస్సు లంది
తిక్కన్న కైతలను తేజమును పొంది
ఎఱ్ఱన్న పదములను ఎడదయును పొంగ
పెద్దన్న అల్లికల జిగిబిగిలు చూసి
తిమ్మన్న మాటల మధురిమలు గ్రోలి
శ్రీనాధు సీసాల శృంగారమెంచి
పోతన్న పద్యాలు భావమున నుంచి
వేమన్న శతకమున నీతులను నేర్చి
కృష్ణమ్మ కెరటాల ఊయలల నూగి
గోదారి గానాల పరవశము చెంది
పెన్నమ్మతో పాటు పరుగులను తీసి
పైరగాలిని కూడి పాటలను పాడి
నల్ల మబ్బుల తోడ నాట్యములు చేసి
నీలి సంద్రము లోన పొంగు తరగలపైన
నావనొక్కటి యెక్కి
రసరమ్య భావాల రాగాల లోన
తేలిపోయెడి దాన
తెలుగు వనితను నేను
వెలుగు పడతిని నేను.

– సుప్రభ

**Morristown, NJ**

# ప్రస్తుతం వస్తున్న సినిమాల్లో స్త్రీ పాత్రలు

పవిత్రమైన భావాలను, స్వచ్ఛమైన ఆశయాలను, వినోద – విషాదములను సమపాళ్ళలో రంగరించి సామాజిక ప్రయోజనాన్ని జోడించి నిర్మించేవి చలనచిత్రాలు. ఒకనాటి చిత్రాలలోని స్త్రీ పాత్రలు సమాజస్థితికి ప్రతిబింబాలుగా, వాస్తవానికి ప్రతీకలుగా, సంప్రదాయానికి సమర్పించిన సుమహారాలుగా వుండేవి. శృంగార రసాన్ని అతి సున్నితంగా సామాన్య మానవుని కూడా ఆలోచింపజేసే విధంగా చిత్రీకరించేవారు.

ఉదాహరణకు అలనాటి 'సుమంగళి' చిత్రంలో హీరోపాత్రధారి నాగేశ్వరరావుకు ప్రమాదవశాత్తు వెన్నెముక విరిగి, సంసార జీవితానికి అనర్హునిగా తయారవుతాడు. హీరోయిన్ సావిత్రిని మరో వివాహం చేసుకొనమని ఒత్తిడి చేస్తాడు. కానీ పవిత్ర ప్రేమ నిండిన ఆ కథానాయిక నిరాకరిస్తుంది. అట్టి తరుణంలో సహజసిద్ధమైన కోర్కెల తాపాన్ని, అనురాగ భావనలతోనే తీర్చుకున్న సన్నివేశ చిత్రీకరణ హృద్యంగా వుంటుంది. "సిగలోకి విరులిచ్చి చెలి నుదుట తిలకమిడి సిగపూవు వాడకనే చెలి బ్రతుకు వాడెనయా" వంటి నిగూఢ భావపూరిత గీతం నేపథ్యంగా సాగే ఆ దృశ్యంలో నాయికానాయకులు అద్భుత రసావిష్కరణ గావించారు. ప్రస్తుత చిత్రాలలో అదే చిత్రీకరణకు హీరోయిన్ అంగాంగ ప్రదర్శనలు, చివరకు వివస్త్రగా చూపించినా ఆశ్చర్యపడనక్కరలేదు. నేటి సినిమాల్లో స్త్రీ పాత్రలు అశ్లీలానికి ప్రతీకలు – అనర్థాలకు ప్రతిబింబాలు. మొదటగా వస్త్రధారణ విషయానికొస్తే, ఆచ్ఛాదన కరువైన నాటి ఆటవిక జాతిని తలపిస్తుంది నేటి హీరోయిన్ల కాస్ట్యూమ్. సినిమాలో ఎక్కువ భాగం హీరోయిన్ అవయవ ప్రదర్శననైపే దృష్టి సారిస్తున్నది. మన తెలుగు సినిమా "ఛాయాగ్రహణం". యిది సినిమా మీడియాని ఆవహించిన గ్రహణం. యిక సంభాషణల విషయానికొస్తే యింతకు మునుపు పురుషుల పాత్రలు కూడా పలుకని డైలాగులను స్త్రీ పాత్రలు పలుకుతున్నాయి. ద్వంద్వార్థాల పదాలు పలకని పాత్రలే కరువు. తల్లీ– తనయుల సంభాషణ, తండ్రీ– కూతుళ్ళ సంవాదన, అన్నా–చెల్లెళ్ళ మాటల్లో కూడా అశ్లీలత దొర్లడం తెలుగు ప్రేక్షకుని దౌర్భాగ్యం. యిక యుగళ గీతాలలో హీరోయిన్ వైచిత్రి రాయనలవికానిది. పశులైంగిక విన్యాసాలే నృత్య భంగిమలుగా చెలామణి అవుతున్న యుగళగీతాలు – అభినవ బూతు ప్రేతాలు. పత్రికల్లో తరచుగా కనబడే మైనర్ బాలికల సామూహిక మానభంగాలు, వ్యభిచారాలు మొదలైన దుర్ఘటనలకు యీ దృశ్యాలు ప్రేరకాలు అని చెప్పడం అతిశయోక్తి కాదు. ప్రధానంగా యీ చిత్రాలు యువతరాన్ని పెడదోవ పట్టిస్తున్నవి. ఉత్తమ యిల్లాలిగా, పోలీస్ అధికారిణిగా, రాజకీయ నాయకురాలిగా, లాయరుగా, డాక్టరుగా స్త్రీని విభిన్న వృత్తులలో, ప్రవృత్తులలో చూపడం అభిలషణీయమే కానీ ఆ పాత్రల హుందాతనాన్ని కించపరచే దృశ్యాలతో కమర్షియలైజ్ చేస్తున్నారు. కొన్ని హాస్య స్త్రీ పాత్రలు అపహాస్యానికి, అసభ్య ధోరణులకు ఆలవాలమౌతున్నాయి. ఆధునిక వ్యామోహంతో పొరుగింటి వానితో లేచిపోయే కుసంస్కార పాత్రలు సమాజ ప్రగతికి, నైతిక విలువల పరిరక్షణకు ఎంతవరకు దోహదపడతాయో ఆలోచించాలి. "చింతామణి" వంటి వేశ్య పాత్ర ద్వారా కూడా చక్కని సందేశాన్నివ్వగల సారస్వత చరిత్ర మనకున్నది. ప్రజలు ఆదరిస్తున్నారు కాబట్టి నిర్మిస్తున్నాం అనే మాట అసత్యం. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో వుండే సినిమాలను కామోద్రేకపూరితాలుగాను, అశ్లీల భావప్రేరితాలుగాను నిర్మించే నైఖరిని నియంత్రించాలి. యిటీవలి చిత్రాలలో పవిత్ర వివాహబంధానికి గల విలువను తెలియపరచే స్త్రీ పాత్ర ప్రధానంగా గల "పవిత్ర బంధం"లోని హీరోయిన్ పాత్ర, స్వచ్ఛమైన ప్రేమకు మనసు రూపమే తప్ప మనిషి రూపంతో ప్రమేయం లేదని నిరూపించిన అనువాద చిత్రం "ప్రేమలేఖ"లోని హీరోయిన్ పాత్ర నైతికతకు దర్పణాలు. వ్యాపార ధోరణి కొంత సముచితమే కానీ కమర్షియల్ విలువలకు రియల్ విలువలు తొడగవలసిన అవసరం ఎంతయినా వున్నది. హాలీవుడ్ హంగామాతో, బాలీవుడ్ బాణీలతో పదహారణాల తెలుగుతనాన్ని కలుషితం చేస్తున్న సినీ పండితులకు యిదే నా మనవి. అష్ట విధాలుగా పురుషుని జీవితానికి వెలుగిచ్చే స్త్రీ పాత్రను అపవిత్రంగా చూపి తెలుగు తల్లికి, భరతమాతకు, కళామతల్లికి కళంకం తీసుకురావద్దని యీ వ్యాసం ద్వారా దర్శక నిర్మాతలకు; సెన్సారుకు విన్నపం చేస్తున్నాను.

— కుప్పిలి వెంకటరాజారావు

ఆంధ్రజ్యోతి తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) రాజ్యలక్ష్మి ఫౌండేషన్ (మద్రాస్), 'కథలు, వ్యాసాల' పోటీలో 'సినిమాల్లో స్త్రీ పాత్రలు' అనే అంశంపై ఎంపికై 500/- రూపాయిలు పొందిన ఉత్తమ వ్యాసం.

చాలా సంవత్సరాల క్రితం "రౌడీ రాణి"అనే సినిమా వచ్చింది. అందులో హీరోయిన్ చిన్నతనంలో, ఆమె తల్లిదండ్రుల్ని నలుగురు విలన్స్ చంపేస్తే, ఆమె పెద్దదయిన తర్వాత రౌడీ రాణిగా మారి, ఆ దుర్మార్గుల్ని అమానుషంగా చంపుతుంది. అప్పట్లో నేను చిన్న దాన్ని అవడం వల్ల, ఆ సినిమా నాకు బాగా నచ్చింది! కానీ,మా అమ్మ గారికి ఎంత మాత్రం నచ్చలేదు. ఒక ఆడది అణకువగా, వినయంగా వున్నట్టు చూపించాలి గాని, రౌడీలా బరితెగించి, పగలూ, ప్రతికారాలు తీర్చుకోవడం, యుద్ధాలు చెయ్యడం చాలా అసహజమైన విషయం! అలాటివన్నీ ఓ హీరో చేసినట్టుగా చూపిస్తే ఓ పద్ధతిగా వుంటుంది గాని, ఆడది చెయ్యకూడదు. అలాంటి సినిమాలు చూస్తే సంసారపక్షమైన ఆడాళ్ళు కూడా పెట్రేగిపోతారు అంది మా అమ్మ. ఆవిడ పురాణ కథల నుంచి పూర్తిగా బయటపడి, ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకోలేదన్న విషయం నేను ఎదిగింతర్వాత గాని నాకు బోధ పడలేదు.

సీతా, సావిత్రులు పుట్టిన మనదేశంలోనే 'పూలన్ దేవి' అనే బందిపోటు దొంగలరాణి పుట్టి, ఎంత భీభత్సం సృష్టించిందో అందరికీ తెలును. ఆవిడ మెంబరాఫ్ పార్లమెంటుగా ఎన్నికై ప్రభుత్వంలోకి వెళ్ళడం కూడా అందరికీ తెలును. ఆవిడ జీవితాన్ని ఆధారంగా చేసుకుని "బేండిట్ క్వీన్"అనే సినిమాని కూడా తీసారు. ఆ చిత్రం ఛాయలతో తెలుగులో ఈ మధ్య "ఒసేయ్ రాములమ్మ" చిత్రాన్ని కూడా తీసారు. రెండంటిలోను, ఆ హీరోయిన్లని విలన్స్ ఎంత అమానుషంగా అవమానించారో, కాస్త మోతాదు ఎక్కువైనా బాగానే చూపించారు. హింసకి లోనైన మనిషి మగాడైనా, స్త్రీ అయినా తిరుగుబాటు చెయ్యడం, దెబ్బకి దెబ్బ తియ్యడం, మానవ ప్రవృత్తి లోని ఒక భాగంగానే స్వీకరించాలి. స్త్రీని మరో విధంగా, గౌరవ శిఖరాల మీద నిలబెట్టిన సినిమా "కర్తవ్యం"! అవినీతిపరుల ఆట కట్టించడానికి ఎంతో ఆత్మస్థైర్యం ప్రదర్శించిన "కిరణ్ బేడీ" గారి జీవితాన్ని యితివృత్తంగా చేసుకుని తీసిన ఆ సినిమా ప్రేక్షకుల్ని, ముఖ్యంగా మా మహిళల్ని కూడా ఎంతో బాగా ఆకట్టుకుంది.

మా అమ్మగారు పాత తరానికి ప్రతినిధి కాబట్టి, రౌడీ రాణి సినిమాలో ఓ ఆడది నల్గురు దుర్మార్గుల్ని చంపడాన్ని సహించలేక పోయింది.

మంచివాళ్ళని కూడా చెడ్డ వాళ్ళుగా మార్చడానికి అటువంటి సినిమాలు వుపయోగ పడతాయని, ఆడవాళ్ళు ఆదికాలం నుంచి, యీనాటి వరకు కరుణా మూర్తులే తప్ప, కసాయి స్త్రీలు కారూ అంది.

కానీ, మొన్న 1991 లో రాజీవ్ గాంధీని, శ్రీలంక నుంచి వచ్చిన "థాను" అనే ఆడది పరమ భీభత్సంగా చంపింది. శత్రువుని చంపుతూ, తనూ చావడానికి సిద్ధపడింది. ఇది వాస్తవంగా జరిగింది కాబట్టి, అందరం నమ్మాం. ఈ సంఘటన జరక్కముందు, యిలాంటి స్త్రీని ఏ సినిమాలోనైనా చూపిస్తే, స్త్రీజాతిని పరమ నికృష్టంగా చిత్రీకరించేరుఅనేవాళ్ళం. ఆ సినిమా చూసి, థాను అనే ఆడది ప్రేరణ పొంది అంత అమానుష చర్యకు

పొల్పడిందనుకోవచ్చు. కానీ, అలాంటి సినిమాలు అంతకు ముందు రాలేదు గదా! ఓ శ్రీలంక మహిళ వుపయోగించేవరకు, అంత శక్తివంతమైన బాంబులుంటాయన్న విషయం కూడా నా బోటి వారికి తెలియదు. శత్రువుని ఏదో విధంగా చంపి, తమ బ్రతకాలనో, తమ సుఖపడాలనో ప్రయత్నిం చిన వాళ్లని చూసాంగానీ, శత్రువుని చంపుతూ, అందుకోసం, తనుకూడా బలైపోవడానికి సిద్ధప డిన వారిని ముఖ్యంగా ఆడవాళ్లని చూడ్డం యిదే ప్రథమం.

ఈ శతాబ్దంలోనే సినిమా పుట్టింది. ఈ శతాబ్దం లోనే దీనజనులకు అనుపమాన సేవల్ని అందిస్తున్న "మదర్ థెరిసా" పుట్టింది. బందిపోటు రాణి పూలాన్ దేవి శత్రుసంహారం కోసం,ఆత్మా హుతి క్కూడా సిద్ధపడిన 'థాను', అంతరిక్షంలోకి వెళ్లొచ్చిన 'వాలెంతీనా తెరిష్కోవా'(రష్యా), అవినీ తిపరుల పాలిట ఆడసింహంగా మారి, స్త్రీజాతికి, పోలీస్ ఆఫీసర్ పదవికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన 'కిరణ్ బేడీ' పుట్టేరు. ఇందులో మంచివాళ్లూ ఉన్నారు, చెడ్డవాళ్లూ ఉన్నారు. వాళ్ల జీవిత చరి త్రలు, లేదా, ఆ కోవకి చెందిన వారి కథల్ని సినిమాలుగా తీసేటప్పుడు, అవి ఏ వుద్దేశ్యంతో తీసినవో గమనించాలి. అందులోని స్త్రీపాత్రలు, ఎలా చిత్రీకరించబడ్డాయో ఆలోచించాలి. అయితే మానభంగాలు, హింసాత్మక సంఘటనలు చూపిం చేటప్పుడు, వాటిని కాస్త "సజెస్టివ్"గా దర్శకులు చూపించడం మంచిది. పురుషుడిదో పాటు,స్త్రీ కూడా అన్ని రంగాల్లోను ఎదుగుతున్నప్పుడు, ఆత్మ గౌరవాన్ని పోగొట్టుకున్న స్త్రీలు, వాటికి కారకుల యిన వారిని ఎదిరించినట్టు చూపించడంలో తప్పు లేదు. 'కర్తవ్యం' సినిమాలో అవినీతిపరుల ఆట కట్టించడానికి ఓ మహిళా పోలీస్ అధికారి, కాస్త మోతాదు మించి కాఠిన్యం వహించిన దానికి, 'ఒసేయ్ రాములమ్మ' సినిమాలో హీరోయిన్ దుర్మార్గుల దర్పం అణచడానికి చేసిన చర్యలకి మధ్య నున్న తేడా తెల్సుకోవాలి. సమస్య వచ్చినప్పుడు ఆడది ఏడవడానికే కాదు, అవసరమ యితే, ఎదిరించి సాధించగలదనే నిజాన్ని అప్పడే తెల్సుకోగలుగుతాం. సినిమాల్లో, స్త్రీజాతిని కించప రుస్తున్నారన్నది కొంతవరకు నిజం. ఆలాగే, చాలా సినిమాల్లో స్త్రీజాతికి ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని కలి గించే విధంగా చిత్రీకరిస్తున్నరనేది యింకాయింకా నిజం.

—సి.హెచ్. పుష్పలత

# జోక్స్ ఎం.వి. వెంకటేశ్వర్లు



◐ "మీరు చెప్పే పొదుపు అనే మాట శుద్ధ మోసమని తేలిపోయిందివాళ!"

"ఏమైందేమిటి?"

"ఇంకేం కావాలి. ఆ సూపర్ బజార్‌లో 'వెల సామాను కొందామని వెళ్ళి ఈసారి పొదుపు బాగా చెయ్యా లని అక్కడున్న సరుకులలో పొదుపు చెయ్యండి అన్న వాటివే కొన్నా. కానీ ఈసారి బిల్లు మనకి ప్రతిసారి అయ్యే దానికన్నా రెండింతలయ్యింది. ఇంక పొదుపు మోసం కాక మరేమిటి?" కోపంగా అంది కమల.



◐ "అమ్మా! ఇవాళ స్వీట్స్ తయారు చెయ్యి!"

"ఎందుకురా?"

"మా టీచర్ ఇవాళ ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇస్తానంది. దానిని చూసి నాన్నగారు మండకుండా..."

◐ "ఏరా వంద రూపాయలు పోయాయి. నువ్వ తీసావా?" కొడుకుని అడిగాడు తండ్రి.

"నాకలాంటి బుద్ధులు లేవు. నేనెప్పుడు చిల్లర పైనలే తీస్తా. అమ్మనడిగి చూడు!" అన్నాడు కొడుకు.

◐ "మీ ఇంట్లో మంచి బూతులు వినిపిస్తున్నాయేమిటండి?" అడిగాడు వంశీ.

"అవి బూతులు కావండి. మా ఇద్దరబ్బాయిలు నిన్న ఏదో సినిమా చూసొచ్చి ఆ డైలాగ్స్‌ని మాట్లాడు కుంటున్నారంతే..." చెప్పాడు సురేష్.



◐ "అదేమిటమ్మ మొన్నటిదాక 'పప్పా' అనేదానివి. నిన్నటి మంచి 'డాడీ' అంటున్నావేం?" అడిగాడు తండ్రి.

"పప్పా' అంటే లిఫ్‌స్టిక్ పోతున్నది 'డాడీ'! జవాబిచ్చింది కూతురు.

◐ "ఎప్పుడు చూసినా 'నాది', 'నావి' అంటావే కాని 'మనది', 'మనవి' అనవేం?" కోపంగా అడిగాడు శ్రీని వాస్.

"ఇవాళ మార్కెట్‌కి వెళ్ళి మనం తొడుక్కోవడానికి గాజులు వ్రటండి!" అంది కమల.



◐ "నన్ను ప్రేమిస్తున్నావా డార్లింగ్?" అడిగాడు శ్రీనివాస్.

"ఆ... నా భర్త సాక్షిగా!" అని ప్రియురాలు ప్రమాణం చెయ్యడంతో శ్రీనివాస్ బిక్కచచ్చిపోయాడు.

ఒకసారి కృశ్చేవ్‌ని ఎన్నికలలో నెగ్గేందుకు విజయ రహస్య మేమి టని అడిగారు.

'అ, ఏముంది? నది మీద వంతెన కట్టిస్తానని చెప్పడం. ఆ వంతెన పడ్డాక ఊరు ఎంత బాగుపడు తుందో, ప్రజలు ఎంత సుఖపడతారో, వారికి నమ్మకంగా చెప్పడం,' - అన్నాడు కృశ్చేవ్.

'ఎన్నికలయాక వంతెన కట్టించక పోతే ఊరుకుంటారా?' - అని ఒక తని ప్రశ్న.

'నది లేని చోటు చూసుకు ఆ వాగ్దానం చేయాలి'

—యస్ మాధవరావు

కాకినాడ-3






# Usha Avva, M.D.

## Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

## PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# VIJAYA CORALS

**CORALS/PINK CORALS,JADES,PEARLS**

*AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS*
*TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS*
CORAL ROSES,JADE LEAVES
GRADUATED CULTURED PEARL NECKLACES
*OTHER COSTUME JEWELRY*

**AT DISCOUNT PRICES**

**CALL VIJAYA**
BY APPOINTMENT ONLY
MAIL ORDERS ACCEPTED
**(718) 523-4022**

# CALL INDIA FOR 59¢ / MIN

## ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5
Processing fee = 170 Minutes to India)

**No** Activation Fees
**No** Added Surcharge
**No** Switching Present Carrier
**No** Monthly Fees
**No** Fine Print
**No** Minimum Usage Required

**SEND YOUR CHECK OR MONEY ORDER TO:**

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

Tel: 920-929-8696
Fax: 920-922-7024

Laxman Kailas, President

**DOMESTIC LONG DISTANCE LOW RATE CARDS ALSO AVAILABLE**

# FIRST TELUGU LITERARY SYMPOSIUM OF AMERICA
## ATLANTA, GA
## MAY 23-24, 1998

## CALL FOR ARTICLES IN TELUGU & ENGLISH

The Symposium Committee invites original contributions for presentations at the First Telugu Literary Symposium of America to be held in Atlanta, GA. On May 23-24, 1998.

**Suggestions To Contributors**

* Short Story (original Kadhanika)
* Poem ( Original Kavitha, Geyam...)
* Skit, One act play (Original naatika)
* Essays on literary aspects of Telugu such as analyses of the work of Nannaya, Tikkana, Devulapalli, Sri Sri etc..
* Translations into and from Telugu, Contributions of Telugu to World Literature, Impact of World Literary trends on Telugu Literature.
* Essays on innovative approaches to teach Telugu in North America, Original articles on educational tools available, commercial or non-commercial for learning written and verbal communications in Telugu particularly suitable for second generation youngsters, Analyses on Telugu software, improvements and key board standardization, Telugu language in performing arts such as dance, music and movies.

## FOR YOUR INFORMATION

1. All contributions must be original and unpublished.

2. Independent Editorial Committees will review all the articles submitted for presentation and publication. The Editorial Committees consisting of distinguished people in each literary aspect will be chaired and coordinated by **Dr. Pemmaraju Venugopala Rao** (General Editor, Vanguri Foundation of America, inc.). All contributors will be informed of the status of the submitted articles in a timely manner.

3.. Maximum number of pages is limited to 25 hand written pages and 10 type set pages for each article.

4. **The Proceedings of the Conference** will be published immediately after the conference and will be mailed to all registered participants. Pre-prints of selected contributions will be available at the Conference Venue.

5. Contributors are encouraged to submit articles typeset in POTHANA fonts, PC/MAC version.y. English articles must be on MS Word, New Roman Fonts. Floppy and two hard copies are required for each article submitted.

6. The following information **must be included** along with the article.

Author's Name, Address, Home Phone, Day Time Phone, Fax, E-Mail, Name and other details of the person who will present the article, if different from the author and Audio visual equipment needs (Slide projector, Overhead projector, etc.)

7. **Y .V. Syam Sundar**, Atlanta, is the **Chairperson of the Symposium Committee**. Registration to attend the Conference is necessary for presentation and/or publication of the articles. Please contact **Syam** at (770) 740 9305 or email ssundar@avana.net for more information on registration.

8. ALL articles MUST be received by **JANUARY 15, 1998** at the following address.

| | |
|---|---|
| DR. P.V. Rao | Home Phone: (404) 634-4982 |
| Department of Physics | Work Phone: (404) 727-4297 |
| Emory University | Fax Phone: (404) 727-0873 |
| Atlanta, GA. 30322 | E-Mail: phspvr@physics.emory.edu |

9. For more information, please contact the following:

VANGURI FOUNDATION OF AMERICA, Inc.
P.O. Box 1948
Stafford, TX 77497

Vanguri Chitten Raju
President

Home Phone: (281) 493-9054, Work Phone: (281)-277-0445, Fax: (281) 277-6050, E-mail:pantex@wt.net

# మెఱపులు : అస్పష్టత

వేమూరి వేంకట రామనాథం, Piscataway, N.J.

జీవితంలో నిర్ద్వందమైన స్పష్టత గలదొక్కటే: నిర్యాణం. ( ఏ కొలది మంది చిరంజీవులయిన పురాణ పురుషులకో తప్ప – హనుమంతుడు, అశ్వత్థామ, నారదుడు, మార్కండేయుడు.) అయితే దాని వివరాలన్నీ అస్పష్టములే: ఎప్పుడు? ఎందుకు? ఎవరి సమక్షంలో? ఏ పరిస్థితులతో? (కురు పితామహుడు భీష్మునికి మాత్రం స్వచ్ఛంత మరణ నిర్ణయ–అదృష్టం ఉండేదిట; ఎపుడు, ఎవరిచేత మొదలయిన విషయాలలో.) ఈనాడు కాన్సరు వంటి వ్యాధి గలవారి పట్ల " ఇన్ని రోజులలో–" అని వైద్యుడు సుమారుగా మాత్రమే చెప్పగలరు; మిగత ఎన్నో టర్మినల్ వ్యాధులలో ( ఉదాహరణకు డయాబెటీసు) అది కూడ చెప్పలేరు. పైగా, ఎక్కడ ఎవరి సాన్నిహిత్యంలో, ఏ పరిస్థితులలో నిర్యాణం ప్రాప్తిస్తుందో, చెప్పటం కష్టం. మానవుని జీవితాంతం గుఱించి యింత అతుల్యమైన అస్పష్టతయే (అన్ సర్టెనిటీ) లేకపోతే భీమా కంపెనీలన్నీ పుడుతూనే దివాలా తీస్తాయి; ఏలనంటే భీమాదారులు అతి చాకచక్యంగా పాలసీలు తీసుకుంటారు.

అస్పష్టత – జీవిత ప్రమాణంలోకూడ–దైవదత్తమయిన అదృష్టంగా భావించవలసి ఉంది. అదే మన జీవన క్రమానికి సొగసుకూర్చే ప్రకృతి లక్షణం. కొందఱు నాడిగ్రంథం చూసికాని, పేరొందిన జ్యోతిష్కులను ప్రశ్నించి కాని తమ బ్రదుకు ఎపుడు తెల్లవాఱుతుందో తెలిసికొన ప్రయత్నిస్తారు. ఈ ప్రయత్నంవల్ల , మొత్తం మీద, ప్రయోజనంకన్న అరిష్టమే యెక్కువగా కల్గుతుంది. ఒక సమస్య ఏమంటే: తాము తెప్పించుకొన్న సమాధానం సరియైనది కాకపోవచ్చును. ( అన్ని జ్యోతిషాలు అబద్ధాలు అవుతాయి అని నేను అనటం లేదు.) కాని దానిని బట్టి తమ మనస్సు పరిపరివిధాల ప్రవర్తిస్తుంది, హృదయంలో ఎన్నో అసంతోషకర పరిణామాలు కల్గుతాయి. ఇవన్నీ జయించగల స్థైర్యం కలవాడు అసలు తన అంతిమ దినంకోసం తెలిసికొన ప్రయత్నించనక్కఱలేదు.

ఇంతకన్న ముఖ్యమయిన విషయం గమనించుదాం. నిజంగా స్పష్టమైన సంఘటన అయినప్పటికి, ఎప్పుడు, ఎలా, ఎక్కడ, వంటి ప్రశ్నలను గుఱించి తెలియని పరిస్థితిలోనే మానవజీవితం సకుతూహలంగా సాగుతుంది. " ముందు ఏమో, ఏవేళకు ఏమో " అన్న అస్పష్టతలు ఉన్నప్పుడే, మానవుని జీవిత ప్రయత్నాలు, పథకాలు, మమతలు, అన్నీ ఉత్సాహవంతంగా ఉంటాయి. ముందున్న ఫలితం లేక సంఘటన అస్పష్టం అయినప్పుడే ముందుకు సాగేతీరు మనోహరంగా ఉంటుంది. లాటరీ యెవరికి వస్తుందో ముందరే తెలుస్తే, మిగత వారెవరు వేస్తారు లాటరీ? ఆ గెలిచేవానికి ఎంత వస్తుంది, ఒక్క డాలరేమో. జీవిత రథానికి ఉత్సాహం ఇనుమడించే కదను గుఱ్ఱము వంటిది అస్పష్టత.

అన్నింటిని మించిన శాశ్వత– అస్పష్టత ఒకటి ఉన్నది; అది దేవుని గుఱించి. దేవుడు అనగా ఏమి, దేవుడేరూపంలో ఉన్నాడు, మనం భావించే అందఱు దేవతలు నిజంగా ఉన్నారా, అసలు దేవునికి రూపం ఉన్నదా, అరూపం అన్న విశేషణం జగద్విదితమైనా ఎందుకు రూపం ఆపాదిస్తున్నాము, దేవునికి మనకు గల సంబంధం ఏమిటి, ఇవన్నీ అస్పష్ట విషయాలే. ఏ శంకరాచార్యుడో, బుద్ధ భగవానుడో వీటికి సమాధానం " స్పష్టం" గా కన్గొని ఉండవచ్చును; కాని వారు నుడివిన పరిష్కారాలు మనకు ' పరిశోధించ నక్కఱ లేనివి' గా ఉన్నాయా? లేదు; ఎందుకంటే తిరిగి ప్రతివ్యక్తి తన జ్ఞాన–అనుభవాలను బట్టి ఈ ప్రశ్నలన్నింటికి పరిష్కారం స్వయంగా సంపాదించవలసిందే. ఈ పరిశోధనగాని, యీ జ్ఞానార్జనగాని, అంతకు మించి జ్ఞానం అనుభవంలో పెట్టగల శక్తిగాని, ఎందఱకు ఉంటుంది? అలా శక్తిని సంపాదించగల వ్యక్తులు కూడ ఇతమిత్థమని చెప్పగలరా, " చెప్పిరిబో," యితరులకు తిరిగి ఒనమాలనుండి మొదలేగదా!

ఒక చిన్ని ఉదాహరణ. ( ఇది నాకర్థం కాని సందియం కూడ.) భగవంతుడొక్కడే అని, అసలు భగవంతునికి రూపం, రంగు, గుణం ఏమీ లేవని జ్ఞానం సంపాదించిన ప్రవక్తలు కూడ తిరిగి ఏదోవిధంగా వివిధ దేవతలను, విగ్రహాలను – ఒక్కటే కాదు – ప్రజలకు భగవదిచ్ఛ కలిగించటానికే కాదు, తమ ఆంతరంగిక సంతుష్టి కోసం కూడ కొలుస్తూ ఉంటారు. ఇది సమంజసమో కాదో నాకు తెలియదు, బహుశః వారిలో కూడ ఎక్కువమందికి సమాధానం నిశ్చయంగా తెలియదు. అయితే ఒక మూల సత్యం ఉన్నది, భగవంతుని గూర్చిన ప్రశ్నావళికి దరిదాపు నూరుశాతం అస్పష్టతాభూయిష్టమైన సమాధానాలే తటస్థిస్తాయి. ఎంత విజ్ఞానవంతులయినా, ఈ విషయంలో వారిది అస్పష్టరీతిగా మనకు అనిపిస్తుంది.

ఒక విధంగా వ్యాఖ్యానించవలెనంటే, ఈ అస్పష్టత యే మానవుడిని నిరంతరం దేవుని గూర్చిన జిజ్ఞాసలో ముంచుతుంది. ఎంతకు గోచరించని యీ దివ్యత అసలు యేమా అన్న తపన మనలో కలుగుతుంది. ఇది శాశ్వత తపన, ఒక తరంవారు మఱొక తరానికి నిస్సందేహంగా అందించేది.

ఈ అస్పష్టతకు ఎన్నో ఉదాహరణలు ఈయవచ్చును. ఒక్కటి సూచిస్తాను. నామిత్రుడొకడు తిరుపతినుంచి వచ్చి ఒక లడ్డూ ఇచ్చాడు, వేంకటేశ్వర స్వామి ప్రసాదమని. కొంతసేపు అయిన పిదప ' చూడండి, బెంగుళూరులో ఆంజనేయస్వామి దేవాలయమొకటి ఉన్నది, ఆయన చాల శక్తిమంతుడయిన దేవుడు, చాలా అనుకోండి. ఇదిగో అక్కడి ప్రసాదం' అంటూ పటికి బెల్లం ముక్కలు ఇచ్చాడు. ఆ ప్రసాదాల రుచి అలా ఉంచి, మన ప్రకృత తాత్పర్యమేమంటే, ఏదేవుడి ప్రసాదం ఎంత శక్తిమంతమో మనకు తెలియదు. రెండు కనులనద్దుకొని తింటాము. ఈ విధమైన అస్పష్టతలో ప్రతి వ్యక్తి భగవంతునితో తన సంబంధాలను చీకటి త్రోవలలో నడుస్తున్నట్లు పరిశోధిస్తాడు.

ఈ ఆధ్యాత్మిక స్థాయి వదిలే ముందు మఱొక కుతూహలయోగ్యమైన అంశం గమనించుదాం. సకలం అస్పష్టమయినప్పుడు, మన వెనుకటి కర్మరీత్యా మనముందు గతి నిశ్చితమయినప్పుడు, మనం పురుషప్రయత్నం చేయవలసిన పని యేమున్నది? ఈ ప్రశ్న మానవులను–కనీసం హిందువులను–శతాబ్దాలుగా పీడిస్తున్నది. దీనికి నేను గ్రహించగలిగిన పరిష్కారం ఏమంటే, కర్మానుసారంగా సంభవించే తీరుపైన మానవ ప్రయత్నం ఏ కొంతగానైనా ప్రభావం చూపించగలదు, అని. అస్పష్టతకు ఈ విశ్లేషణకు గల సంబంధమేమంటే, అస్పష్టమైన కర్మఫల సంపాదనలో కొంత స్పష్టతకోసం మనం ప్రతినిముసం ప్రయత్నిస్తూనే ఉంటాము. ఇది సహజం. పైన చెప్పినట్లు మన జీవితరథం ఈ విధంగా ఉత్సాహవంతంగా ముందుకు దొర్లుకుపోతుంది.

అస్పష్టతను గుఱించి లౌకిక నేపథ్యంలో కొంత వివరణకు పూనుకుందాం. వ్యాపారరంగంలో ప్రతి యజమానికి తెలుసు, "ముందు అస్పష్టత

ఉన్నది, అది సరిగా అర్థంకాదు, అయినాదానికి అనుగుణమైనరీతిని సాహసం (రిస్క్) అని. అస్పష్టత అని గోళ్ళు కొఱుక్కుంటూ కూర్చుండరాదు గదా. ఏ శాఖలో ఎంత పెట్టుబడి ఎప్పుడు ఎక్కడ పెట్టవలెనన్న ప్రశ్నలన్నీ సాహసంతో కూడినవి. ఎవరి నైపుణ్యం బట్టి, వారి అస్పష్టతా-అవగాహనతో, ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పుకుని కార్యశూరులవుతారు. అస్పష్టత లేని ప్రపంచంలో ఈ గుణాలకు ఆవశ్యకత లేదు. అది ఉన్నది కనుకనే కొందఱి ప్రవర్తన మఱి కొందఱి వైఖరికన్న భిన్నంగా ఉండటం, కొందఱికి ప్రయోజనం బహుళంగా కల్గటం, కొందఱు "దివాళా" తీయటం గమనిస్తున్నాము.

అయితే ఈ అస్పష్టత అన్నది అన్ని రంగాలలోను, అన్ని కాలాలలోను సమాన గంభీరతతో ఉండదు. ఉదాహరణకు, విద్యుచ్ఛక్తి గిరాకిలో అస్పష్టత అంతగా ఉండదు. అలాగే, నీటి సరఫరాలో. కాని దుస్తుల అమ్మకంలోను, టి.వి. ఉత్పాదనలోను, సినిమాలు తీయటంలోను అస్పష్టత వివిధంగాను, విరివిగాను ఉంటుంది. దీనికి ముఖ్యంగా రెండు కారణాలు. ఒకటి, వస్తువు తీరునుబట్టి గిరాకీలో కొంత స్థిరత్వం ఉంటుంది కొన్ని రంగాలలో, కొన్నింటిలో అది ఉండదు. స్త్రీల ఫాషన్ దుస్తులు ఈ రెండవ తరగతికి అతుల్యమైన ఉదాహరణ. రెండు, ఉత్పాదకుల మధ్య ( లేక విక్రయదారుల మధ్య) చెలరేగే పోటీని బట్టి కొందఱికి బహుళంగాను, కొందఱికి అల్పంగాను అమ్మకము, లాభం అందుతాయి. తన వస్తువు గిరాకీని పెంపొందించ గల చాతుర్యం మిక్కుటంగా ఉంటే, తననెదుర్కొనే అస్పష్టతను ఎదుర్కొన వీలవుతుంది. ఇదొక మార్గం. విపణిలో తనకు గల పోటీకి అంకుశం వేయగల్గితే, తన లాభ-అస్పష్టత తగ్గుతుంది; ఇది మఱొక మార్గం.

ఈ రెండు మార్గాలు పార్శ్రామికులు, విక్రయదారులు ఏ ప్రొద్దు అవలంబిస్తూనే ఉన్నారు. కమ్మర్షియల్సుతో మ్రోగే టి.వి.లో కాని, వార్తలకన్న ఎక్కువగా ప్రకటనలు నిండిన పత్రికలు గాని తిలకిస్తే, కనీసం మొదటి మార్గం ఉత్పాదకులు ఎలా, ఎంత ఘాటుగా అవలంబిస్తున్నారో తెలుస్తుంది. ఇక రెండవ మార్గం: పోటీ చేసేవారిని దిగమ్రింగటం, మఱొక విధంగా చెప్పవలెనంటే మిగత ఉత్పాదకులతో, విక్రయదారులతో కలయిక ఏర్పఱచుకొనటం. (దీనికెన్నో బహిరంగ విధానాలు, డొంక తిరుగుడుతంత్రాలు ఉన్నాయి.) ఈ విధంగా విపణిలోని అస్పష్టతకు గల ఒక ముఖ్యకారణం - పోటీ - కొంతగానైనా తగ్గించుకోవచ్చును. ఇదియెంత వఱకు సమంజసం, ప్రభుత్వ విధానాల క్రింద ఇది యెంతవఱకు సాధ్యం, అన్న ఆర్థికప్రశ్నలు నిశితంగా చెలరేగుతాయి. ఇది అలాంటి విశ్లేషణ కోసం వ్రాసే వ్యాసం కాదు; కాబట్టి, యీ సంగతి విస్మరించరాదు, అని మాత్రం ఇక్కడ నివేదిస్తున్నాను.

కొన్ని అస్పష్టతలు నిజానికి మనం అనుకున్న-లేక భయపడిన-విధంగా తటస్థం కాకపోవచ్చును. ఉదాహరణకు, ఇల్లు అగ్ని ప్రమాదానికి లోనవుతుందా, అన్న ప్రశ్నకు స్థిరమైన సమాధానంలేదు. అది జరగని లక్షలాది గృహాలు మనం చూస్తూనే ఉన్నాం. అయితే, మన యింటికి ఏవేళ ఏమి అవుతుంది అన్న అస్పష్టత మనను బాధిస్తూ ఉంటుంది. దీనిని దొలగించటానికి- కాదు ( పై పేరాలోని ఉదాహరణలలో వలె) ఇది సంభవిస్తే మన కర్మం ఏమి అన్న ఆందోళనతో నష్ట పరిహార విధానాలను వీలయినంత వరకు ఆచరణలో పెడతాము. భీమా ఒక ప్రధానమార్గం. ఈ మధ్య అమెరికాలో డకోటా మొదలయిన ప్రాంతాలలో దారుణంగా తటస్థించిన వఱదలలో ఎన్నో యిళ్ళు కొట్టుకు పోయినాయి. ( బంగళాదేశ్ లో ఇదొక సాధారణ ప్రమాదమే.) ఆ ప్రబలనష్టం భీమా లేని వారు స్వయంగా భరించవలసి ఉంటుంది. దొంగలు ఇళ్ళను ఖాళీ చేస్తే కూడ భీమా పద్ధతిని కొంత పరిహారం చిక్కుతుంది, ధనరూపేణ, వస్తురూపేణ కాకపోయినా. ఈ అనర్థం కలుగుతుందో, ఎన్నడో, ఎంతగానో, అంతా అస్పష్టం.

శరీర సంబంధమైన కొన్ని అస్పష్టతలను ఏ కొలదిగానైనా స్వంత ప్రయత్నంతో అరికట్టవచ్చును. వంశపారంపర్యా వస్తున్నవనుకొన్న కొన్ని వ్యాధులను తొలినుంచి పసికట్టి, తగు నిరోధక-ఉపాయాలను అనుచరిస్తే, తనకు ఆ వ్యాధి సంక్రమించే అస్పష్టతను కొంతవఱకు - చాలవఱకు - తొలగించవచ్చును. ఉదాహరణలు పెంచనుగాని, మఱొక్కటి: ఏవేళ గుండెజబ్బు హఠాత్తుగా కలుగుతుందో యేమో అన్న అస్పష్టతను సాధ్యమయినంత వఱకు అదుపులో పెట్టవచ్చునంటారు - వ్యాయామం వల్ల, తిండిలో అదుపువల్ల, మమతావేశాల నియంత్రణ వల్ల, ధూమపానం మొదలైనవి విసర్జించటం వల్ల. ఇవన్నీ పాటిస్తే గుండె జబ్బు రాదా అంటే, సమాధానం, తుదిని, అస్పష్టమే.

అస్పష్టత అన్న భావానికి పట్టం కట్టినవారిలో పురాణ పురుషుడు ధర్మరాజు శ్రేష్ఠుడు. అస్పష్టత ఎంత దారుణమైనదో చూపటమే కాక, అది మనవైపే మొగ్గుతుందిలే అన్న ఆశ మానవునిలో ఎంత గాఢంగా, వ్యర్థంగా పాతుకుపోయి ఉన్నదో, అది కూడ అతి ప్రతిభావంతంగా తెలియచేస్తాడు ఆ మహానుభావుడు............ ✿✿✿

---

# విష్ణుమూర్తి స్వగతం

నాకొక రూపమున్నదట
నాకొక నామమున్నదట
నేనొక రాతి బొమ్మనట
నాచేతుల శక్త్యాయుధములు
నా వక్షస్థలమున పుట్టుమచ్చలు
నా కంఠమున పూలమాలలు
నా నుదుటను తిరుచూర్ణం
నా శిరసున స్వర్ణ కిరీటం
నాకు తొడిగిన పీతాంబరములు
కౌస్తుభ మణిమయ రత్న ఖచిత
భూషణాలంకార సంపదలు
నా కిచ్చిన ఈ వికృత రూపం
సర్వస్వానికిదే ప్రకృతట
నాకిచ్చిన భిక్ష
మనీషు లిచ్చిన శిక్ష
ప్రతిమానవునికే కాదు
ప్రతి పెంపుడు ప్రాణికి
ముద్దు పేరు ఒకటేకాని
నామసహస్రం నాదురదృష్టం

ఎవరెందుకు ఎచ్చట నన్ను తలచిరో
తెలియక తికమక పడే నా చరమావస్థ
ప్రపంచానికి ప్రథమావస్థట
నా మనసును కలవర పరచే కలలు
సృష్టికి స్పష్టమైన లీలలట
క్షీరసాగర శ్వేత తరంగ ఫేనంపై
అనంత శేషాకార భయానక నౌకపై
శోషకొట్టి శక్తిలేక పడివున్న నా అవస్థ
లోకానికి రక్షట విశ్వానికి వెలుగట
నాచుట్టూ నన్నావరించి అదిమి పట్టిన
ఆదిశక్తి మూర్తీభావం నా అర్థాంగిట
నా చెవులకు మరొకటి వినబడకుండా
తుంబుర నారదాది ముని వీణల మ్రోతలు
నన్నొంటరిగ జేసి మూల బడేసి
నన్నొక అజ్ఞానంలో బంధించాయి
నాకు తెలియని వెన్నో జరిగిపోతున్నాయి
ఈ దైవత్వం నాకొద్దు
నాకెప్పుడు నరావతారం?

--పెమ్మరాజు వేణుగోపాలరావు
**Atlanta, GA**

---

ఇది నా స్వంతం కాదు - వెనకెప్పుడో ఒక పత్రికలో చదివాను. అమెరికా కాలిఫోర్నియా రాష్ట్రంలో పుచ్చకాయల (వాటర్‌మెలన్) తోటలు పుష్కలంగా వున్నాయి. హైవేలో డ్రయివ్ వేసుకుంటూ వెళ్తున్న దంపతులకి ఒక బోర్డు కనిపించింది: 'ఇక్కడ పుచ్చకాయలు వుచితం - మీరు తినగలిగినన్ని తినవచ్చు.'

ఆ దంపతులు కారు ఆపి, లోనికి వెళ్లి, ఈ ప్రకటనలోని కిటుకేమిటి? - అని అడిగారు.

'మీరు తింటూ ఆ గింజలన్నీ ఈ బకెట్లో పడేయాలి. ఒక ప్రసిద్ధ కంపెనీకి ఈ గింజలతో, అంటే, ఈ విత్తనాలతో అవసరం వుంది' అని ఆ వ్యాపార రహస్యం విరువవ్వుతో తెలిపాడు అక్కడున్న వ్యక్తి.

—వి కృష్ణవేణి
నెల్లూరు-3

# IV. Geminates

V. Vemuri

## 1. Double Consonants

Out of the 34 consonants listed in Chapter III, only 34 - 2 = 32 can really have independent sounds. Theoretically each consonant can be made to combine with every consonant making it possible to create 32x32 = 1024 geminates or two-consonant combinations. Stated differently, the consonant క can combine with 32 other consonants to yield 32 symbols.

Notice the orthography of these double consonants; they are placed one below the other. In this top-down positioning, the bottom consonant, called the half-character, or intra-syllabic form, sometimes changes its shape. That is, an entirely new symbol is used to depict the half-character. (This is analogous to the way the vowels change their shape in the intra-syllabic context.)

For instance, the following equations are valid, where the intra-syllabic forms either appear below the main character or just to the right and below.

క + క = క్క

గ + గ = గ్గ

చ + చ = చ్చ

It is best to first learn the shapes of these intra-syllabic forms. The table below summarizes the orthography when the same consonant occurs in the "top" and "bottom" positions. Only the unaspirated consonants are shown for illustrative purposes. A similar rule applies to aspirated consonants as well.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| క్క | గ్గ | చ్చ | జ్జ | ట్ట | డ్డ | ణ్ణ |
| kka | gga | cca | jja | ττa | δδa | ññа |
| త్త | న్న | ప్ప | బ్బ | మ్మ | య్య | ర్ర |
| tta | nna | ppa | bba | mma | yya | rra |
| ల్ల | వ్వ | శ్శ | స్స | | | |
| lla | vva | s's'a | ssa | | | |

Notice that the rule of transforming the shape of the syllabic form to the intra-syllabic form is not uniform. The consonants that assume a different shape as half-characters are క, త, న, మ, య, ర, ల, and వ. For the others, the "head-band" is simply removed.

Now some of the more useful double consonants, especially those obtained by combining క with some of the other consonants are listed below.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| క్క | క్ఖ | క్చ | క్ట | క్త | క్న | క్ప |
| kka | kkha | kca | kτa | kta | kna | kpa |
| క్మ | క్య | క్ర | క్ల | క్వ | క్ష | క్స |
| kma | kya | kra | kla | kva | ksha | ksa |

In the author's opinion, the other combinations seldom occur.

## 2. Multi-Consonant Combinations

Combinations of more than two consonants do occur, particularly in Sanskrit words. Words such as విష్కృతి are sometimes rewritten as విష్‌కృతి. This may appear odd at first, but this is more a norm than an exception in other Indian languages. Indeed, Telugu is an exception. For instance, the Telugu word అమ్మ transliterated into Tamil looks like, in equivalent Telugu, అమ్‌మ. That is, in Tamil - perhaps to achieve a linear presentation for left-to-right writing convenience - the pure consonant form is placed immediately before the CV form rather than to create a new intra-syllabic form for the consonants. An identical statement holds good for Hindi also. This scheme has an adavantage; it is much easier to decide on the position of the word విష్‌కృతి in an alphabetical order than that of విష్కృతి.

## 3. Vocabulary Session

The following words are formed with a CV-CCV-x formation, where the CC in the second position stand for two repeating consonants, one appearing in the CV format and the other in the intrasyllabic format. Read them loud.

| | | |
|---|---|---|
| అమ్మ | a-mma | mother |
| అన్న | a-nna | brother |
| అన్నయ్య | a-nna-yya | brother |
| అక్క | a-kka | sister |
| అక్కయ్య | a-kka-yya | sister |
| అత్త | a-tta | aunt |
| అత్తయ్య | a-tta-yya | aunt |
| అవ్వ | a-vva | grandma |
| అయ్య | a-yya | father |
| నాన్న | na-nna | father |
| కన్ను | ka-nnu | eye |
| పన్ను | pa-nnu | tooth |

| | | |
|---|---|---|
| ఎక్కడ? | e-kka-δa | where? |
| ఎప్పుడు? | e-ppu-δu | when? |
| అన్ని | a-nni | all |
| కొన్ని | ko-nni | some |

## 4. Exercise

1. Say the following words aloud and ask an associate to help correct the pronunciation.

| | | |
|---|---|---|
| కన్నం | ka-nnam | hole, aperture |
| వెన్న | ve-nna | butter |
| పెన్ను | pe-nnu | pen |
| ఇక్కడ | i-kka-δa | here |
| అక్కడ | a-kka-δa | there |
| ఎక్కడ | e-kka-δa | where |
| ఎప్పుడు | e-ppu-δu | when |

2. Say the following words aloud and ask an associate to help correct the pronunciation.

అక్క, elder sister; పిక్క, nut
నక్క, fox; కుక్క dog
అత్త, father's sister; చెత్త, rubbish
ఇల్లు, house, home; కల్లు, native liquor
పిల్లి, cat; బల్లి, lizard
నల్లి, bed bug; చెల్లి, younger sister
తల్లి, mother; తండ్రి, father
ముక్కు nose తొయ్యి, push
ఇయ్యి, give నుయ్యి, well
చెయ్యి, (1) hand, (2) do
నెయ్యి, ghee, clarified butter
నా కారు ఎక్కడ? Where is my car?
ఈమె నా అక్క. She is my sister

3. Write the following on a ruled paper.

చల్ల, బల్ల, పిల్ల, బల్లి, నల్లి, తల్లి
అల్లం, పల్లం, గొళ్ళెం
పల్లె, బల్లెం, చెల్లెలు, పల్లేరు
ఎద్దు, గద్ద, సుద్ద, అద్దం
ఇద్దరు, ముగ్గురు
అవ్వ, బువ్వ, కొవ్వు

# అవర్ణనీయ

ఎలా వర్ణించను నిన్ను?
ఏమని వర్ణించను నిన్ను?
ఎంటీ పండని దోరరేగుపండులోని మాధుర్యాన్ని!
అర్ధనిమీలిత నేత్రాల వెనుక దాగిన భావసౌందర్యాన్ని!
విరిసీ విరియని సన్నజాజి విరిరేకుల్లోంచి
ప్రసరించిన పరిమళ వీచికను
శరత్పూర్ణిమా గగనసీమలో
అస్పష్టంగా మెరిసే తారకను –
ఎలా వర్ణించను నిన్ను? ఏమని వర్ణించను నిన్ను?

దిగంతాలకవతల శతకోటి గంధర్వులు
అనంతకోటి వాయులీనాలు నొక్కుమ్మడి మ్రోయింపగా
బయల్వెడలిన శబ్దతరంగాల నురుగులు
ఈ లోకంలో లీలగా గోచరిస్తున్న తరుణంలో
లక్ష చంద్రకాంత శిలా కన్యకలు తపనలో తప్తమై
కరగి మరగి ప్రవహింపగా
ఆ లహరికలను మృదువుగా కరాలతో
ఆదరించి కెరలించి చంద్రికలు ముద్దిడుకొంటున్న సమయంలో

మంద్ర మంద్రంగా వీచే ఉదయపవనాలు
ఆమె ముంగురులను సవరింపగా
అరమోడ్పు అక్షులతో అరవిచ్చిన కౌగిలిలో
బరువైన స్మృతులు జారిపోతున్నవేళలో

స్వప్నాన్ని, అనుభూతిని, మాధురిని
ఏమని వర్ణింపగలను?
మూగవోయిన కంఠంతో అమరగాయకుడు కొట్టుకుంటున్నట్లు
భావసుందరిని ఆవిష్కరించేందుకు
శబ్దవ్యసనాలు దొరకని రేవి తపిస్తున్నట్లు
విదురించే జీవశిలను సుందరిగా మలిచేందుకు
ఉలి దొరకని శిల్పివేదన ననుభవిస్తున్నట్లు
మదిలో మెదిలిన దివ్యరూపాన్ని చిత్రించేందుకు
కుంచె దొరకని చిత్రకారుడు తపిస్తున్నట్లు
నాలోపల లోలోపల ఏదో పరివేదన
నిన్ను వర్ణించలేని ఆవేదన

ఏకాంతసీమలో నిశ్శబ్దంలో స్నానంచేసివచ్చిన
అప్సర అనిమిషయై మాట్లాడుతున్నప్పుడు
జనించే మధురభావనాలతకు
ఈహా సుమాళి అంకురరించాలని కోరుకున్నప్పుడు

అర్ధరాత్రి ఎత్తైనకొండపై ఒక బండపై
వెల్లికిలా పడుకుని వెన్నెలపాలను త్రాగుతూ
నిద్రలో అర్ధజీవితాన్ని వ్యర్థంగా వ్యయపరచిన
మానవాళిని చూచి నేను నవ్వుకున్నప్పుడు
నిన్ను వర్ణించాలనుకుంటాను – కాని వర్ణించలేను
అయినా నన్ను వీడదు నిన్ను వర్ణించాలన్నకోరిక
అదే నాకు కాంతి – అదే నాకు శాంతి.

– ముదిగొండ శివప్రసాద్
**Hyderabad, AP**

## I AM AN AMERICAN IN INDIA/ I AM AN INDIAN IN AMERICA

*Once I was an American in India!*
*Now I am an Indian in America!*

*Pahle mai Hindusthan me american tha!*
*Ab mai America me Hindu hoo!*

When in my younger days back home
Blue Jeans I wore from dawn to dusk
No matter how hot or how humid.
Now I am in the USA
Heck with fashion and style I tell myself
And wear clothes to suite the weather of the day||Once||Pahle||

When in my younger days back home
Hamburgers and hot dogs I ate
Even though they tasted dull and blah
Now I am in the USA
Dal Chawal Tandoori Naans
Idli Sambar and Masala Doasa
Are my favorite foods
Miles I drive to find them
And eat to my heart's content

When in my younger days back home
English films I saw at least once a week
Local ones are stupid and absurd I preached
Now I am in USA
Indian films ae the only ones I care to see
On my home VCR
Jurasic Park and Star Wars II are the ones
I now consider studpid and absurd. ||Once|||| Pahle||
When in my younger days back home
Pop Rock and Country Westerns
Were my favorite CDs
Now I am in USA
Filmee Gaana and Classical Sangeet
Are my choices when on the road ||Once|||| Pahle||
When in my younger days back home
Foreign liquor and wine I drank in plenty
And you never saw me without a cigarette in hand
Now I am in USA
I oined the bandwagon of the land
Smoking and drinking are sure ways
To ruin your health and wealth I declare ||Once|||| Pahle||

When in my younger days back home
Arranged marriages are outdated I argue
To disagree with my father was my sport
Now I am in USA
I can't trust anyone I meet
I beg my parents back home to find me a bride||Once|||| Pahle||

When in my younger days back home
Religion was more superstition I said
Worship is a thing of the past I declared
Now I am in the USA
I go to Hindu temple every saturday
The Vedas hold the Ultimate Truth
I tell my American Friends ||Once|||| Pahle||

**by Gopal Rao**
Baltimore, MD

***(Presented by Dr. P.S. Rao in July 97 Sahiti Samooham)***

## ఆంధ్రా – అమెరికా

ఆంధ్రాలో అమెరికన్ని నేను ఆ నాడు
అమెరికాలో ఆంధ్రుణ్ణి నేను ఈ నాడు
ఆనాడక్కడ
ఎండా చలిలేకున్నా ఏ ఋతువైనా
ఉదయం నుండి చీకటివరకు
బ్లూజీన్స్ వాడుక హాబీనాకు
ఈ నాడిక్కడ
ఫ్యాషన్ అన్నా పద్ధతి అన్నా పరమ చిరాకు
సరిపడ దుస్తులె వాడుక నాకు || ఆంధ్రాలో||
ఆనాడక్కడ
రుచిలేకున్నా తినలేకున్నా
హాంబర్గర్లు, హాటుడాగులే నా భోజనం
ఈనాడిక్కడ
అన్నం, పప్పు, కూర, చారు నా కభిమానం
ఇడ్లి దోసె సాంబారే నా అల్పాహారం
నోరూరించే ఈ రుచికోసం
పయనిస్తా ఎన్నో మైళ్ళు దినం దినం ||ఆంధ్రాలో||
ఆనాడక్కడ
ఆంగ్ల సినిమాలంటే భలే మోజు
వెళ్ళేది కనీసం వారంలో ఒకరోజు
తెలుగు సినిమాలంటే పాతబూజు
ఈ నాడిక్కడ
భారతీయ సినిమాలు చూడడం రివాజు
ఇంగ్లీష్ సినిమాలు అంతా గలీజు ||ఆంధ్రాలో||
ఆనాడక్కడ
నా గదిలో పాప్, జాజ్, రాక్‌ల గంతులు
నా చెవులనిండా సీడిలో మోతలు
ఈ నాడిక్కడ
భారతీయ గాత్రాల సినిమా గీతాలు
నా హృది తడిపే జలపాతాలు
నాలో పయనిస్తూ, మది మరిపించే నేస్తాలు ||ఆంధ్రాలో||
ఆనాడక్కడ
నాకిష్టం ఫారిన్ విస్కీ, వైను బీరులు
నా వేళ్ళ సందుల్లో సిగరెట్టు హొయలు
ఈనాడిక్కడ
వద్దంటా ధూమపానం, మత్తుపానీయాలు
తప్పదంటా ఇవి హరించు ధనప్రాణాలు ||ఆంధ్రాలో||
ఆనాడక్కడ
పెద్దలు కలిపే పెళ్ళిసంబంధాలు
నా దృష్టిలో కాలం చెల్లిన చాదస్తాలు
నాకు మా నాన్నకు ఈ విషయంలో కుస్తీలు
ఈ నాడిక్కడ
చూసా ప్రేమవివాహాలు, అటుపై వివాదాలు
చివరకు మిగిలేది ఇద్దరకూ విడాకులు
అందుకే పెద్దలు కలిపే సంబంధాలు
నేనంటా కలకాలం అందించు ఆనందాలు ||ఆంధ్రాలో||
ఆనాడక్కడ
నా మాట మతమంటే మతిలేని ఆచారం
మ్రొక్కులు, దర్శనాలు పాతకాలపు వికారం
ఈ నాడిక్కడ
వెళుతుంటా గుడికి ప్రతి శనివారం
వేదాలు పురాణాలు మన సంస్కృతికి అలంకారం
ఇవి చూపించు మనకు సుగమ మార్గం
ఇదే నే చెబుతుంటా వీళ్ళకు దినం దినం ||ఆంధ్రాలో||

మూలం: గోపాల్రావు
అనుసరణ: యు. అనంత సుధాకర్, **Holmdel, NJ**

# హైదరాబాదు లేఖ

ఉత్తరప్రదేశ్‌లోని రాజకీయ సంక్షోభం వల్ల ప్రధాని గుజ్రాల్, ఆయన మంత్రివర్గం అపఖ్యాతి పాలు కావడంతోబాటు రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ అశేష ప్రజానీకంచేత జేజేలు అందుకున్నారు. ఆయన చరిత్ర సృష్టించారు. కేంద్రంలో ప్రభుత్వం అస్థిరమవుతున్నది.

పూర్తి స్వదేశీనిర్మాణ సామర్థ్యంతో ఇటీవల మనవాళ్ళు అంతరీక్షంలోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టి అంతర్జాతీయ స్థాయిని చేరుకున్నారు. బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ భారత పర్యటన చేసివెళ్ళారు.

"మీసాల" అన్నమయ్య చిత్రం వివాదాస్పదమైంది - అన్నమయ్య పొట్టివాడు. పొడుగు జుత్తూ, మీసాలు లేవు. సంప్రదాయ స్మార్తుడు. కాని సినిమాలో ఆయన వీధిలో రౌడి పోరాటాలలో పాల్గొంటాడు. సన్ ఫ్లవర్ తోటలలో (ఆనాడు పొత్తపినాడులో అలాంటి తోటలు లేవే!) గెంతుతాడు. ఐతే ఈ చిత్రం ఆర్థికంగా విజయం పొందింది!!

కేంద్రంలో వాజ్‌పాయి ప్రధానమంత్రి అయిన తర్వాతనే అయోధ్యలో రాముని మందిరం కట్టడం సాధ్యమవుతుంది అని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి కల్యాణ్ సింగ్ ప్రకటించారు. చాలా అందంగా ఫిల్మ్ సిటీ నిర్మించిల కొద్దిరోజులకే రామోజీరావు గారు వివాదంలో చిక్కుకున్నారు. ఫిలిం నిర్మాతల మండలి ఆయన స్టూడియోను, ఈ.టి.విని బహిష్కరించాయి-ఫలితంగా జెమినీ టి.వి. క్రమంగా బలం పుంజుకుంటున్నది. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసు పార్టీలో జరిగిన తిరుగుబాటువల్ల ఆ పాటీ అస్తిత్వం ప్రశ్నార్థకంగా మారింది. గుజరాత్‌లో మళ్ళీ రాజకీయ సంక్షోభం మొదలైంది.

ప్రభుత్వోద్యోగులకు జీతాలు పెంచారు. దానితోబాటు పెట్రోలుధరలు, విమానంచార్జీలు, బస్సుధరలు అన్నీ వరుసగా పెంచారు. రూపాయి «జురకూ బలహీలమయిపోతున్నది. నూరుకోట్ల ప్రజలుకల ఈ దేశపు ఆర్థిక పరిస్థితిని బాగుచేయగల సమర్థుడు ఒక్కడు మాత్రమే ఉన్నాడు-ఆయన పేరు భగవంతుడు!!

ఇ.సి.ఐ.ఎల్‌కు చెందిన గౌతమీ సాంస్కృతిక సంస్థ పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను స్వతంత్ర భారత స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని జరిపారు. అందులో అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిన సైంటిస్టు ఎ.ఎస్.రావు (వయస్సు 84 సంవత్సరాలు.) సాహిత్యరంగానికి చెందిన ముదిగొండ శివప్రసాద్, సినీ హాస్యరచయిత ఆదివిష్ణులను సన్మానించారు. పుంఖ కథారచయిత వేదగిరి రాంబాబు సాహితీ రజతోత్సవం జరిగింది. సుప్రసిద్ధ కవి, పండితుడు శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ గారికి డెబ్బది సంవత్సరాలు నిండిన సందర్భంగా ఘనంగా సన్మానోత్సవం జరిపారు. సెప్టెంబరు నెలలో పది సినిమాలు విడుదల అయినాయి. దాదాపు అన్నీ ఫ్లాప్ అయినాయి. ఇది తెలుగు చిత్ర పరిశ్రమ దుర్గతి. తోకలేని పిట్ట, నాయనమ్మ, నైస్‌రాజా, ఎన్‌కౌంటర్, రుక్మిణి ఇలా, అన్నీ ఆర్థికంగా దివాలా తీశాయి. కృష్ణారెడ్డి గారి 'ఉగాది' సినిమా ఘోర పరాజయం పొందింది!!

కృష్ణానదిలో బీచుపల్లివద్ద బస్సు నీటిలోపడి 45మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రముఖ కాంగ్రెసునాయకుడు మాజీమంత్రి మండలి వెంకటకృష్ణారావు, ఫార్వర్డ్‌బ్లాకు నాయకుడు చిత్తబోసు కన్నుమూశారు. ప్రముఖరచయిత, జాతీయవాది, ఆర్.ఎస్.కె.మూర్తి మచిలీపట్నంలో పోయారు. బహుభాషాకోవిదుడు శ్రీ తిరుమల రామచంద్ర, సోవియట్‌భూమి సంపాదకుడు సెట్టి ఈశ్వరరావు కన్నుమూశారు.

రాజకీయాలవత్తిడివల్ల ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాలు నిరసనలతో జరిగాయి. ప్రత్యేక తెలంగాణా కావాలని మళ్ళీకొందరు ఆంధోళన చేస్తున్నారు.

వంశీ ఇంటర్నేషనల్‌వారి ఆధ్వర్యంలో సినీనటుడు రాజేంద్రప్రసాద్ 20 సంవత్సరాలచిత్రజీవితోత్సవసభ వైభవంగా జరిగింది. నగరంలో నీటికొరత మళ్ళీ మొదలైంది. దినం విడిచి దినం నీరు వదలుతున్నారు.

మరిన్ని విశేషాలతో వచ్చేనెల కలుసుకుందాం. ప్రేమతో

ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, M.A.,Ph.D., 2-2-647/132-B, Central Excise Colony, Hyderabad - 500 013 (A.P) Phone: (040) 761 4668

*(ఈ నవంబరు లేఖ చేరేసరికి నవంబరు సంచిక ప్రచురణకు పంపించాం. వార్తలు కొద్దిగా పాతవయినా పాఠకులకు తెలుస్తాయని ప్రచురిస్తున్నాం..... కి.ర.)*

# The real Annamayya

Sir, Annamayya was a saint composer who lived in the 15th century. He wrote 32,000 songs on Lord Venkateswara. Recently, a famous director, K. Raghavendra Rao, directed a film *Annamayya* which is being received by the people very well. When producing historical film, that too, on a famous divine personality, one should study the history., the social and other conditions of those times. Otherwise, it will be a mockery.

There was no sunflower cultivation in Annamayya's time. But the character who plays Annamayya roams in sunflower fields with his lover(s). Annamayya was a very short person. The producers selected a tall hero (Akkineni Nagarjuna). Annamayya never had a moustache. Saluva Narasimharaya was not a clown (as portrayed by Mohan Babu in the film). He was a great hero who can be compared even with Krishnadevaraya. In the film they have chosen a routine filmy villain for this character and degraded the king's character. Lakkamamba, Narayanasuri, Narayanathirtha, Adivanyathi, Ghana Vishnu - all those original characters are either not there or are marginalised.

Instead the unnecessary buffoonery of Brahmanandam and Co has been highlighted. EV.V. Satyanarayana, another popular film maker, usually directs such films which he hero dances with two heroines (*Emandi Aavidavachchindi*).

Alas, even the makers of *Annamayya* have created a scene in which the protagonist, a pious orthodox Brahmin, participates in street fights. This is a routine romantic picture without historical authenticity.

I hope those, who have seen the picture do not think this is the real Annamayya of the 15th century.

-Prof. Mudigonda Siva Prasad
Hyderabad, AP, India.

***(A letter published in a newspaper in India has been reproduced here with the courtesy of the author. We concur with the author that historical films should be thoroughly researched and authenticated. If we do not respect our own culture and history and distort it to our advantage, who else respects us. Unfortunately, this seems to be current trend in Telugu people. Remember a few years ago the furore created in this country when a controversial mo vie on Christ, "The last temptation of Christ". All of us have to join together to protest and condemn the distortion of the history. ....Editor)***

# YAKSHA

( A Quiz on Hindu Mythology Awareness)
(December, 1997)
by **Sai Sivanand Tunuguntla**, Parlin, NJ

10. Name the demon killed by Lord Krishna and his consort Satyabhama on Deepavali.
9. Name the sage who brought the River Ganga from the heaven to earth by worshipping Lord Shiva.
8. Name the kid who worshipped Lord Vishnu and who later was ordained to be a star in the sky.
7. Name the young lad who worshipped Lord Shiva to defy the God of Death, Yama.
6. Who is the architect of the asuras or demons?
5. Name the monkey king who helped Lord Rama in the war with Ravana.
4. Who was the commander-in-chief of athe Pandavas in the battle of Kurkshetra?
3. Who was the grandson of Pandvas who accessed their kingdom after their term?
2. Name the giant eagle,consort of Vishnu..
1. Name of the son of Krishna.

***(This is a new feature which will appear monthly. The answers to the questions are given under. Please cover the answers first and try to find answers to the questions by yourself first and then compare. This is an honor system and we hope that the readers are benefitted by this. TJ Editorial Board thanks and congratulates Sai Sivanand for his ingenuity. ..............KR)***

Answers to the questions

10. Narakasura. 9. Bhageeratha, 8. Dhruva, 7. Markandeya, 6. Maya, 5. Sugreeva, 4. Drishtadyumna, 3. Pareekshit, 2. Garuda, 1. Pardhyumna.

కాలేజి

**కాలు జారే ఏజ్**

**– కె. ప్రసాద్‌బాబు,**
**సత్తుపల్లి, ఖమ్మం.**

కోబ్రా

**శివుడు ధరించే బ్రా**

**– డి.వి. చంద్రశేఖర్, కర్నూలు**

## FIRST OF THE FIRST GENERATION

TFAS expresses deep sympathy for the loss of our Life Member Dr. Suryanarayana Bulusu of Morris Plains, New Jersey on October 14, 1997. He is survived by his wife Lakshmi.

After receiving B.Sc. from Andhra University and Ph.D. (organic chemistry) from Bombay University, he came to Yale in 1954 as University Fellow. After being a research associate in Brookhaven National Lab and University of Wisconsin, Dr. Bulusu joined the Picatinny Arsenal, Dover, NJ in 1960. His primary research interests were organic mass spectrometry, applications to study of structural chemistry of explosives, nuclear magnetic resonance spectroscopy, and decomposition chemistry of energetic materials. He was a member of AAAS, ACS, Sigma Xi, and Am Soc Mass Spectrometry. Dr. Bulusu participated in numerous national and international conferences, published many significant papers and received awards.

Surya and Lakshmi Bulusu, as first of the first generation Indians, played an active role in the community and made hundreds of friends extending beyond Telugus and Indians.

A few quotations from the eulogy given by his nephew Aditya Bulusu are appropriate here to describe the life led by Surya Bulusu:

"[Surya's] extended family does not merely constitute our blood relatives, but the entire Indian community.

"The outpouring of emotions from people in this country and abroad are testament to the goodwill he imparted on others. Peddananagaru's home has always been a place where anyone was welcome without hesitation. It is where many got their start in this country. It is where you came to get married. It is where you came to seek advice. It is where you came to simply chat.

"Peddananagaru tirelessly and passionately pursued excellence in all that he did. Whether this was Chemistry or understanding and treating his medical condition, he pursued all with precision.

"Peddananagaru's love for his wife and family have always been clear for all to see; however, his love for animals and children was something to behold. Kirin, Sasha, Prince, and Randy were not merely pets, but individuals who played an integral part in the chemistry of the Bulusu household".

Finally Aditya said that among several possible titles such as Ambassador, Diplomat, Pundit, Emminent Research Scientist, he believes the title of Peddanangaru, which means eldest father in Telugu, suits him best. Aditya represented all of us in bidding the last good-bye with these words **"Go in peace Peddananagaru".**

- Murty Bhavaraju

# నరుడి బతుకు నటన

"సీతా! సీతా!..."

సుబ్బరామయ్య పిలుపుకి మెల్లగా కళ్ళు తెరిచింది సీతమ్మ.

"త్వరగా లే సీతా"

లేచి ఆవులిస్తూ "బంగారం లాంటి కలపాడు చేశారు" అందావిడ.

"కలలన్నీ కల్లలేనే. అవునూ కాటికి కాళ్ళు చాచుకున్న నీకూ నాకూ కమ్మని కలలు రావడమేమిటి?!

"నిజమండీ..."

"ఆ కలలో దేవుడు కనిపించాడా, స్వర్గం కనిపించిందా?"

- సింహప్రసాద్




ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక న్యూజెర్సీ తెలుగు కళాసమితి రాజాలక్ష్మీ ఫౌండేషన్ 1997 సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కథ



# 'నరుడి బ్రతుకు నటన'

ఇదివరకు మద్రాసులో ఎవరైనా చనిపోతే వారింటి కొచ్చి ఏడ్వటానికి 'కిరాయి ఏడ్పు గాళ్ళ'ని ఏర్పాటు చేసుకునేవారని ఒక పెద్దాయన చెప్పేవారు.

జపాన్‌లో కాబోలు ఓల్డ్ ఏజ్ హోంలో వున్న తల్లి దండ్రుల్ని ఎప్పడైనా వెళ్ళి పలుకరించేంత 'ఓపిక' లేక ఏజెంట్ల ద్వారా ఆ పని చేస్తుంటారని పత్రికల్లో చదివాను.

మన దేశంలో కూడా కుటుంబ వ్యవస్థ మరింతగా కుంచించుకు పోతున్నది. వృద్ధ శరణాలయాలు మెల్లగా వుంజుకుంటున్నాయి. బంధాలు బంధనాల్లా కనిపిస్తున్నాయి.

ఈ మూడిట్లనీ ముడి వేస్తూ రేపటి స్థితిని వూహిస్తూ రాసిన కథ ఇది. బంధుత్వాలు మరీ ఇంత దారుణంగా ఫార్సుగా మారకూడదన్న ఆవేదనతో రాసిన ఈ రచన కొందరినైనా కదిలిస్తుందని నా ఆశ.

– సింహ ప్రసాద్

---

"కొడుకు కోడల్తో మనవల్తో కలిసి మనమంతా ఒకే ఇంట్లో ఉన్నట్లు.."

ఆవిడ గొంతు గాద్గదికమయ్యింది. కళ్ళల్లో కన్నీటి అల చిట్లింది.

ఆయన మొఖం తెల్లబడింది. గంభీరంగా ఉండిపోయారో క్షణం. మెల్లగా వేదాంతపు నవ్వు మొలిచిందాయన పెదాల మీద.

"పిచ్చిదానా! కలలో జరిగితే ఇలలో జరగదంటారు గాని అలాంటి పిచ్చి పిచ్చి వూహలు వుట్టనివ్వకు. వుట్టనిస్తే అశాంతి వూలు, దుఃఖపు కాయలూ కాస్తుంది. వూ ఆ గొడవకేం గాని త్వరగా లేచి తెములు సీతా. ఇవాళ మనబ్బాయీ కోడలూ పిల్లలూ వస్తున్నారుగా"

అయోమయంగా చూసిందామె.

"అలా చూస్తావేమిటే కాలున్న ఫోన్ వచ్చిందని చెప్పానుగా.."

"సుబ్బరామయ్య గారికీ సీతమ్మ గారికీ ఈవేళ పండగన్నమాట. క్రితం జన్మలో బంగారు వూలలతో వూజ చేసుంటారు. అందుకే మీకోసం కలవరించే కొడుకు పుట్టాడు" మరో వృద్ధుడు ప్రకాశం అన్నాడు.

"కోడలు పిల్లలు కూడా వస్తున్నారని చెప్పింది పీతమ్మ. ఎంతో దూరాన ఉన్నా పెద్ద ఆఫీసరుగా పనిచేస్తున్నా కూడా మిమ్మల్ని మరచి పోకుండా చూడటానికి రావటం మీ అదృష్టం. పూర్వజన్మ సుకృతం. ఈ వయస్సులో ఏ తల్లికైనా తండ్రికైనా అంతకంటే భాగ్యం ఏం కావాలి!" కళ్ళొత్తుకుంది మరో వృద్ధురాలు కాంతమ్మ.

భర్త మొఖంలోకి చూసింది సీతమ్మ. ఆయన కళ్ళేదో చెప్పాయి. ఉత్సాహం తెచ్చుకుని లేచిందామె.

"నాకో ముద్ద పడెయ్యాలని చెప్పి దూరంగా పారిపోయిన నా కొడుకు గుర్తొస్తున్నాడు సుబ్బరామయ్యా. నీకు చెప్పానా వాడు గొప్ప నటుడు. జీవిత రంగం మీద కూడా నటిస్తుంటాడు" కాడ్పేశాడు ప్రకాశం.

"వూరుకో ప్రకాశం. కొందరు కొడుకులంతే. పున్నామ నరకంలో పడేసి మరీ పోతారు. గుండెరాయి చేసుకోవాలి. తప్పదు. మా అబ్బాయి వస్తాడుగా. వాడిలో నీ కొడుకుని చూసుకొని తృప్తి పడుదువి"

ఏదో గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు ప్రకాశం.

అవాళ సుబ్బరామయ్య సీతమ్మల పుత్రరత్నం తల్లిదండ్రుల్ని చూడటాని కొస్తున్నట్టు 'సీనియర్ సిటిజన్స్ హోమ్' అని బోర్డూ 'ఓల్డేజి హోమ్' అనీ 'వృద్ధుల శరణాలయం' అనీ వాడుక పేర్లు గల ఆ హోమ్ కాని హోమ్‌లోని అందరికీ తెలిసిపోయింది.

సాధారణంగా అయిన వాళ్ళు వృద్ధుల్ని ఆ హోమ్‌లో చేర్పించి వెళ్ళిపోతారు తప్ప ఎవరో గాని తొంగి చూడరు. మొదట్లో నెలనెలా మనిషికి ఎనిమిదొందలు చొప్పన పంపించేస్తుంటారు. అందుకే ఆర్థిక వనరులున్న వారు పొలం పంట లేక ఇంటి అద్దె నేరుగా శరణాలయానికి కందేట్లు ఏర్పాట్లు చేసుకుంటారు.

ఏదైనా శుభాశుభ కార్యాలొచ్చినప్పను మాత్రం వచ్చి వారిని తీసుకెళ్ళి ఒకటి రెండు రోజులుంచుకుని పంపేస్తుంటారు. అవే వారికి పండుగ రోజులు. వాటికోసం నిరీక్షిస్తూ నిట్టూరుస్తుంటారు. నిట్టూరుస్తూ నిరీక్షిస్తుంటారు.

సుబ్బరామయ్య దంపతులు మూడు నెలల క్రితమే ఆ హోమ్‌లో చేరారు. వారి అబ్బాయి వాణిజ్య పన్నుల శాఖలో ఉన్నతాధికారి. సిటీలో ఉంటున్నాడు.

అతడూ కోడలూ ఎప్పుడూ బిజీగా ఉంటారనీ ఇంట్లో తమకేం తోచేది కాదని అక్కడి వాతావరణం, అలవాట్లు నచ్చలేదనీ అందుకే తమ వయసు వారితో కలిసి కాలం గడపొచ్చని ఇందులో చేరామని చెప్పేవారు.

"నిజం చెప్పండి. మిమ్మల్ని మీ కొడుకూ కోడలూ సరిగా చూడనందున వచ్చారు కదూ? కొడుకులంత స్వార్థ పరులూ దుర్మార్గులూ భూమ్మీద మరెక్కడా ఉండరు కదూ" అని అడిగారంతా.

కాదు కదన్నారాయన. తన కొడుకెంత మంచివాడో కోడలెంత వున్నతురాలో వర్ణించి చెప్పేవారు.

అంతా ఆయన్నీ ఆయన అదృష్టాన్నీ అభినందించి తమగోడు వెళ్ళబుచ్చుకున్నారు. తమని కడుపున బుట్టిన వాళ్ళే పురుగుల్లా చూసే వారనీ ఏడుస్తూ చెప్పేరు. వాళ్ళ కోసం వాళ్ళ బాగు కోసం తామెంత చేసిందీ ఎన్ని అవస్థలు పడిందీ ఏకరువు పెట్టేరు.

ఒకే రకం పక్షులన్నీ ఒకే చోటకి చేరినట్టు అయిన వాళ్ళ నిర్లక్ష్యానికి బలైన వాళ్ళంతా ఒకే చోటుకి ఓల్డేజ్ హోమ్‌కి చేరుకున్నట్టు అర్థమైపోయింది సుబ్బరామయ్యకి.

సానుభూతి చూపి ఓదార్చారు.

ప్రతిరోజూ సుబ్బరామయ్య కొడుకు ఔన్నత్యం గురించి ఆదరణ గురించి కథలు కథలుగా చెప్పించుకుని మురిసిపోయేవారంతా.

"నీ కొడుకు అంతవాడు ఇంతవాడు అంటున్నావు. నువ్వొచ్చి నెల దాటినా మీ అతీగతీ కనుక్కోడానికి ఒక్క సారీ రాలేదేం?" అని ప్రశ్నిం

వాడు ముసలాయన. లోకంలో మంచి కొడుకులుంటారంటే నమ్మలేనంత అనుభవం ఉందాయనకి మరి.

"నీ కొడుకుని ఎప్పుడెప్పుడు చూద్దామా ఎప్పుడు అక్కున చేర్చుకుని పొంగిపోదామా అని ఉంది నాకూనూ" అన్నాడు ప్రకాశం.

"మీకు తెలీందేముంది. మావాడికి పని ఒత్తిడి ఎక్కువ. పైగా మన ప్రభుత్వాల ఖజానా ఖాళీ అయిపోయిందిగా. అందుకని పన్నుల వసూళ్లు ఉధృతం చేశారు. మావాడు చాలా సిన్సియర్. ఎవర్నీ వదలడు. వ్యాపారస్తుల ముక్కు పిండి మరీ పన్నులు వసూలు చేస్తుంటాడు" అని చెప్పారాయన.

మరో నెల గడిచింది. ఈలోగా చాలా సార్లు ఫోన్లు వచ్చాయిగాని మనిషి రాలేదు. సీతమ్మ కూడా బెంగపెట్టుకుంది. తన మిత్రుడు ఫోన్ చేయగా ఆ విషయాలన్నీ ఏకరువు పెట్టారు. ఏదోటి చెయ్యాలనుకున్నారు. మరి రెండ్రోజులకి ఫలానా రోజున తన కొడుకు సకుటుంబంగా వస్తున్నట్టు ఘనంగా చెప్పారందరికీ సుబ్బరామయ్య.

అంతా ఆ దంపతులకన్నా మిన్నగా ఆ వరాల పుత్రుడి కోసం ఎదురు చూస్తున్నారు.

"ఏమిటి సుబ్బరామయ్యగారూ ఇవాళ మీ అబ్బాయి వస్తున్నాట్టగా వార్డెన్ చెప్పాడు. ఎన్నింటికొస్తారు?" ఓల్డేజిహోం డైరెక్టర్ ప్రత్యేకంగా వచ్చి అడిగారు.

"పదకొండు గంటలకల్లా రావచ్చు"

"వీలుచూసుకుని ఆ టైమ్ కల్లా రావడానికి ప్రయత్నిస్తాను. అయినా మీరు కూడా ఈ హోమ్ గురించి రెండు మంచి మాటలు చెప్పండి. మీకు తెలును కదా. మానవసేవ చెయ్యాలని దీన్ని స్థాపించాంగాని లాభాలు దండుకుందామని కాదు. దీన్నింకా డెవలప్ చెయ్యాలని వారానికోసారి అందర్నీ డాక్టర్ చేత చెకప్ చేయించాలనీ అనుకుంటున్నాం. దానికి చాలా ఫండ్స్ కావాలి. మీ అబ్బాయి ఇక్కడి వ్యాపార ప్రముఖులకో మాట చెబితే విరాళాలొచ్చి పడతాయి. చెప్పిస్తారు కదూ!"

"మా వాడు చాలా స్ట్రిక్టు. అయినా చెప్పి చూస్తాన్లెండి..."

ఆయన అటు వెళ్ళగానే "ఇతగాడ్ని నమ్మి విరాళాన్ని ఇతడి చేతిలో పోయించొద్దు. మూడొంతులు మింగేస్తాడీ గుంట నక్క వెధవ.." అన్నారొకరు. ఇంకెవరో వంత పాడారు.

నవ్వి వూరుకున్నారు సుబ్బరామయ్య.

సరిగ్గా పదకొండు గంటలకు మారుతి 1000 వచ్చి ఆగింది. అందులోంచి సూటూ బూటూ నల్ల కళ్ళద్దాలూ ధరించిన ముప్పై అయిదేళ్ళ యువకుడు, అతిగా సింగారించుకున్న ఓ వడచూ దిగారు.

"అబ్బాయి" గట్టిగా అరిచి సమీపించారు సుబ్బరామయ్య పరమానందపడిపోతూ.

దిక్కులు చూస్తోన్న అతగాడు ఆయన్ని గుర్తుపట్టి 'హాయిడాడ్' అని అరిచాడు. సంతోషంగా ఎదురొచ్చి చేతులు పట్టుకుని ఆప్యాయంగా నిమిరాడు.

ఆ వడుచు ఏమిటని భుజాల చుట్టూ కప్పకొని వచ్చి నమస్కరించిందాయనికి.

"ఇవన్నీ నాకెందుకమ్మా. అదిగో ఆ మూల బిక్కు బిక్కుమని మీ కోసం చూస్తోంది చూడు మీ అత్తగారు అవిడకు పెట్టు సంతోషిస్తుంది" అంటూ సీతమ్మని చూపించారు.

ఆమె వెళ్ళి సీతమ్మ కాళ్ళకి నమస్కరించగా లేవనెత్తి అక్కున చేర్చుకుందావిడ. కళ్ళు కన్నీటి వాగులయ్యాయి.

కార్లోంచి డ్రైవర్ పాకెట్లూ పళ్ళ బుట్టలూ తెచ్చాడు.

పాకెట్లోంచి కొత్త బట్టలు తీసి అందరికీ చూపి సుబ్బరామయ్య దంపతులకిచ్చాడతడు. బుట్టలోని యాపిల్సనీ చక్రకేళీల్నీ అందరికీ తలోటి ఇచ్చి మిగతావీ స్వీట్స్ పాకెట్టూ సీతమ్మకిచ్చాడు.

"ఇక్కడెలా ఉంది డాడ్. మీరెలా ఉండగల్గుతున్నారో గాని మీరు లేనందున మేం చాలా మిస్సవుతున్నాం. అంతా అక్కడే కలిసి ఉందామంటే వినరు. మీ పంతమే మీది. ఈ వాతావరణమూ అదీ చూస్తోంటే వీళ్ళు బాగా మెయిన్‌టేన్ చేస్తున్నట్టున్నారు. మీకిక్కడ ప్రశాంతంగా ఉంటే అదే పదివేలు"

"చాలా బావుందిరా. పొద్దుటే యోగ ప్రార్థనలు ఎవరిష్టమొచ్చినట్టు వారు చేసుకోవచ్చు సాయంత్రం షికార్లు వాకింగూ కాలక్షేప కార్యక్రమాలూనూ. భోజనం బాగుంటోంది. ఇహ టీవీ ఇరవై నాలుగ్గంటలూ వస్తూనే ఉంటుంది"

"మీరు సంతోషంగా ఉన్నారు. దటీజ్ ఫర్‌మీ."

"పిల్లల్ని కూడా తీసుకు రావలసిందిరా"

"ట్రై చేశాను. కుదర్లేదు. వాళ్ళకిప్పుడు ఎగ్జామ్స్ జరుగుతున్నాయి. నెక్స్ట్ టైం తప్పక తీసుకొస్తాను డాడ్. మమ్మీ మీ ఆరోగ్యం ఎలా ఉంది. ఆ మధ్య వచ్చినట్టు మళ్లీ దగ్గు రాలేదు కదా" సీతమ్మ నడిగాడు.

"దగ్గా? నాకెప్పుడొచ్చిందీ..."

"అదే ఆ మాసం వీకెండ్..."

"దానికీమధ్య మతి మరుపూ పరధ్యానం ఎక్కువయ్యాయిలే. అన్నీ ఇట్టే మర్చిపోతుంది. ఇక్కడికొచ్చేక దాని ఆరోగ్యం కుదుట పడిందిలే. ఈ గాలీ నీరు పడ్డాయి. మాగొడవకేం గాని ఈ మధ్యేమైనా తిమింగలాల్ని పట్టావా?" సుబ్బరామయ్య అడిగారు.

"అంటే..."

"అదేరా సంఘ వ్యతిరేక శక్తుల్ని..."

"ఓహ్. అదా. మీరు భలేగా మాట్లాటం నేర్చుకున్నారే" పడీపడీ నవ్వి అన్నాడు. "మొన్నామధ్య నార్త్ ఇండియాకు చెందిన టూరిస్ట్‌వేన్ అడుగున హెరాయిన్ దాచి స్మగ్లింగ్ చేస్తోంటే పట్టుకున్నవాను. యాభై లక్షల విలువుంటుందనుకో. ప్రభుత్వం నాకు రివార్డ్ ప్రకటించింది కూడా"

"కంగ్రాట్స్ మైబోయ్. నువ్విలాగే మరెన్నో విజయాలు సాధించాలి. మనింటి పేరు నిలబెట్టాలా" ఆనంద బాష్పాలు రాల్చారాయన.

తన మిత్రుల్ని పరిచయం చేశారాయన. ప్రకాశాన్ని చూసి తడబడ్డాడతను. ఆయన చూపులు అనుమానాస్పదంగా అనిపించటంతో తలతిప్పేసుకున్నాడు.

"మావాడ్ని చూడాలని, మాట్లాడాలని ఎంతో ఉబలాట పడ్డవాడివి అలా బెల్లం కొట్టిన రాయిలా ఉండిపోయావేం? మావాడు అసలు సిసలు హీరోలాలేడూ?" ప్రకాశాన్నడిగారు సుబ్బరామయ్య.

తలాడించాడాయన. ఆయన కళ్ళల్లో కదిలిన నీరు ఏదో చెప్పగా భుజాలమీద అనునయంగా చేయివేసి నొక్కారు. కళ్ళతోనే ఓదార్చారు సుబ్బరామయ్య.

"ఇక వెళ్తాం డాడ్. మీరిక్కడ ఎన్నాళ్ళు హేపీగా అనిపిస్తే అన్నాళ్ళు ఉండండి. ఎప్పుడైనా అసంతృప్తిగా ఫీలయితే మాత్రం నాకు ఫోన్ కొట్టండి ఆఘమేఘాల మీదొచ్చి తీసుకెళ్తాను"

"నీ సంగతి నాకు తెలియదూ. అలాగేరా. ఈ సారొచ్చినప్పుడు పిల్లల్ని తీసుకురావడం మర్చిపోకు. వాళ్ళ ముద్దు మాటలు విని చానాళ్ళయ్యింది"

"ఓకే ఓకే"

వాళ్లిద్దరూ మారుతీలో వెళ్ళిపోయారు.

ఏడుస్తూ కూలబడింది సీతమ్మ.

కళ్ళు తుడుచుకున్నారు సుబ్బరామయ్య.

"మీ కొడుకూ కోడళ్ళూ చాలా బుద్ధిమంతులు. ఎంత అభిమానంగా ప్రవర్తించారు. ఎన్నెన్ని తెచ్చారూ! మా పిల్లలూ ఉన్నారు ఎందుకూ. ఎప్పుడు వస్తామా అని చూస్తున్నారు. ఈ ఖర్చు తగ్గుద్ది కదా మరి" అన్నారొకరు.

అవునన్నారింకొకరు. మొత్తానికంతా సుబ్బరామయ్య దంపతులు చాలా అదృష్టవంతులని తేల్చేశారు. ప్రాణప్రదంగా చూసుకునే కొడుకుతో కలిసి ఉండకుండా అనాధలా ఆశ్రమంలో ఉంటున్నందున సుబ్బరామయ్యకి గర్వం ఎక్కువనీ, పంతాల మనిషనీ నిర్ణయించేశారు కూడా.

అవేమీ పట్టించుకోకుండా భార్యను తీసుకుని గార్డెన్లోని పెద్ద చెట్టు నీడకి వెళ్ళారు. ఆమె ఇంకా కళ్ళు తుడుచుకుంటూనే ఉంది.

"వూరుకోవే ఎవరైనా పసిగడితే అంతా రసాభాస అవుతుంది..."

"అబ్బాయి గుర్తొస్తున్నాడండీ..."

"వాడికేం నిక్షేపంలా ఉన్నాడు గాని అనవసరంగా వాడి గురించాలోచించి మనస్సు పాడు చేసుకోకు"

ఆయన ఒళ్ళో తల పెట్టుకుని బావురుమందామె. ఓదార్చగా ఓదార్చగా గుండె దిటవు చేసుకుంది సీతమ్మ.

"కొడుకేమో పెద్ద ఆఫీసరు. మన మేమో దిక్కులేని పక్షులం"

"పిచ్చిదానా. మనస్సు కురసైనప్పుడు ఎన్ని పెద్దహోదాలున్నా జరిగేదేమీ ఉండదు"

"బాగా చెప్పావు" అంటూ వచ్చాడు ప్రకాశం. "నీ కొడుకు చాలా బాగా నటించాడు సుబ్బరామయ్యా"

"నటించడం ఏమిటి?" విస్తుబోతూ అన్నారు.

"దాన్ని జీవించడం అనాలి కాబోలు"

"నాకేం అర్థం కావట్లేదు"

"నలుగుర్లో నీ కొడుకు చిన్నబోకూడదని నవ్వుల పాలు కాకూడదని నువ్వీ నాటకాన్ని ఏర్పాటు చేశారని నాకు తెలుసు"

"ఎ... ఎలా తెలుసు?"

"కన్న తండ్రిని పోషించాలని దూర ప్రాంతానికి ట్రాన్స్‌ఫర్ చేయించుకు వెళ్ళి పోయిన వాడ్ని వాడెంత పెద్ద నటుడైనా సరే పట్టలేనా చెప్పు?"

"అంటే...?"

"నీ కొడుకుగా నటించడానికి వచ్చినవాడే నాకొడుకు!"

With Best Compliments from THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE 90's

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE.
EDISON, NJ 08820
☎ (732) 396- 4860
fax- (732) 396-9569

1129 BROAD ST.
SHREWSBURY, NJ 07702
☎ (732) 460-1335
fax- (732) 460-9779

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings Plan
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Visitor's Medical Insurance

**RETIREMENT PLANS**

* IRA and Keogh Plans
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan
* Funding Options: Securities and CDs

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds Zero Coupon Bonds

**ANNUITIES**

* Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# దేశికవితా వైతాళికుడు – పాల్కురికి సోమనాథుడు

–శంకరమంచి శ్యాంప్రసాద్, Palakurthi, AP

ఆంధ్రసాహిత్య పరిణామక్రమంలో అనేక సాహితీ ప్రక్రియలకు ఆద్యుడై, ఆరాధ్యుడైన మహాకవి పాల్కురికి సోమనాథుడు. కవితాహేతువులైన ప్రతిభావ్యుత్పత్యభ్యాసములను పుష్కలముగా కలిగి నవనవోన్మేషమైన ప్రజ్ఞాపాటవాలలో నవశకానికి నాందీవాచకం పలికిన యుగకరర్త సోమనాథుడు. ఆదికవి నన్నయనుండి సంప్రదాయబద్ధంగా వస్తున్న మార్గకవితను కాదని తెలుగు సాహితీక్షేత్రంలో "దేశీయత"ను నాటిన వైతాళికుడు జాతీయకవి పాల్కురికి సోమనాథుడు.

తెలుగుదేశాన్ని యావత్తూ ఒకే పరిపాలన క్రిందకు తెచ్చి జాతీయసమైక్యతా భావానికి ఊపిరులూదిన కాకతీయుల రాజకీయచరిత్ర ఎంత ఉన్నతమైనదో తత్కాలంలో సామాజిక ప్రయోజనాన్ని ఆశించి సాహితీసృష్టి సల్పిన సోమనాథుని చరిత్రకూడా అంత మహోన్నతమైనది. తెలంగాణప్రజల సాంస్కృతిక రాజధానిగ భావింపబడుతున్న వరంగల్ జిల్లాలోనీ " పాలకుర్తి" సోమనాథుని జన్మస్థలం. ఇతడు 1160–1240 సంవత్సరముల నడిమికాలానికి చెందినవాడని పలువురు పండితులు అభిప్రాయపడినారు. పాలకుర్తి తెలంగాణంలోని పవిత్ర శైవపుణ్యక్షేత్రం మహాభాగవతకర్త యైన పోతన జన్మస్థలం బమ్మెర పాలకుర్తి గ్రామానికి మూడు కిలోమీటర్లదూరంలో ఉంది. జిల్లా కేంద్రమైన వరంగల్లుకు పాలకుర్తి 50 కిలోమీటర్లదూరంలో ఉంది. సోమనాథుని తల్లి శ్రియాదేవి, తండ్రి విష్ణురామిదేవుడు. పాలకుర్తిలో కొండపై వెలసిన (స్వయంభువు) సోమేశ్వరస్వామి పేరనే తల్లిదండ్రులు ఇతనికి సోమనాథుడని పేరు పెట్టియున్నారు. కరస్థలి విశ్వనాథయ్య సోమనాథుని విద్యాగురువు కాగా గురులింగార్యుడనే గురువువద్ద అతడు శివదీక్షను పొందినట్లు తెలియుచున్నది. సోమనాథుని సాహితీరంగప్రవేశంలో అప్పటికే మిణుకుమిణుకుమంటున్న 'శైవసాహిత్యదీపం' నలుదిక్కులా జ్వాజ్వలమానం కాసాగింది.

సోమనాథుడు సంస్కృతాంధ్ర కన్నడ మరాటీ భాషలలో గొప్పపండితుడని అతని రచనలవల్ల తెలుస్తుంది. సోమనాథుని రచనలే తెలుగుదేశంలోవచ్చిన వీరశైవ ఉద్యమానికి, ఆ సాహిత్యానికి, సిద్ధాంతానికి ప్రధాన ఆధారాలని చెప్పుకోవచ్చు. ఇతని రచనలను గూర్చి పిడపర్తి సోమనాథుడు తన పద్య బసవపురాణంలో

సీ॥ బసవపురాణంబు, పండితారాధ్యుల
చరితంబు, నను భవసారమును, జ
తుర్వేద సార సూక్తులు, సోమనాథ భా
ష్యంబును, రుద్రభాష్యంబు, బసవ
రగడ, గంగోత్పత్తి రగడ, శ్రీ బసవాద్య
రగడయు, సద్గురు రగడ, చెన్న
మలు సీసములు, నమస్కార గద్య, వృ
షాధిప శతకంబు, నక్షరాంక

గీ॥ గద్యపద్యముల్, పంచప్రకార గద్య
అష్టకము, పంచకము, నుదాహరణయుగము
నాదియగు కృతుల్ భక్త హితార్థ బుద్ధి
జెప్పెనవి భక్తసభలలో జెల్లుచుండు – ఆదియగు కృతుల్

అనుటచే పిడపర్తి పేర్కొన్న 21 రచనలు కాక మరికొన్నింటిని సోమనాథుడు రచించినట్లు తెలియుచున్నది. (ఉదా॥ మల్లమదేవి పురాణం – అలభ్యం) 12వ శతాబ్దంలో కర్ణాటకలో కల్యాణపురాన్ని రాజధానిగ చేసుకొని పరిపాలిస్తున్న బిజ్జలుని ఆస్థానంలోని మంత్రి బసవేశ్వరుడు (బసవన్న). ఇతడొక యుగప్రవక్త. సత్యము, అహింస, అంటానితనపు నిర్మూలనం, మూఢాచార నిరసనం, శ్రామిక గౌరవం వంటి ఆదర్శాలకోసం వీరశైవధర్మాన్ని భూమికగా చేసుకొని ఉద్యమించిన విప్లవమూర్తి బసవన్న. ఇతని ప్రభావం సోమనాథునిపై కంఠదఘ్నంగా ఉంది. కనుకనే చారిత్రకపురుషుడైన బసవన్నను, సమకాలీనతను ప్రతిబింబించే విధంగా 'బసవపురాణాన్ని' రచించినాడు. సోమనాథుడు మతప్రచారంకోసం సాహిత్యాన్ని సాధనంగా వాడుకొన్నాడు. తాను త్రికరణశుద్ధిగా నమ్మిన వీరశైవాన్ని జనంలో ప్రచారం చేయుటకుగాను జానపదుల నోళ్ళలో, రోళ్ళలో, రోకళ్ళలో దాగున్న 'ద్విపద'ను ఆలంబనగా చేసుకున్నాడు. వస్తువు ఎన్నికలోను, రూపంలోను, ఛందస్సులోను, శిల్పంలోను, శైలీవిన్యాసంలోను సోమనాథుడు కనబరచిన ప్రజ్ఞ అబ్బురమైనది. అల్పాక్షరంబుల అనల్పార్థ రచనగావించుటయే కవి వివేకము అని పేర్కొన్న సోమనాథుడు,

ఉరుతర గద్య పద్యోక్తులకంటె
సరసమై పరగిన జానుతెనుంగు
చర్చింపగా సర్వసామాన్యమగుట
గూర్చెద ద్విపదలు కోర్కె దైవార
తెలుగు మాటలనంగ వలదు, వేదముల
కొలదియగా జూడుడు –

అని కావ్యరచనలో తెలుగుమాటలను త్రోసివేయరాదన్నాడు. ఆవేశం సోమనాథుని కవితకు ఆయువుపట్టు. అందున బసవన్న అంటె పంచప్రాణాలు. ఆ భక్త్యావేశంలో భావావేశం పరవళ్ళు త్రొక్కింది. అందుకే

వడిబాఱు జలముల కొడలెల్లగాళ్ళు
వడిగాఱు చిచ్చున కొడలెల్ల నోళ్ళు
వడివీచు గాడ్పున కొడలెల్ల దలలు
వడిజేయు బసవ! నీకొడలెల్ల భక్తి –

అంటూ పారవశ్యంలో బసవన్నను వర్ణించాడు.

బసవపురాణం ఏడు ఆశ్వాసాలమహాకావ్యం. ఇది పేరుకు పురాణమేగాని, డా. సి. నారాయణరెడ్డిగారరు పేర్కొన్నట్లు తొలి సాంఘికకావ్యము బసవపురాణంలో సోమనాథుని కథాకథన నైపుణ్యం, వర్ణనావైచిత్రి, భావగుంభనం అబ్బురంకల్గించే అంశాలు. ముగ్ధ సంగయ్యకథ, బెజ్జ మహాదేవికథ, గొడకూచికథ, మడివాల మాచయ్యకథ, కన్నప్ప కథలను రసవత్తరంగా వర్మించాడు. ఉదాహరణకు భక్తురాలగు బెజ్జమహాదేవి శివునికి తల్లిలేదన్న భావాన్ని,మాతృహృదయాన్ని వర్ణిస్తూ,

తల్లి గల్గిన యేల తపసి కానిచ్చు
తల్లి గల్గిన యేల తల జడల్గట్టు
తల్లి యున్న విషంబు ద్రావనేలిచ్చు
తల్లి యుండిన తోళ్ళు దాల్పనేలిచ్చు
తల్లి బూడిదయేల దా బూయనిచ్చు....

శివునికి తల్లిలేకపోవడం మూలాన్నే ఇవన్నీ సంభవించాయని తలపోస్తుంది. ఎంత చక్కని భావన!

సోమనాథుని కవితాధారజలధారలాంటిది. తనలో ఉప్పొంగిన భావావేశం మేరకు ఆ సన్నివేశాన్ని ఆయా పాత్రలనీ పర్మిస్తూవుంటాడు. సి.పి. బ్రౌన్ ప్రకారం బసవపురాణం 6288 ద్విపదల్లో రచింపబడింది. ఈ పురాణానికి కథాశ్రోత గొబ్బూరి సంగనామాత్యుడు. బసవపురాణంపై జైన పురాణ ప్రభావం ఉందని ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యంగారు అభిప్రాయపడినారు. బసవన్న చరిత్రతోబాటు దక్షిణ భారతదేశానికి సంబంధించిన భక్తగాథలను సోమనాథుడు ఇందు పేర్కొని జాతీయసమైక్యతకు పాటుపడ్డాడు. అయితే వీరశైవాన్ని ప్రతిష్ఠించే సందర్భంలో సోమనాథుడు బ్రాహ్మణ్యాన్ని తూలనాడినాడు. అందుకే బసవపురాణం వెలుగులోకి రావసినంతగా రాలేకపోయింది. రుద్రాక్ష విభూతులే గొప్పముద్రలు. తకక్కిన సంధ్యావందన ముద్రలు క్షుద్రమైనవి. నిశ్చల శివభక్తి కులసతి వంటిది బహుదేవతారాధన చేసె బ్రాహ్మణమార్గం వేశ్యలాంటిది వంటి తీవ్రభావాలను ఆయన వ్యక్తం చేశాడు.

సోమనాథుడు వయః పరిపాకమున రచించిన మరో ప్రౌఢ పురాణకావ్యం 'పండితారాధ్య చరిత్ర'. వీరశైవం వీరావేశంలో పరవళ్ళు త్రొక్కిన వైనం ఈ గ్రంథంలోని ప్రతిపుటలో దర్శించవచ్చు. సోమనాథుని కవితాప్రతిభ ఇందు పతాకస్థాయిని అందుకొన్నది. శివాంశ సంభూతుడైన మల్లికార్జున పండితుని కఠోర శివదీక్షను, అతని పారమ్యాన్ని వాయార వర్ణించడమే కాకుండ బసవపురాణంలో వర్ణించగా ఇంకను మిగిలిన అనేక శివభక్తులను , వారిగాథలను ఈ గ్రంథంలో పేర్కొన్నాడు. శివభక్త్యుద్రేకాన్ని ఈ రచన ద్వారా సోమనాథుడు సాధించాడు. జైన, బౌద్ధ, చార్వాకమతాలను ఈ కావ్యంలో తీవ్రంగా నిరసించాడు. ఖండించాడు.

శివభక్తితతి యాజ్ఞ శిరమున దాల్చి
శివకవుల్ హర్షింప జెప్పుదు కవిత–

అని పండితారాధ్యచరిత్ర అవతారికలో పేర్కొన్నాడు. ఇందు దీక్ష,పురాతన, వాద, మహిమ, పర్వత ప్రకరణములని ఐదుభాగములున్నాయి. శ్రీశైల వైభవాన్ని పర్వత ప్రకరణంలో మనోహరంగా వర్ణించాడు.

సోమనాథుని వర్ణనలు సహజ గంభీరమైనది. ప్రకృతి పరిశీలనంలో వర్ణనా నైపుణ్యంలో సాహితీ సమరాంగణ సార్వభౌముడైన శ్రీకృష్ణదేవరాయలకు సైతం ఆదర్శంగా నిలువగలిగినవాడు. ఉదాహరణకు,

తొలికూడి కనువిచ్చి నిలిచి మైదెంచి
జలజలరెక్కలు సడలించి నీల్గి
గ్రక్కున గాలార్చి కంఠంబు విచ్చి
ముక్కున నీకెలు చక్కొల్పి కడుపు
నిక్కించి మెడసాచి, నిక్కి ముస్కూచి
కొక్కొరోకర్రని కూయకమున్న --

అంటూ కోడికూతను ఎంతో సహజంగా వర్ణించాడు.

సోమనాథుడు పద్యరచనలో కూడ ఆరితేరినవాడని అతని పద్యకృతులవల్ల తెలుస్తుంది. తెలుగులో తొలి ప్రామాణికశతకం సోమనాథుని వృషాధిపశతకమే (మకుట నియమం, సంఖ్యానియమం గల్గిన)

ఉ॥ భక్తి రసాభిషిక్త భవపాశవితాన విముక్త జంగమా
సక్త దయాభిషిక్త తను సంగత సౌఖ్య విరక్త సంతత
ద్వ్యక్తి! గుణానురక్త పితోషితభక్త శివైక్యయుక్త ప్ర
వ్యక్తమ నీవెదిక్కు బసవా బసవా బసవా వృషాధిపా..

అన్న పద్యం సోమనాథుని పాండిత్యప్రకర్షకు నికషోపలం. పద్య విద్యలో సోమనాథుడు తర్వాతి కవులకు మార్గదర్శకుడైనాడు. సోమనాథుని ప్రభావం ఇతరకవులపై ఉందని చెప్పడానికి, సోమనాథుని చతుర్వేదసారంలోని

సీ॥ రాకామల జ్యోత్స్న ద్రావనిచ్చలుగన్న
నా చకోరంబులకు రుచియగునె
సహకార పల్లవచయములు దొరకిన
జాతికోయిలలకు జప్పనగునె
క్షీరాబ్ధి లోపల క్రీడింప గల్గిన
భువి రాజహంసకు పుల్లనగునె
విరి దమ్మి వాసన వెల్లిముంచిన గ్రోలు
షట్పదములకు నాస్వాద్యమగునె

ఆ.వె॥ బహుళతర దయార్ద్ర భావ ప్రభావన
మహిమ దనరు జంగమంబు రాగ
నతుల భక్తిపరుల కాహ్లాదకరమగు
బరిహృతాభిషంగ బసవలింగ....

అన్న పద్యప్రభావం పోతన భాగవతంలోని

సీ॥ మందార మకరంద మాధుర్యమునదేలు
మధుపంబువోవునే మదనములకు
నిర్మల మందాకినీ వీచికల దూగు
రాయంచ జనునె తరంగిణులకు
లలితరసాలపల్లవ ఖాదియైచొక్కు
కోయిల చేరునె కుటజములకు
పూర్ణేందు చంద్రికా స్ఫురిత చకోరక
మరుగునే సాంద్ర నీహారములకు

తే.గీ.॥ అంబుజోదర దివ్యపాదారవింద
చింతనామృత పాన విశేష మత్త
చిత్తమేరతి నితరుల జేరనేర్చు
వినుత గుణశీల! మాటలు వేయునేల ..

అన్న పద్యంపై కంఠదఘ్నంగా ఉన్నట్లు తెలియుచున్నది. సోమనాథుడు ప్రయోగశీలి. ప్రాథమికరచనయైన అనుభవసారంలో ఇతడు ఉపయోగించిన 'త్రిభంగి' ఛందస్సును తెలుగుసాహిత్యచరిత్రలో నేటివరకు ప్రయోగించలేదు. సోమనాథుని ప్రయోగాన్ని సాహితీలోకం లక్ష్యలక్షణంగా ఉదాహరిస్తున్నది చిన్నపాదాల్లో రెండు అత్యప్రాసలు, పెద్దపాదాల్లో మూడు అంత్య ప్రాసలుగల విశిష్ట ఛందస్సిది.

గురుమత సహితులు, దురి విరహితులు
సురుచిర సజ్జనవర్తుల్, ధ్రువకీర్తుల్, శాంత సుమూర్తుల్
పరిహృత వికృతులు నిరవధి సుకృతులు
మరణ పునర్భవదూరుల్, సువిచారుల్, భక్తి విచారుల్
పరవశ హృదయులు, నిరుపమ సదయులు
పర సమయ ప్రవిఫాలుర్, గుణశాలులర్, దానసుశీలుర్
పరహితచరితులు, వరగుణ భరితులు
పరమ పరాత్యనుశక్తుల్, శివభక్తుల్, శాంత నియుక్తుల్ –

అన్నది త్రిభంగి పద్యం. సోమనాథుని కవితావ్యక్తిత్వానికి ఇదొక నిదర్శనం.

సంస్కృతాంధ్రభాషల్లో ఉదాహరణ వాఙ్మయానికి నాందీవాచకం పలికినవాడు కూడ సోమనాథుడే. మార్గ, దేశికవితా మిశ్రమాన్ని సంతరించుకున్న సాహిత్యప్రక్రియ ఇది. "బసవోదాహరణము" ను మొదట తెలుగులోను, తర్వాత సంస్కృతములోను వెలయించాడు. ఎనిమిది విభక్తులతో ఎనిమిది వృత్తములు, ఎనిమిది కళికలు, ఎనిమిది ఉత్కళికలు, చివర సార్వవిభక్తిక పద్యము కూర్చి రచింపబడిన స్తోత్రరూపము ఉదాహరణము అనబడును. ఇవేగాక సోమనాథుడు రగడ, పంచకము, అష్టకములు, స్తవనముల వంటి భిన్నరచనలు చేశాడు. కాగా 'చెన్నమల్లు సీసాల'లో షట్పద్య విజ్ఞానమును పొందుపరచినాడు. ఇది 32 సీసపద్యాల్లో కూడిన కృతి. సాహిత్యప్రక్రియల్ని చేపట్టడంలో అతడెంత అతివాదిగా కనిపిస్తాడో మతపరంగా అంత మితవాదిగ కనిపించేది అతనిలోని లక్షణం. అతిశయోక్తేకాదు. ఆశ్చర్యంకూడ కలిగిస్తుంది.

సోమనాథుని బిరుదములు – తత్త్వవిద్యాకలాప కవితాసార, అన్యవాదకోలాహల, ప్రత్యక్ష భృంగీశావతార, జైనమస్తకవిన్యస్తశాతశూల, కలిత బిజ్జులతగుండుగండ, సంగీతశాస్త్ర పారగ, చతుర్వేద పారంగతుడు.

సోమనాథుని చరిత్రలో సోమనాథుని ప్రత్యేకత –

1. సమకాలీన సమాజంనుండి వస్తువును గ్రహించి స్వతంత్ర సాంఘిక కావ్యరచనకు శ్రీ కారం చుట్టడం
2. ప్రజాబాహుళ్యానికి అందుబాటులోను, అనుగుణమైనటువంటి ద్విపదకు కావ్యగౌరవాం కలిగించడం
3. మార్గకవితను కాదని దేశికవితకు పట్టం గట్టడం
4. ప్రజావ్యవహారంలోని పలుకుబడులను అనిదంపూర్వంగా రచనల్లో ప్రయోగించడం
5. ప్రజల్లో జాతీయాభిమానాన్ని రేకెత్తించడం
6. మడివాలు మాచయ్య వంటి సాంఘిక పాత్రలకు సాహిత్యంలో స్థానం కల్గించడం
7. ఉపరంజనం, ఉపదేశం కోసంకాకుండా ఉత్తేజం కలిగించేవిధంగా సాహిత్యాన్ని సాధనంగా మార్చడం
8. చేపట్టిన ప్రతిప్రక్రియతను, ప్రయోగతను ప్రతిభావంతమైన ప్రజ్ఞను కనబరచడం
9. ప్రామాణిక శతకరచనకు ఆద్యుడు కావడం
10. ఎవరూ ప్రయోగించని త్రిభంగి ఛందస్సును ఉపయోగించడం
11. ఉదాహరణ వాఙ్మయానికి శ్రీకారంచుట్టడం
12. సంస్కృతాంధ్రాల్లోనేగాక కన్నడంలో కూడ కావ్యకృషిచేయడం.
13. తర్వాతి అనేకమంది కవులకు మార్గదర్శకుడయ్యేవిధంగా సాహితీప్రక్రియల్ని తీర్చిదిద్దడం
14. సోమనాథుడు త్రికరణశుద్ధిగా నమ్మినదానినే ప్రబోధించడం – అన్న అంశాలు సోమనాథుడు సాధించిన మార్పులుగా, విజయాలుగా చెప్పవచ్చు.

సోమనాథుని సాహిత్యాన్ని వివిధకోణాలనుండి దర్శించి వ్యాఖ్యానించినవారు – 1. బండారు తమ్మయ్య, 2. తిమ్మావజ్ఝల కోదండారామయ్య, 3. వేటూరి ప్రభాకరశాస్త్రి, 4. చిలుకూరి నారాయణరావు, 5. కాశీనాథుని నాగేశ్వరరావు, 6. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, 7. నిడదవోలు వెంకట్రావు, 8. గడియారం రామకృష్ణశర్మ, 9. ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం, 10. తిరుమల రామచంద్ర, 11. ఆచార్య ముదిగొండ శివప్రసాద్, 12. కీ.శే. డా. వేనారెడ్డి, 13. డా. ముదిగొండ ఉమాదేవి మొదలుగువారు ముఖ్యులు.

సోమనాథుని రచనలపై పలువురి పండితుల అభిప్రాయాలు.

పాండితీప్రకర్షలో శ్రీనాథునితో సరితూగగలవాడు సోమనాథుడు –
*డా. చిలుకూరి నారాయణరావు*

చప్పిడినోటికి ఆతని రచనలు ఆవకాయవలె ఆకర్షిస్తాయి. – *రాళ్ళపల్లి*

అన్యదూషణకు తావివ్వడంలో అతని సాహిత్యం సర్వజన అంగీకారం లేకపోయినా ఒకానొక సంప్రదాయసాహితీస్రవంతికి సోమనాథుడు భగీరథుడు – *జి.వి. సుబ్రహ్మణ్యం*

పండితారాధ్యచరిత్ర తెలుగుజాతి తొలి విజ్ఞానసర్వస్వం – *తిమ్మావజ్ఝల*

బసవపురాణం తొలి సాంఘికకావ్యం – *డా. సి. నారాయణరెడ్డి*

నవయుగవైతాళికుడు సోమనాథుడు – *డా. ముదిగొండ శివప్రసాద్*

సోమనాథుడు తొలి తెలుగు విప్లవకవి – *ఆచార్య పేర్వారం జగన్నాథం*

ప్రజాకవి పాల్కురికి – *డా. అనుమాండ్ల భూమయ్య*

శైవసాహిత్యోద్యమనేత పాల్కురికి – *శంకరమంచి శ్యాంప్రసాద్*

1994వ సంవత్సరంలో తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్య పేర్వారం జగన్నాథంగారి సారథ్యంలో పాలకుర్తి గ్రామంలో సోమనాథుని అష్టజయంతి ఉత్సావాలను ఘనంగా నిర్వహించింది. సోమన సాహితీసమితి, సోమనాథుని కళాపీఠం, కిన్నెర కథానిలయం, స్థానిక దేవస్థానం మొదలగు సంస్థలు సోమనాథునికి సాహిత్యవక్తిత్వాన్నిగూర్చి సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నాయి పాలకుర్తి గ్రామంలో దేవస్థానప్రాంగణాన సోమనాథుని శిలా విగ్రహాన్ని తెలుగు విశ్వవిద్యాలయంవారు నెలకొల్పారు. ఏమైనా సోమనాథుని సాంఘికదృక్పథంపై కొనసాగిని పరిశోధన తక్కువ. కొనసాగాల్సిన పరిశోధనలే ఎక్కువ. అందుకు రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలు పూనుకుంటాయని ఆశిద్దాం. ✿✿

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

(718) 779-2947

LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

(908) 821-0873

3084 Highway 27
Kendall Park, NJ 08824

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

The Telugu Fine Arts Society,Inc.
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
450 West End Ave. #60
North Plainfield, NJ 07060
తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________
__________ __________
__________ __________

ADDRESS: __________ Number Street Apartment No.
__________ City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation /spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE $150 ( ) FAMILY $25/Year
( ) SINGLE $20/Year ( ) STUDENT $20/Year

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Raghav Ponnaluri, 450 West End Ave. # 48, North Plainfield, NJ 07060.

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person. When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES. Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

**********************************************

## సాహితీభారతి

ఆదికవి నన్నయ్య అందాల బిడ్డ
శ్రీనాథుని సీసాల సిరివన్నెల వధువు
పోతనచే కాటుక కంటి నీరు తుడ్పించుకున్న కలికి
వాణిగా ఆతని రాణిగా రంజిల్లిన రతి
రాయలచే పల్లకి నెత్తించుకున్న పెద్దనార్యుని ప్రతిభ
వేమనతో ఆటలాడిన ఆటవెలది
త్యాగరాయుని భక్తికే కరిగిన కీర్తన
కాళిదాసుని కావ్యరసాల తేలిన రఘువంశ రమణి
వ్యాసుని నాక్యాన పంచమవేదమ్మైన పల్లవి
భాస్కరుని సూక్తుల శతకమ్మైన సరళి
వాల్మీకి మలచిన రామాయణ కావ్యరవళి
భవభూతి గంటాన భావమ్మైన భరణి
జయదేవుని గళాన అష్టపదైన పడతి
ప్రవరాఖ్యుని ప్రేమకై పరుగిడిన వరూధిని
రవీంద్రుని కలవరపరచిన గీతాంజలి
సరోజిని స్వరాలు నేర్పిన కోయిల
నిత్యసౌభాగ్యవతి సాహితీభారతి

–రమ్య
**Stanhope, NJ**

## తూరుపు దివ్వె

అదిగో అల్లదిగో
తూర్పు రేఖల వెలుగల్లదిగో
కనిపించెనులే నా కనులకు
సింధూర సూర్యబింబం.

తూరుపు వెలుగుల రేఖలలో
ప్రకృతి పులకించి ఆపెనులే
కాంతి కిరణాల వెలుగుల వనిలో
పల్లె నిదుర మేల్కొనులే.

వెలుగుల జిమ్మే తూరుపు దివ్వె
కొండల మధ్యన కనిపించెనులే
సకల జగత్తుకు చైతన్యం తెచ్చెనులే
ఉర్వి ప్రభాతము నింపెనులే.

ఏ. శైలజ
**Rajahmundry, AP**

## శ్రమజీవి

భువిని స్వర్గమ్ముగా మల్చు భుజబలమ్ము
కలిగి చెమటోడ్చు ధీరుడు కర్మజీవి
దివిని భువిలోన జూపెడు ధీవిశాలి
అవనిశ్రామికుడొక్కడే ఆత్మధనుడు.

అతడులేనట్టి ప్రారితమ్ము అంధకార
మావరించును సాటివాడలమటించు
అతని రెక్కల కష్టమ్ము అందకున్న
భరతమాతయే వింతగా బాధపడునా?

"తాజమహలు" కట్టిన భోజుడతడు
"చారుమీనారు" నిల్పిన చతురుడతడు
సకలశిల్పాలు నిర్మింప సాధ్యుడతడె!
రాజులకు రాజు రారాజు శ్రామికుడు!

వానియాత్మయే లోచనా ప్రాభృతమ్ము
వాని హస్తమే సౌభాగ్యప్రాపకమ్ము
ఆతని నేత్రమ్ము కరుణకే ఆశ్రయమ్ము
అతని జీవితమే జాతికంకితమ్ము.

–శేషం సుప్రసన్నాచార్యులు
**Husnabad, AP**

## MIND

The wealth of mind
is knowledge like sweet honey nourishing the under fed

The light of knowledge
is wisdom like moon-light comforting the tired souls

The sound of wisdom
is like melodious music enchanting the illusioned:

The song of music
is Veda a long poem of God to set-

people onto righteous path:
honesty, reliability, courtesy
sincerity, but not onto the path of
covetousness, cunning, craze and infidelity
with the result bounty great--
sound sleep, depression disowned
tension released, salvation secured--
the real peace and happiness
not lost even for a fraction of a second
solidly, surprisingly and solemnly;
other than which nobody should want--

Wow, the abode of pleasure or pressure
is one's own mind, not the spell of
a spirit or a devil or a witch!

Konakanchi Markandeswara Rao
Marlboro, NJ

37




Open House:
May 31 & June 1
10.00 AM to 6.00 PM

Next Program
Begins
June 14

Logistic Computer Training

*A Computer Training School*
*With a Difference*

*Guaranteed job for the*
*Top 10% students**

*Placement Assistance is available for all students through our consulting division*

**Logistic Solutions, Inc. (LSI)**
120 Centennial Avenue
Piscataway, NJ 08854
Minutes Away from Route 287, Exit 5
**Visit us at : www.logistic-solutions.com**

* Subject to compliance with LSI's criteria

***With over 7 years experience in consulting, LSI is now offering training programs for Beginners, which will train you in***

- *Fundamentals of computing*
- *Operating Systems : Windows, Unix and DOS*
- *Programming in "C*
- *RDBMS : Oracle with PL/SQL, Pro*C, Forms 4.5, Report 2.*
- *GUI : Visual Basic / Powerbuilder*

*Each of these modules can also be taken as a separate certificate course*

*Learn from the basics and become a Computer Pro in 160 hours*

***1-888-LSI TRAIN***

# చల్లని నీడ

–కె. సర్వమంగళ దేవి, Fond-du-Lac, WI

మిట్టమధ్యాహ్నం తోట అంతా చుట్టి, చమటలు కక్కుతూ వచ్చి, ఫ్యామిలీ రూమ్ లోని కౌచ్‌లో ఒరిగి పోయిన అన్నపూర్ణ పరిస్థితిని, ఆమె లో కలిగిన కలవరాన్ని సానుభూతితో అర్థం చేసుకొన్న పనివారు నిశ్శబ్దంగా వెళ్ళిపోయారు, ఏమాత్రం చప్పుడు చేయకుండా. ఒకరు ఫ్యాన్ ఆన్ చేస్తే, ఇంకొకరు ఆవిడకు ప్రీతికరమైన నిమ్మరసాన్ని సైడ్ స్టూలు మీద వుంచారు.

అంతా ఆవిడను పెద్దమ్మగారు అనే అంటారు. ఎవరికి కష్టమొచ్చినా. తనదిలాగ భావించి తను సహాయం చేయటమే గాక, అబ్బాయితో కూడ చేయించేస్తుంది. పెద్ద చిన్న అన్న తారతమ్యం లేక అందరితో కలసి మెలసి వున్నా ఎవరికీ చనువు ఇవ్వనందువల్ల, ఆవిడ అంటే అందరికీ ప్రేమతో కూడిన భయం, భక్తి వున్నాయి. ఎవరికీ ఆపద వచ్చినా ముందుగ స్ఫురించేది పెద్దమ్మగారే!

అబ్బాయి ప్రకాశ్ ఐ.పి.ఎస్. ట్రైనింగ్ అయ్యాక రెండు ఏళ్ళు ఎ.ఎస్.పి.గ చేశాక, ప్రమోషన్ మీద స్పెషల్ పోలీస్ బటాలియన్‌కు కమాండెంట్‌గా పోస్టు చేశారు. వీరిదంతా పెద్ద కుటుంబం లాంటిది. సుమారు వెయ్యి ఫ్యామిలీస్ ఒక దగ్గర క్వార్టర్స్‌లో బతకడం వల్ల ఒకరి ఇష్టాఇష్టాలు, బలహీనతలు అందరికీ తెలుస్తాయి. ఫ్యామిలీస్‌కు ఏ కష్టమొచ్చినా నేరుగ ఆఫీసర్స్‌కు చెప్పుకోలేక అన్నపూర్ణమ్మగారి దగ్గరకు వస్తారు నమ్మకంతో. వీరి నమ్మకాన్ని ఎప్పుడూ వమ్ము చేయలేదు ఆవిడ. పెద్దమ్మగారి పరిష్కారాలు అందరికీ అమోదకరంగ వుంటాయి.

నిమ్మరసం చప్పరిస్తూ పేపర్ ఫ్రంట్ పేజీలో తాటికాయంత అక్షరాలతో వున్న డి.ఐ.జి. హత్య అనే పదాల్ని పదే పదే చదివి నిట్టూర్చింది. ముందురోజు రాత్రి వార్తలలో విన్నా, ప్రొద్దుట తిరిగి వివరాలు చదవటం వల్ల మనసు వికలమైంది. మనసుకు నిలకడ లేక తోట అంతా తిరిగింది ఎండలో. ఎటు వెళ్తుందీ దేశం? స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని ఏళ్ళు గడచినా ప్రజలకు సుఖశాంతులు లేకుండా పోయాయి. రాజకీయ నాయకుల స్వార్థం వల్ల, అసమర్థత వల్ల దేశంలో ఎక్కడ చూసినా ఆందోళన, అశాంతి ప్రభలిపోతున్నది. కుటిల రాజకీయాలవల్ల నష్టపోయేది అమాయకులైన ప్రజలు, దురదృష్టవంతులైన ఉద్యోగస్తులు.

20 ఏళ్ళ క్రితం, ఇప్పటిలాగ ఘోరంగ వుండేది కాదు నక్సలైట్ల సమస్య. ప్రతాప్, సుకుమార్, ఒకే బ్యాచ్‌కు చెందిన సబ్ ఇన్స్‌పెక్టర్స్. సుకుమార్ పేరుకు తగ్గట్టుగ కష్టపడకుండా తప్పించుకొనే స్వభావం కలవాడయితే, ప్రతాప్ ఏ కష్టాన్నయినా ఎదుర్కొనే సాహసం కలిగి పేరును సార్థకం చేసుకొనేవాడు. అందుకే వెల్‌టుడూ ఫ్యామిలీనుండి వచ్చినా, యూనివర్సిటీ ఫంక్షన్‌లో అన్నపూర్ణను చూసి, ఆవిడ మధురగానాన్ని విని, అనాథాశ్రమంలో పెరిగినా లెక్కచేయక, తలితండ్రులను ఒప్పించి పెళ్ళాడాడు. సుకుమార్ లక్షరూపాయల కట్నం తీసుకొని అహంభావి, గర్విష్ఠి అయిన హేమలతను చేసుకొన్నాడు.

ఇద్దరి ఇళ్ళూ ప్రక్క ప్రక్కనే వుండడం వల్ల వారి స్నేహం అభివృద్ధి చెందినా, భార్యలకు మాత్రం ఆ పొత్తు కుదర లేదు హేమలతకు, అనాథగా పెరిగిన అన్నపూర్ణ మీద కలిగిన చులకన భావం వల్ల. దీనికి తోడు అందరూ అన్నపూర్ణ అందాన్ని, మధుర స్వరాన్ని, వినయాన్ని పొగుడుతూ ఆవిడను గౌరవిస్తుంటే మరీ రగిలేది. పైగా అన్నపూర్ణ మిగతా వారిలాగ హేమలతను అనవసరంగా పొగుడ్తూ పబ్బం గడుపుకోక మామూలుగా మెసిలేది. గంపెడు నగలతో, పట్టు చీరలతో అందరినీ ఆకర్షించాలనే హేమలతకు, సీదా సాదా దుస్తులతో తన ప్రవర్తన, తెలివి తేటలు, వ్యక్తిత్వంతో అందరినీ ఆకర్షించే అన్నపూర్ణకు ఎక్కడా పోలిక లేదు. అందుకే ఎక్కడయినా కలసినప్పుడు హలో – హలో అనుకోడం తప్ప స్నేహం లేదు. కాని, అన్నపూర్ణ పిల్లలు 6 ఏళ్ళ ప్రకాశ్, 3 ఏళ్ళ ప్రీతి, హేమలత పిల్లలు 5 ఏళ్ళ ప్రేమ, 2 ఏళ్ళ రణధీర్‌లు మాత్రం కలసి ఆడుకొనేవారు.

ఎవరి సంసారం వారు చేసుకొంటున్న ఆ సమయంలో సుకుమార్‌కు నక్సలైట్ల డ్యూటి పడింది. కాని మామగారి రికమండేషన్ వల్ల కాన్సిల్ చేయించుకో గలిగాడు. అతనికి బదులుగ ఆ డ్యూటి కెళ్ళిన ప్రతాప్ నక్సలైట్లు అటాక్ చేయడం వల్ల డ్యూటీ చేస్తూ చనిపోయాడు. ఆ సమయంలో ఆ దుఃఖం వల్ల ప్రతాప్ మరణానికి కారణం సుకుమార్ అనే నిశ్చయం వల్ల అతని మీద బాగ కోపం వచ్చింది. ఆవిడ కోపం శాపమై, మరో వారం రోజులకు జీపు ప్రమాదంలో సుకుమార్ చనిపోయినప్పుడు చాలా పశ్చాత్తాపం కలిగింది. తనెంత బాధలో వున్నా తన అవివేకపు ఆలోచనకు కుమిలి పోయింది.

భర్త పోయాక ఎవరి మీద ఆధార పడడం ఇష్టం లేక, వచ్చిన డబ్బు పిల్లల భవిష్యత్‌కు ఇన్వెస్ట్ చేసి, తను ఉద్యోగంలో చేరింది. పిల్లలిద్దరినీ బాధ్యత గల సిటిజెన్స్‌గ తీర్చి దిద్దింది. అమ్మాయి ఎమ్.బి.బి.యస్. అయ్యాక క్రితం సంవత్సరమే అమెరికాలోని డాక్టరుకిచ్చి పెళ్ళి చేసింది. ప్రస్తుతం అమ్మాయి అమెరికాలో భర్తతో కాపురం చేస్తున్నది. అబ్బాయి ఐ.పి.ఎస్. అయి ఉద్యోగస్తుడయ్యాక తను రాజీనామా చేసి, అబ్బాయి వద్దనే వుంటున్నది. హేమలత గురించి గాని, వారి పిల్లల గురించి గాని తనకేమి తెలియలేదు. ఆవిడ నాన్నగారు వాళ్ళను తమ వూరు తీసికెళ్ళడం మాత్రం తెలుసు.

వికలంగ వున్న అన్నపూర్ణ మనసుకు వెనకటి విషయాలన్నీ గుర్తుకొచ్చింది. కన్నీటిని కొంగుతో తుడుచు కుంటుంటే అలికిడి వినిపించి, ఒదిగి నిల్చున్న పనివాడిని ఏమిటని ప్రశ్నించింది.

'మీకోసం ఒకావిడ వచ్చారమ్మా. ఇప్పుడు కాదని ఎంత చెప్పినా వినిపించుకోవడం లేదు. వచ్చి చాలా సేపయింది. కనీసం మీతో 5 నిముషాలన్నా మాట్లాడాలంటున్నారు.' మౌనంగ చూస్తున్న అన్నపూర్ణతో తిరిగి అన్నాడు.

'ఆవిడ పేరు హేమలత అంటుంది. మీరు ఆవిడకి బాగా తెలుసట. వాళ్ళ అబ్బాయి గురించి మీతో అర్జెంటుగ మాట్లాడాలని పట్టుబడ్తున్నారండి.'

'అయ్యో పాపం, ఆవిడని రమ్మను.'

తనిప్పుడే ఆవిడ గురించి తల్చుకోవడం, ఆవిడ రావడం, ఎంత విచిత్రం. యాదృచ్ఛికం అంటే ఇదే కాబోలు! మొహం బాగా తుడుచుకొని, జుత్తు సవరించుకొని తలుపు వద్దకెళ్ళింది. పనివాడితో వస్తున్న హేమలతను చూసి అవాక్కయింది. గర్వంగ, నిటారుగ, దర్పంగ, అహంకారంతో ఎవరినీ లెక్కచేయని ఒకప్పటి హేమలతకు, తెల్లని జుట్టుతో ఒంగి నడుస్తూ, నీరసంగ, దీనంగ చూస్తున్న ఈవిడకు అసలు పోలికే లేదు. ఆశ్చర్యంనుండి తేరుకొని హేమలత చేతులు పట్టుకుని తీసుకొచ్చి దివాన్ మీద తన ప్రక్కన కూచోబెట్టుకుని, నెమ్మదిగ వీపు నిమిరింది. ఆ చల్లని స్పర్శకు కరిగిపోయిన హేమలత కళ్ళ వెంబడి కన్నీరు ధారావాహికంగ ప్రవహించ సాగాయి. 5 నిముషాలు మౌనంగ వున్నాక స్థిమిత పడ్డ హేమలత కన్నీళ్ళు తుడుచుకొంది.

'చెప్పండి ఏమిటి విశేషాలు.'

'ముందుగ నన్ను క్షమించండి. మహోన్నతమైన మీ వ్యక్తిత్వం ముందు నేను చాలా అల్పురాలిని. ఈ విషయం గ్రహించటానికి నాకు 15 ఏళ్ళు పట్టాయి. డబ్బు అండ చూసుకొని, అబ్బాయిని గారాబంగ పెంచి, వాడు ఆడింది ఆట, పాడింది పాటగ పెరుగనిచ్చాను. ఇంటరు హాస్టల్‌లో వుండి చదువుకొంటానంటే వేరే వూరికి పంపాను. అప్పుడే వాడు చెడు స్నేహాలు చేసి, చదువును అశ్రద్ధ చేసి, సినిమాలు, పార్టీలు అని

తిరుగుతుంటే మమకారం వల్ల కట్టడి చేయలేక పోయా. వాడు అడిగినంత డబ్బు పంపక తప్ప లేదు. 2,3 మార్లు డింకీలు కొట్టి, అత్తెసరు మార్కులతో గట్టెక్కాడు. డిగ్రీ ఈ వూళ్ళో చేస్తానంటే ఒప్పుకొన్నా. వూరు మారితే ప్రవర్తన మారుతుందేమోననే ఆశతో. వాడికి ఎవరన్నా భయం లేదు. నాన్నగారు పోయాక ఈ 5 ఏళ్ళలో అన్నయ్యలు రాజకీయాలు, వ్యాపారాల వల్ల బిజిగ వుండి, తమ సంసారాలను కూడ చూసుకొనే తీరిక లేని వారయ్యారు.' వివరంగ చెబుతున్న హేమలత క్షణం ఆగింది.

ఏమిటన్నట్టు కళ్ళతో ప్రశ్నిస్తున్న అన్నపూర్ణను చూడలేక తల దించుకొంది. నెమ్మదైన స్వరంతో అంది.

'వాడిప్పుడు పోలీస్టేషన్‌లో వున్నాడు. స్నేహితులతోపాటు పేకాడి, తాగుతున్న వీడిని నిన్న అరెస్ట్ చేశారు.'

'మీరు చెప్పేది నమ్మలేక పోతున్నాను.'

'ఔనమ్మా! అంతా నా పెంపక ప్రభావం. అన్నయ్యతోపాటు నేను వచ్చాను ఈ విషయం తెలిసి. ఇక్కడి కొచ్చాక తెలిసింది మీరు అబ్బాయి ఇక్కడ వుంటున్నట్టు. కొండంత ఆశతో వచ్చా. మీ అబ్బాయి చెబితే వీడిని వదులుతారు. డిగ్రీ వద్దు ఏమి వద్దు. వాడిని ఇంటికి తీసుకెళ్తా.' నిట్టూర్చింది అన్నపూర్ణ. ఎంత దీన స్థితి! పిల్లల భవిష్యత్తు బాగు పడాలంటే చిన్నప్పటి నుండి క్రమ శిక్షణలో పెంచాలి.

'ఇంతకూ అబ్బాయి ఏమంటాడు?'

'వాడి నోట్లో మాట పెగిలితే కదా! తల వంచుకొని కూచున్నాడు. స్వతహాగ వాడు మంచి వాడే! స్నేహితుల మాట కాదనలేని బలహీనతే వాడినీ స్థితికి తెచ్చింది. సరి అయిన సమయంలో సరి అయిన సలహాలు ఇచ్చేవారు కరువైయ్యారు.'

'అమ్మాయి ప్రేమ ఎలావుంది?'

'నాన్న వుండగానే డిగ్రీ అయ్యాక బాగ కట్నమిచ్చి గొప్పింటి సంబంధమే చేశాను. కాని తర్వాత తెలిసింది అతనొక తాగుబోతనీ, తిరుగుబోతనీను. అమ్మాయి ఒపికగ అంతా సహిస్తూ వుంది. దాని స్థితికి కారణం నేనే! తను ప్రేమించినతను పేదవాడనే కారణం వల్ల తొందరపడి, ముందు వెనక ఆరా తీయక తొందరగ పెళ్ళి చేశా. అన్ని అనర్థాలకు కారణం నేనే! నేనే!'

'వూరుకోండి, బాధ పడి ప్రయోజనం ఏమిటి? పరిష్కారం వెతకాలిగాని. అబ్బాయి వచ్చాక చెబుతాను. వాడు నా మాట కాదనడు. '

'ఇంకో సహాయం కూడ చేసి పుణ్యం కట్టుకోండి. వాడికెలనూ చదువు అబ్బదు. వ్యాపారంలో పెట్టడానికి అనుభవం లేదు. మీ అబ్బాయితో చెప్పి ఇదే డిపార్టుమెంటులో కానిస్టేబుల్‌గ వేయించండి. వాళ్ళ నాన్నాలాగ బాగ పొడుగ్గా వున్నాడు. ఈ సహాయం చేస్తే జన్మంతా ఋణపడి వుంటాను.'

'ఈ చిన్న ఉద్యోగానికి మీ అన్నయ్యలు ఒప్పుకొంటారా?'

'ఎవరి సంసారం వారిది. వీడి గురించి ఆలోచించే తీరుబడే లేదు. లంచాలు కుమ్మరించి పెద్ద ఉద్యోగం ఇప్పించగలరు. నాకా సిఫారసు ఉద్యోగం వద్దమ్మా. జీవితం విలువ పెంచే ఏ ఉద్యోగమైనా మంచిదే అని ఇప్పుడిప్పుడే తెలుసుకొంటున్నాను.'

ఆ సాయంత్రం కొడుకుతో చెప్పగ అతను రణధీర్‌ను విడిపించాడు. రాత్రంతా మంచి, చెడులు ఆలోచించి మరురోజు తన నిర్ణయం చెప్పింది.

'రణధీర్ గురించి నీవు చెప్పింది నిజమేనమ్మ. స్నేహితులవల్ల చెడిపోయాడేగాని స్వతహాగ మంచివాడే!'

'అందుకేరా అతనిని డిగ్రీ కానిచ్చాక సబిన్‌స్పెక్టర్‌గ చూడాలని వుంది. మీ నాన్న స్నేహితుడి కొడుకును ఒ దారిలో పెట్టామన్న తృప్తి, తప్పు దారి పడ్తున్న ఒ నిస్సహాయ వ్యక్తిని సరిఅయిన మార్గాన్ని చూపగలిగామన్న సంతోషం వుంటుంది. మన దగ్గర వుంచుకొని డిగ్రీ ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యే బాధ్యత నేను తీసుకొంటే, ఉద్యోగానికి కావలసిన గైడెన్స్ నీవు ఇచ్చి, ఉద్యోగస్తుని చేసే బాధ్యత నీవు తీసుకోవాలి. ఏమంటావు బాబూ?'

'నీ సంగతి తెలిసిన నేను నిన్ను ఏమి అనగలను? నీ అండన చేరిన వారందరూ బాగు పడి జీవిస్తుండటం చూసిన నేను గర్వ పడ్తున్నా, ఇలాంటి మంచి వ్యక్తికి నేను కొడుకుగ పుట్టినందుకు.'

5 ఏళ్ళు గడిచాయి. రణధీర్ పోలీస్ ఆఫీసరు అయ్యాడు. ప్రేమ భర్త నుండి విడాకులు పొంది, తను ప్రేమించిన గోపాల్‌ను పెళ్ళి చేసుకొని, ఒక బిడ్డ తల్లి అయింది. హేమలత సంతోషం చెప్పనలవికాదు. మొహంలో క్రొత్త కళ వచ్చింది తన బిడ్డల భవిష్యత్ బాగు పడటానికి కారణం అయిన అన్నపూర్ణను ఎప్పుడూ ఆరాధనాభావంతోనే చూస్తుంది.

తమ వూరికే ట్రాన్స్‌ఫర్ అయివచ్చి, యూనిఫారంతో తనను దర్శించి పాదాభివందనం చేస్తున్న రణధీర్‌ను రెండు చేతులతో ఎత్తి, చుబుకం నిమిరి ముద్దాడింది. తన నమ్మకాన్ని గౌరవించే వారంటే ఆవిడకెంతో అభిమానం.

'పెళ్ళి చేసుకొని, పప్పన్నం ఎప్పుడు పెడ్తావు నాయనా?'

'అంతా మీ దయ, మీరెప్పుడు ఎవరి మెడలో తాళి కట్టమన్నా నేను రెడియే పెద్దమ్మా.'

'బాగుంది నాయనా. ఒ కోతిమెడలో కట్టమంటే కడ్తావా?'

'ఆహా! తప్పకుండా. ఆ కోతిపిల్లలో ఏదో ప్రత్యేకత వుంటుంది కాబట్టే మీర చెబుతారు. ఈ నా జీవితం మీకే అర్పితం.'

'నీ సినిమా డైలాగులు బాగున్నాయి కాని, మీ అమ్మగారు లక్షల కట్నంతో ఎవరినైనా రెడిగా వుంచారేమో!'

'మిమ్మల్ని కలిశాక తన ఇద్దరి పిల్లల జీవితాలు బాగు పడ్డాయని ఎంతో సంతోషిస్తున్నది అమ్మ. ఆమె ఇప్పుడు పూర్తిగ మారిపోయారు. నా పెళ్ళి, మా బాగోగులు అంతా మీదేనని చెప్పారు నాతో.'

ఆలోచనలో పడ్డ అన్నపూర్ణమ్మ 5 నిమిషాల తర్వాత అడిగారు.

'అయితేనాకు తెలిసిన అమ్మాయి వుంది. అయితే ఆవిడ నాలాగ అనాథాశ్రమంలో పెరిగింది. డిస్టింగ్‌షన్‌తో పోస్ట్‌గ్రాడ్యుయేట్ అయి ప్రస్తుతం లెక్చరర్‌గ పని చేస్తున్నది. నాకళ్ళకు అందంగానే కనిపిస్తుంది. ఆ అమ్మాయిని పిలిపిస్తా. చూసి నిర్ణయించు.'

'నేను చూడనవసరం లేదు పెద్దమ్మా. మీకు నచ్చిందన్న సర్టిఫికేట్ చాలు.'

'అయితే పెళ్ళి నేను చెప్పిన విధంగా చేసుకుంటావా?'

'అది సరేకాని పెద్దమ్మా ప్రకాశ్ పెళ్ళి గురించి ఆలోచించ లేదా?'

'దాని విషయం కూడ చెబుతాను. తనతో కలసి ట్రైనింగ్ అయిన ఐ.పి.ఎస్.ను పెళ్ళి చేసుకొంటానన్నాడు బాబు ఈ మధ్యనే.'

'ఒ.కె. ఇప్పుడు చెప్పు. ఎలా చేసుకోవాలంటావు పెళ్ళి. ఆకాశం అంత ఎత్తు భూదేవంత విశాలంగ వున్న పందిరి క్రింద వారం రోజులు చేస్తావా పెళ్ళి.'

'అలానేనెప్పుడూ ఆలోచించను. రెజిస్ట్రార్ ఆఫీసులో చేయిస్తాను మీ పెళ్ళిళ్ళు. సాయంత్రం ఒ చిన్న పార్టి అరేంజ్ చేస్తా. కాని, ఆడంబరంగ చేస్తే అయ్యే ఖర్చు లెక్కకట్టి, ఆ మొత్తాన్ని అనాథాశ్రమంకు చందాగ ఇప్పిస్తా మీ చేత్తో, సమ్మతమేనా?'

'చాలా మంచి ఆలోచన పెద్దమ్మా. మీ చల్లని నీడలో మాలాంటి లక్షల మంది పెరగాలని కోరుకుంటా ఆ దేవుడిని.'

'ఎంత ఆశో మా బాబుకు'. అతని తలను హత్తుకొంటుండగా ప్రకాశ్ వచ్చాడు.

'అసలు కన్నా, వడ్డీ ఎక్కువని నన్నే మరచి పోతున్నది మా అమ్మ.'

అమ్మ హృదయం పుష్పకవిమానం లాంటిది, ఎందరికయినా వుటుంది స్థానం.

*

# ఇవేమి కూతలు?



వేమూరి వేంకటేశ్వరరావు

తూరుపు తెల్లవారుతోంది. కుక్కుటేశ్వరుడు రెక్కలు ఒక్కసారి ఝాడించి, మెడ రిక్కించి ఒక కూత కూసేడు.

....కాని 'కొక్కురో కో' అన లేదు. 'కాక డూడుల్ డూ' అని కూసేడు.

అప్పుడు జ్ఞాపకం వచ్చింది. ఈ అమెరికాలోని కోడి పుంజులు 'కాక డూడుల్ డూ' అని ఇంగ్లీషులో కూస్తాయని. వీటికి తెలుగు వచ్చి చచ్చుంటే ఇవి 'కొక్కురో కో' అనే కూసుండేవేమో!

అయినా ఈ అమెరికాలో ఉన్న కోడి పుంజులకి తెలుగు వచ్చి చావ వలసిన తెగులేమి పట్టిందీ, అంట! ఆంధ్రదేశంలో – కోడి పెట్టలే తెలుగు మరిచిపోతూన్న ఈ రోజులలో – పుంజులు ఇంగ్లీషులో 'కాక డూడుల్ డూ' అంటున్నాయంటే అందులో విడ్డూరం ఏముంది?

కోడి పుంజు కేక విన్న 'అమెరికన్ ఎక్స్పర్టు'ని ఒకడ్ని కేకేసి, ''ఒరేయ్, నాయనా! కోడి పుంజు ఎలా కేక వేస్తుందిరా?'' అని అడిగేను ఒకసారి.

వాడు ఒక నిమిషం పాటు 'ఎర్ర్ర్-ర్ర్-కర్ర్' అంటూ ఒక శబ్దం చేసి, ''కోళ్లు 'కాక డూడుల్ డూ' అని అరుస్తాయనే నమ్మకం అమెరికాలో చలామణీ అవుతూన్న కాకమ్మ కథలలో ఒకటి'' అని అర్థం వచ్చేలా ఇంగ్లీషులో ఉటంకించేడు. అంటే అమెరికాలో కోళ్లు 'కాక డూడుల్ డూ' అని అనవనే కదా అర్థం?

మూడొంతులు వాడు చెప్ప దలుచుకున్నది, 'కోడి జాతి పక్షులన్నీ కోడి భాషలో ఏవేవో కూతలు కూస్తాయి. ఆ భాష అర్థం కాని రకరకాల భాషల వాళ్లకి ఆ కూతలు రకరకాలుగా వినిపిస్తాయి' అని అయుంటుంది.

''జపానులో కోడి ఎలా కూస్తుందో చెప్పుకో!'' అన్నాడు మన 'అమెరికన్ ఎక్స్పర్టు'. ఈ అమెరికా వాళ్లకి జపాను, చైనా దేశాలంటే వ్యామోహం. వీళ్లకి ఇండియా అంటే లెక్క లేదు.

అసలే వాడు 'ఎక్స్పర్టు.' వాడి 'ఫీల్డు'లోనే నన్నేదో వాడిగా ప్రశ్న అడిగేస్తున్నాడు. ఇందులో ఏదో మెలి ఉందని గ్రహించిన నేను నోట మాట పెగలక బిగుసుకు పోయేను.

జపాన్లో కొన్ని కోళ్లు 'మిషి సో షి బా' అనో 'హమా కో బూ షో' అనో అంటాయిట. అడ్డుగా కోసేస్తున్నాడు. నేను నమ్మను. కోడి కూతకి 'మిషి సో షి బా' కీ మధ్య వీసమెత్తు పోలిక లేదని చెప్పడానికి జపాను భాష తెలియక్కర లేదు. ఏమో! ఇండియాలో పుట్టి చచ్చిన నేను ఏ రకమైన 'ఎక్స్పర్టు' నీ కాకపోతినాయిరి!

భాష అంటే జ్ఞాపకం వచ్చింది. ఎద్దు ఏ దేశమేగినా, ఎందు కాలిడినా ఒకేలా రంకె వేస్తుంది. ఆఫ్రికా సింహాలూ, ఇండియా సింహాలూ ఒకేలా గర్జిస్తాయి. ఇవి భాషాభిమానానికి అతీతులు.

మిగిలిన జంతువుల సంగతి నాకు తెలియదు కానీ, కుక్కలు మాత్రం రకరకాల భాషలలో మొరుగుతాయి. కాదంటే నోరు వాయి లేని కుక్కలు ఏమీ అనుకోక పోవచ్చునేమో కానీ ఆ కుక్కల యజమానులకి మాత్రం కచ్చితంగా కోపం వచ్చేసి నా మీద నోరు పడేసుకుంటారు. అందులోనూ ఈ అమెరికాలో ఆడవాళ్లు మొగుడు చచ్చినోడు ఎలా చచ్చినా పట్టించుకోరు కాని వాళ్ల కుక్క మీద ఛస్తే ఈగని కూడా వాలనివ్వరు.

ఇండియాలో, కనీసం తెలుగు దేశంలో, కుక్కలు ''భౌ, భౌ'' అని మొరుగుతాయి. అమెరికాలో 'రఫ్, రఫ్' అంటాయట – పుస్తకాలలో చదివేను. చెకొస్లోవేకియాలో జాగిలాలు 'హాఫ్, హాఫ్' అంటాయని నా స్నేహితుడు చెప్పేడు. తర్వాత వేపి అరుపుల మీద నేనే స్వయంగా చిన్న పరిశోధన చేసేను. డెన్మార్క్లో కుక్కలు 'ఊఫ్, ఊఫ్' అంటే గ్రీస్లో 'రావ్, రావ్' అంటాయి. ఈ ఆంధ్రా కుక్కలని ఇండియా నుండి అలగ్జాండర్ గ్రీస్ పట్టుకెళ్లి ఉంటాడు. లేక పోతే వాటికి 'మన' పేరు ఎలా తెలుసుంటుంది?

ఇండోనీసియాలో శునకాలు 'గాంగ్, గాంగ్' అంటే, ఇరాన్లో 'హావ్, హావ్' అని అరుస్తాయి. ఇటలీలో గ్రామసింహాలు శుద్ధ తెలుగు కుక్కలలా ''భౌ, భౌ'' అంటాయిట. ఇందుచేతనే తెలుగుని 'ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్' అంటారేమో!

లక్జంబర్గ్ దేశపు కుక్కలు 'వావ్, వావ్' అని మొరిగితే, ఫిలిప్పీను దీవులలో 'ఆవ్, ఆవ్' మంటాయిట. రొమేనియాలో 'హామ్, హామ్' అంటే థాయ్లాండ్లో కుక్కలు 'హొంగ్, హొంగ్' అని మొరుగుతాయిట. ఇలా ఏయే దేశపు కుక్కలు ఆయా దేశ భాషలలో ఎలా ఎలా మొరుగుతాయో పరిశోధన చేసిన ప్రబుద్ధులంతా ఎందుకు ఈ పని చేయడానికి పూనుకున్నారో నాకు తెలియదు.

గమనించేరో లేదో, ఈ కుక్కలన్నీ రెండే రెండు సార్లు, ''భౌ, భౌ'' అని ఆమ్రేడితంలా మొరిగి ఊరుకుంటున్నాయి. మా పక్కింటి వాళ్లకొక శ్వానం ఉంది. దానికి ఈ వ్యాకరణ సూత్రం బాగా ఒంట పట్టినట్లుంది. అది రాత్రి మొరగడం లంకించుకుందంటే ''భౌ భౌ, హాఫ్ హాఫ్, ఊఫ్ ఊఫ్, హామ్ హామ్, హొంగ్ హొంగ్, ఆవ్ ఆవ్, రావ్ రావ్'' అంటూ మా ఆవిడని నిద్రపోనియ్యకుండా చేసేసి నాచేత 'మ్రో' మనిపించేస్తూ ఉంటే అదొక అనుభూతి!

'మ్రో' అంటే జ్ఞాపకం వస్తోంది. మా మామ్మ ఒక సారి, మడిగట్టుకుని, ఆవకాయ పెట్టింది. దాన్ని కుక్క ముట్టేసుకుంది. ''నా ఆవకాయ మైలపడి పోయింది'' అని మా మామ్మ 'మ్రో మ్రో' మంటే, జాలిపడి (మా మామ్మ మీద) ఉద్దండపురం చాపాటి కర్రొకటి తీసుకుని ఆ కుక్కని చితక బాదేడు మా తమ్ముడు. అప్పుడది 'కుయ్యో, కుయ్యో' మంటూ పరిగెత్తింది. చెప్పొచ్చేది ఏమిటంటే కుక్కలు మనని భయపెట్టడానికి ''భౌ, భౌ'' అని మొరిగినా, అవే భయపడ్డప్పుడు ''కుఁయ్ఁ, కుఁయ్ఁ'' అంటాయని నా సిద్ధాంతం.

చిన్నప్పుడు పుస్తకంలో చదువుకున్నాను, 'ఆవు అంబా అనును' అని. కాని అమెరికాలో ఆవులు 'అంబా' అనవు; 'మూఁ ...' అంటాయి. అసలు ఈ అమెరికాలో తిర్యక్ జంతువులు ఏమన్నా మన తెలుగు వాళ్లకి గభిమని అర్థం కావు. ఈ దేశంలో మనుషులు మాట్లాడే భాషే 'మన'కి ఒకంతట అర్థం అయి చచ్చేది కాదు, నేనొచ్చిన కొత్తలో. ఇప్పడంటే వాళ్ల యాసంటూ అర్థం అవుతోంది కానీ వాళ్లంటూన్న విషయం ఏమిటో ఇంకా అర్థం కావడం లేదు. ఇహ జంతువుల ఉటంకింపుల మాట చెప్పాలా?

**F97079706:** Andhra Brahmin parents invite allliance from Non-Harithasa. Telugu Brahmin professionals from Tri-State, with good family background for their daugher, 31, PhD and working in NYC. Please send enquiries to address below.

**F9709805**: Looking for fair,tall, handsome young dentist\docotr, 26-29 yrs. Telugu Kapu, from good family for sisite 22 yrs. very slim, fair doing finaly yr Dental (BDS) in India. If interested please call (201) 244-9572 after 7 PM

**F97089905**: Telugu Brahmin parents invite correspondence for their professional daugher 25, 5'3", fair, born and raised in USA - from US raised or settled professionals. Please respond with biodata and photo to the address given below.

**M97077606:** Uncle invites correspondence from engineers or studying MS, preferably velama boys for a beautiful 22yrs. 5'2", BS, Green Card Holder. Citizenship soon. Please reply with photo to the following address: 850, 49th St., #6A, Brooklyn, NY 11220.

**M97077705:**Telugu Arya Vysya parents invite correspondence from well educated, employed, US settled girls for their son, 30, 5'8.5", fair complexion, green card holder, software systems qualified and working for an international computer company in Atlanta. Please call (610) 391-1473

**M97087805:** Telugu brahmin parents settled in US for their son, in 4th year Medial School in USA, very fair, 5'4", 1971, inivite biodata and photo from eligible girls in US or from India.

**M97087905**: Telugu brahmin parents invite correspondence for their physician son 28, 5'6" born and raised in USA from US raised or settled professionals. Please respond with biodata and photo to the address given below.

**M97098004**: Hindu parents invite alliance for their handsome engineer son 27 yrs., 5'10" from good family, educated, beautiful girls, 22-25 yrs, 5'6"-5'8". Please reply with biodata and photo to the address given below.

**M97118102:** Well-settled Telugu Speaking Brahmin Physician parents in U.S.A. seek alliance for their 5'11 1/2" smart, handsome son, M.B.A., from beautiful, tall, accomplished, talented professional girls between ages 25 and 29 with similar background in U.S.A./India/UK/Canada. Please respond with photo and bio-data to the address below.

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month. We request the members not to insert on behalf of not-immediate family.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial number; Next digit: Number of times it appeared.**

## POETRY

**Poetry is the language of the heart**
**Words voicing softly more than any art**
**Memories white as snow, it brings to light**
**Furrowing in the mind a passage of light.**

**The blush of Roses so beautifully made**
**Amidst the limpid green so royally laid**
**The song of the nightingale out of the blue**
**With welcome notes flowing through.**

**The poetic value of a broken heart**
**Giving feelings for lovers to part**
**The smiles of Monalisa, the romantic strings**
**Are all enshrined in the rhymes a poem sings.**

**The lyrics solace my heart within**
**With the calmness and passion of dawn**
**Verse by verse thoughts pour in bits**
**I too become fluent with my nibs.**

**From East to West poetry soars galore**
**Editing the world with pages more and more**
**Poems written over the hour**
**Are poems that live for ever.**

**--- Bulusu Lakshman**
**Edison, NJ.**

## సామాజిక సమస్యలకి సామాన్యుడి సొల్యూషను!

‘అన్‌టచబిలిటీ ఈజ్ ఏంటీనేషనల్’
అంటాడో – సంఘ సంస్కర్త
పాలేరుకి కొబ్బరి చిప్పలో కాఫీ యిస్తూ!
‘వరకట్న దురాచారం నశించాలంటాడు’
యింకో ఆదర్శవాది –
తన కొడుకుని లక్షలకి వేలంవేస్తూ!
లంచగొండితనం నశించాలంటాడు
పదిరూపాయలిస్తేగాని
సంతకం చెయ్యని – ఒ ఆఫీసరు!
చట్టాలక్కూడా లొంగని
ఈ సమస్యలకి శాశ్వత పరిష్కారమేమిటి?
పరివర్తన! పరివర్తన!! పరివర్తన!!!
స్వార్తంతో కరడుగట్టిన ఈ హృదయాల్లో
రావలసింది పరివర్తనే!
సామాజిక సమస్యలకిదే
సామాన్యుడి సొల్యూషను!!

**–దివాకర్ పేరి**
**Fords, NJ**

# MEL'S AUTO REPAIR

**(NORIN GAS STATION)**

*Affordable Prices, Quality Work & Guaranteed*

157 English Town Road, Old Bridge, NJ

**723-0095**

ASK FOR ANJAN OR JOHN

- Fuel Injection, diagnostics, head gaskets & motor work
- Tires - Pirelli, Cooper, General at wholesale prices
- Preventive maintenance on all vehicles foreign and domestic. 15K, 30K, 60K, at discount prices

**20% OFF**
Timing Belts Or Muffler/Exhaust Installation Or Shocks/Struts Installation
20% Off Discount Cannot Be Used In Conjunction With Other Services Shown
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

***OIL CHANGE FILTER & LUBE**
Up To 5 Qts. 10W30 Oil
Only $12^95*
*On Most Cars
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BRAKE SPECIAL FOR LIMITED TIME**
Two Wheel Disc/Drum Brakes*
$45^00*
Install new pads or shoes, inspect calipers and master cylinder, check lines, hoses, resurface drums or rotors. Warrantied up to two years or 24,000 miles. *Semi metallic pads extra, hub type rotors and rear disc extra.
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BASIC TUNE-UP**
Only 4 Cyl.
$29^95
6 & 8 Cyl Slightly Higher
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

0297/0198

WE ACCEPT VISA/MC,AMEX,DISCOVER.

QUALITY WORK,AFFORDABLE PRICES &WARRANTY



Tel:(212) 888-3900

Fax: (212) 888-4783

# SVR SECURITIES, INC.

155 E. 55TH STREET..SUITE 4K
NEW YORK, NY 10022
Member NASD/SIPC

Vaikunta Murty Gulivindala
*President*

(800) 469-5592

*SVR* is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

SVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVRSVR

SVR

*Investment Choices*

*STOCKS & BONDS
*Treasuries & Options
*IRA and Pension Plans
*Mutual Funds
*Zero Coupon Bonds & CD's

*Accounts Insured up to $50 million*

*Clearing Agent*
*Pershing/DLJ Secutities*

*Traders and Broker Inquiries welcome!*

1296/1197



Sekhar Vemparala MBA, CFP

## American Express Finanical Advisors Inc.

# When You Empty Your Desk, Should You Empty Your 401(k)?

Regardless of why you left your job, don't leave your 401(k) behind; it could limit your options and restrict your financial flexibility at a time when you may need it most.

Discuss your changes and your options with someone who's part of your future, not your past. Call today for a free, no-obligation consultation.

*Personal advice for personal change.*

**Sekhar Vemparala MBA, CFP**

61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**

AMERICAN EXPRESS ®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

| | |
|---|---|
| **Mon. – Fri.** : | 10 am - 6 pm |
| **Saturday** : | 10 am - 2 pm |

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents